**విలేకరులు కావలెను**
కర్నూలు నుండి వెలువడుతున్న 'విజయ సారథి' తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం ఉన్న విలేకరులు కావలెను.. తెలుగు రాష్ట్రాలలోని అన్ని జిల్లాలు మరియు అన్ని మండల కేంద్రాలలో స్థానిక సమస్యలపై పోరాడేందుకు ఆసక్తి ఉన్న రిపోర్టర్లు వెంటనే సంప్రదించండి.. సెల్ నెం: 9700370499
సీనియర్ జర్నలిస్ట్. ఎడిటర్ : పి.వెంకటేశ్వర్లు

విజయ సారథి
RNI / APTEL/2015/64956
తెలుగు దినపత్రిక

**టీవీ రిపోర్టర్లు కావలెను**
రెండు తెలుగు రాష్ట్రాలలో సంచలనం సృష్టిస్తున్న విజన్ టీవీలో రిపోర్టర్లు & వీడియో గ్రాఫర్లు, కెమెరామెన్లు కావలెను. ఆసక్తి ఉన్న వారు వెంటనే సం॥ సెల్ నెం: 9700370499
A.P VISION TV
యండి. పి.వెంకటేశ్వర్లు

చీఫ్ఎడిటర్: పేరపోగు వెంకటేశ్వర్లు | మంగళవారం 18-03-2025 | సంపుటి : 11 | సంచిక : 62 | పేజీలు : 8 | వెల : రూ 3-00

కర్నూలు, నంద్యాల, అనంతపురం, కడప, చిత్తూరు, తిరుపతి, ప్రకాశం, గుంటూరు, నెల్లూరు, విజయవాడ, విజయనగరం, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి,శ్రీకాకుళం, కాకినాడ, విశాఖపట్నం, హైదరాబాద్.

# ఏపీ కేబినెట్ భేటీ.. ఎస్సీ వర్గీకరణ బిల్లుపై కీలక చర్చ




అమరావతి: ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో రాష్ట్ర సచివాలయంలో ఇవాళ(సోమవారం) ప్రత్యేక కేబినెట్ సమావేశం ప్రారంభమైంది. ఈ సమావేశంలో పలు కీలక బిల్లులపై చర్చ జరుగుతోంది. మొత్తం 20 అంశాల అజెండాగా ఈ సమావేశంలో మంత్రి మండలి నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. ాఎఖఃలో తీసుకున్న నిర్ణయాలకు కేబినెట్ ఆమోదం తెలపనుంది. సీఆర్డీఏ అధారిటీ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలకు మంత్రి మండలి గ్రీన్ సిగ్నల్ ఇచ్చే అవకాశాలు ఉన్నాయి.అమరావతిలో పలు సంస్థలకు భూ కేటాయింపులపై కేబినెట్ సబ్ కమిటీ ఓ నిర్ణయం తీసుకోనుంది. ఈ రోజు కేబినెట్‌లో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకోనుంది. ఎస్సీ వర్గీకరణపై ఇటీవల ఏకసభ్య కమిషన్ రాజీవ్ రంజన్ మిశ్రా నివేదిక ఇచ్చిన విషయం తెలిసిందే. ఈ నివేదికపై అధ్యయనం చేసేందుకు ఓ కమిటీని రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. వైఎస్సార్ తాడిగడప పేరును తాడిగడప మున్సిపాలిటీగా మార్చుతూ కేబినెట్‌లో నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. ఏపీ టీచర్స్ ట్రాన్స్‌ఫర్స్ రెగ్యులేషన్ యాక్ట్ 2025 బిల్లుకు కేబినెట్ ఆమోదం తెలిపే అవకాశాలు ఉన్నాయి.సీఆర్డీఏ ఆధారిటీలో అమోదించిన 37,702 కోట్ల టెండర్లకు గానూ పనులు చేపట్టేందుకు కేబినెట్ అమోదం తెలపనుంది. కేబినెట్ అమోదంతో టెండర్లు దక్కించుకున్న సంస్థలకు సీఆర్డీఏ లెటర్ ఆఫ్ అగ్రిమెంట్లను ప్రభుత్వం జారీ చేయనుంది. ప్రస్తుతం సీఆర్డీఏ చేపట్టనున్న రూ.22,607 కోట్ల విలువైన 22 పనులకు సంబంధించి కేబినెట్ ఈ సమావేశంలో ఆమోదం తెలపనుంది. అమరావతి డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చేపట్టిన రూ.15081 కోట్ల విలువైన 37 పనులకు మంత్రిమండలి ఆమోదించనుంది. అమరావతిలో పలు సంస్థలకు భూ కేటాయినీపులకు అమోదం తెలిపే అవకాశం ఉంది. 4వ ఎస్ఐపీబీ మీటింగ్ అమోదం తెలిపిన అంశాలపై కేబినెట్లో చర్చ అనంతరం వాటికి అమోదం తెలపనుంది. 10 సంస్థల ద్వారా వచ్చే రూ. 1,21,659 కోట్ల పెట్టుబడులకు ఆమోదం తెలపనుంది. ప్రీమియర్ ఎనర్జీస్ లిమిటెడ్ నెల్లూరు జిల్లా నాయుడుపేట - రూ.1,742 కోట్ల పెట్టుబడులకు అమోదం తెలపనుంది.దాల్మియా సిమెంట్ సంస్థ కడప జిల్లాలో రూ.2,883 కోట్ల పెట్టుబడులకు మంత్రి మండలి గ్రీన్ సిగ్నల్ ఇవ్వనుంది. లులూ గ్లోబల్ ఇంటర్నేషనల్ సంస్థ విశాఖపట్నం నగరంలో రూ. 1,500 కోట్ల పెట్టుబడులతో ఇంటర్నేషనల్ కన్వెషన్ సెంటర్ ఏర్పాటుకు అమోదించనుంది. సత్యవీడు రిజర్వ్‌న్యాసిటీ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ శ్రీసిటీలో, రూ. 25,000 కోట్ల పెట్టుబడులకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వనుంది. ఇండోసాల్ సోలార్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ రూ.58,469 కోట్ల పెట్టుబడులకు అమోదించనుంది. బాలాజీ యాక్షన్ బిల్డ్‌వెల్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ రూ.1,175 కోట్లు పెట్టుబడులకు అమోదం తెలపనుంది. ఏపీ ఎన్జీఈఎల్ హరిత్ అమ్రిత్ లిమిటెడ్ కంపెనీ అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాల్లో రూ.22,000 కోట్ల పెట్టుబడులకు మంత్రి మండలి గ్రీన్ సిగ్నల్ ఇవ్వనుంది.ఆస్తా గ్రీన్ ఎనర్జీ వెంచర్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ. అన్నమయ్య, కడప జిల్లాల్లో రూ.8,240 కోట్లు పెట్టుబడులకు కేబినెట్ అమోదం తెలపనుంది. మేఫెయిర్ బీచ్ రిసార్ట్స్, కన్వెన్షన్ సంస్థ రూ. 400 కోట్ల పెట్టుబడులకు అమోదించనుంది. ఒబేరాయ్ విలాస్ రిసార్ట్ రూ. 250 కోట్ల పెట్టుబడులకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వనుంది. ఈ పెట్టుబడుల ద్వారా 80 వేల మందికి ఉద్యోగాలు వచ్చే అవకాశాలు ఉన్నాయి. 175 నియోజకవర్గాల్లో ఎంఎస్ఎంఈ పార్కులు... ముందుగా 26 జిల్లాల్లో ఏర్పాటుకు కేబినెట్ అమోదించనుంది . నెల రోజుల్లో రాష్ట్రంలో ఐదు చోట్ల 5 రతన్ టాటా ఇన్నోవేషన్ కేంద్రాలు ఏర్పాటు చేసేలా మంత్రి మండలి నిర్ణయం తీసుకోనుంది. అసెంబ్లీలో ప్రవేశపెట్టనున్న పలు బిల్లులకు కేబినెట్ అమోదం తెలపనుంది. ఉపాధ్యాయుల ట్రాన్స్‌ఫర్లకు సంబంధించిన సవరణ బిల్లుకు కూడా కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చే అవకాశాలు ఉన్నాయి.

# అమరావతికి వచ్చేందుకు బిట్స్ సిద్ధం

**ప్రభుత్వ వర్సిటీల్లో పరిపాలనకు యూనిఫైడ్ చట్టం**
**మాదక ద్రవ్యాల నివారణకు చైతన్యం తీసుకువస్తున్నాం**
**ప్రైవేటు వర్సిటీల ఏర్పాటుపై శాసనమండలిలో లోకేశ్**




అమరావతి,మార్చి17అభివృద్ధి వికేంద్రీకరణకు కట్టుబడి పలు ప్రాంతాల్లో యూనివర్సిటీలు ఏర్పాటు చేస్తామని మంత్రి నారా లోకేశ్ తెలిపారు. ప్రతిష్టాత్మక విద్యా సంస్థలను తీసుకొచ్చేందుకు యత్నిస్తున్నామని, అమరావతికి వచ్చేందుకు బిట్స్ సిద్ధంగా ఉందని చెప్పారు. ప్రభుత్వ వర్సిటీల్లో పరిపాలనకు యూనిఫైడ్ చట్టం తీసుకొస్తామన్నారు. గత ప్రభుత్వ హయాంలో తీసుకువచ్చిన యాక్టును మొత్తం పరిశీలన చేసి మార్పులు, చేర్పులు చేస్తామని మంత్రి లోకేశ్ పేర్కొన్నారు. రాష్ట్రంలో ప్రైవేటు వర్సిటీల ఏర్పాటుపై శాసనమండలిలో సభ్యుల ప్రశ్నలకు మంత్రి లోకేశ్ సమాధానం ఇచ్చారు.అభివృద్ధి వికేంద్రీకరణకు కట్టుబడి పలు ప్రాంతాల్లో యూనివర్సిటీలు ఏర్పాటు చేస్తాం. ప్రతిష్టాత్మక విద్యా సంస్థలను తీసుకొచ్చేందుకు యత్నిస్తున్నాం. అమరావతికి వచ్చేందుకు బిట్స్ సిద్ధంగా ఉంది. గత ప్రభుత్వ హయాంలో తీసుకువచ్చిన యాక్టు వల్ల ఇబ్బందులు ఏర్పడ్డాయి. మన చట్టాలు ప్రైవేట్ రంగంలో విశ్వ విద్యాలయాలు రాకుండా చేశాయి.

# లోక్‌సభలో రైల్వే సమస్యలపై కీలక చర్చ .. ఎంపీ కేశినేని శివనాథ్ ఏమన్నారంటే

ఢిల్లీ: ఎన్డీఏ ప్రభుత్వ హయాంలో రైల్వే బడ్జెట్ కేటాయింపులు 2019-20లో రూ.68,000 కోట్ల నుంచి 2025-26 నాటికి రూ.2 లక్షల కోట్లకు పెరిగిందని తెలుగుదేశం విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) తెలిపారు. ఇవాళ(సోమవారం) లోక్‌సభలో రైల్వేపై డిమాండ్స్ ఫర్ గ్రాంట్స్‌పై (ఆఈఉ) చర్చించారు. ఈ సందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడారు. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న సౌత్ కోస్ట్ రైల్వే జోన్, అమరావతి రైల్వే లైన్‌ను ఆమోదించినందుకు కేంద్ర ప్రభుత్వానికి ఎంపీ కేశినేని శివనాథ్ కృతజ్ఞతలు తెలిపారు.ఈ రైల్వే బడ్జెట్ దేశ రైల్వే భవిష్యత్తుకు అనుకూలంగా మార్చాలనే ఎన్డీఏ ప్రభుత్వ నిబద్ధత ప్రతిబింబిస్తోందని అన్నారు. విజయవాడ సమీపంలోని పరిటాలలో మల్టీ-మోడల్ కమర్షియల్ కార్గో టెర్మినల్ ఏర్పాటు చేయడాన్ని ఎంపీ కేశినేని శివనాథ్ స్వాగతించారు. అమరావతి రాజధానిని ప్రధాన నగరాలు, ఓడరేవులతో అనుసంధానిచడం ద్వారా ఆర్థిక వృద్ధిని పెంపొందించడంలో అమరావతి రైల్వే లైన్ కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. కోచ్ ఉత్పత్తి లక్ష్యం 2023-24 నుంచి 2024-25 వరకు 11శాతం పెరిగిందని, దేశీయ తయారీలో పురోగతిని పరిగణనలోకి తీసుకుంటూ కోచ్‌లను ఎగుమతి చేసే సామర్థ్యాన్ని ప్రభుత్వం అన్వేషించాలని ఎంపీ కేశినేని శివనాథ్ విజ్ఞప్తి చేశారు.గత మూడేళ్లుగా అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద స్టేషన్ అభివృద్ధికి అవసరమైన నిధులు మంజూరు చేయాలనే విషయాన్ని కేంద్ర ప్రభుత్వం దృష్టికి ఎంపీ కేశినేని శివనాథ్ తీసుకెళ్లారు. విజయవాడ గుణదల-బెజవాడ క్రాసింగ్ వద్ద ఆర్‌ఓబీ నిర్మాణానికి సంబంధించి ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వంతో జాయింట్ సర్వే పూర్తి కాగా, ఈ ప్రతిపాదన ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం వద్ద ఆమోదం కోసం పెండింగ్‌లో ఉన్న అంశాన్ని ఎంపీ శివనాథ్ ప్రస్తావించారు. అజిత్‌సింగ్ నగర్‌లో ఆర్‌ఓబీ లేకపోవడంతో ప్రజలు పడుతున్న ఇబ్బందులు వివరించి, కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ జోక్యం చేసుకుని పరిష్కరించాలని ఎంపీ శివనాథ్ కోరారు. కేంద్రప్రభుత్వం రైల్వే వేగవంతమైన, మెరుగైన సమర్థత, స్థిరత్వాన్ని నిర్ధారించడంపై దృష్టి కేంద్రీకరించడం శుభ పరిణామమని అన్నారు. రైల్వే రూట్లలో 97శాతం విద్యుద్దీకరణలో సుస్థిరత పట్ల కేంద్ర ప్రభుత్వ నిబద్ధత స్పష్టంగా కనిపిస్తుందని చెప్పారు. అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద ఆధునికీకరణ కోసం 1,337 స్టేషన్లను ఎంపిక చేసినట్లు తెలిపారు. 136 వందే భారత్ రైళ్ల ఏర్పాటుతో సుదూర ప్రాంతాలకు వేగవంతమైన అనుసంధానం గణనీయంగా మెరుగుపడిందని ఎంపీ కేశినేని శివనాథ్ పేర్కొన్నారు.



# రాష్ట్రపతి భవన్‌లో విందు.. హాజరైన ఏపీ ఎంపీలు

న్యూఢిల్లీ, మార్చి 17: ఆంధ్రప్రదేశ్‌తోపాటు పలు రాష్ట్రాల ఎంపీలకు భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అల్పాహార విందు ఇచ్చారు. సోమవారం అంటే.. మార్చి 17వ తేదీన న్యూఢిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో ఎంపీలకు అల్పాహార విందు ఇచ్చారు. ఈ విందులో పాల్గొన్న ఎంపీలందర్నీ కలిసి.. వారి వారి పార్లమెంట్ నియోజకవర్గ విశేషాలను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమానికి స్పీకర్ ఓం బిర్లాతోపాటు కేంద్ర మంత్రులు రాజ్‌నాథ్ సింగ్, జేపీ నడ్డా తదితరులు హాజరయ్యారు. అలాగే ఏపీ, కేరళ, కర్ణాటక, హర్యానాకు చెందిన ఎంపీలు ఈ అల్పాహార విందుకు విచ్చేశారు. ఈ అల్పాహార విందుకు ఆహ్వానించినందుకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు ఎంపీలు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.



# ఉపాధి హామీ పథకంలో అవకతవకలను బయటపెట్టిన పవన్




అమరావతి, మార్చి 17: ఏపీ అసెంబ్లీ సమావేశాలు కొనసాగుతున్నాయి. ఉపాధి హామీ పథకంలో అవకతవకలకు సంబంధించి శాసనసభలో సభ్యులు అడిగిన ప్రశ్నలకు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సమాధానం ఇచ్చారు. జాతీయ ఉపాధి హామీ పథకంపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు తెలిపారు. జాతీయ ఉపాధి హామీ రాజకీయ ఉపాధి హామీ పథకం అయ్యిందని సభ్యులు అన్నారని.. అది గత ప్రభుత్వంలో జరగిందని ఎన్డీఏ ప్రభుత్వంలో కాదని స్పష్టం చేశారు. పంచాయితీరాజ్ శాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించాక.. మొదట దృష్టి పెట్టింది ఉపాధి హామీ పథకంలో జరిగిన అవకతవకలపైనే అని చెప్పుకొచ్చారు. గత ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాల వల్ల కొన్ని ఇబ్బందులు వచ్చాయన్నారు.అయినా కూడా సోషల్ ఆడిట్, విజిలెన్స్ సెల్, క్వాలిటీ కంట్రోల్‌పై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు చెప్పారు. ఉపాధి హామీ పథకంలో అవకతవకలు జరుగకుండా చూడాల్సిన వ్యక్తే అవినీతికి పాల్పడినట్లు గుర్తించి ఆయనను తప్పించినట్లు తెలిపారు. రాష్ట్ర స్థాయి ఫ్లైయింగ్ స్క్వాడ్‌లతో మస్తర్ జాబితాలు సరిగా ఉన్నాయా లేవా అని తనిఖీ చేస్తున్నామన్నారు. రూ.250 కోట్ల అవినీతి జాతీయ ఉపాధి హామీలో జరిగిందని తెలిపారు. సాక్షాధారాలు లేక కేవలం రూ.74 కోట్లు మాత్రమే రికవరీ అయ్యే అవకాశం ఉందన్నారు. ఇప్పటికే 75 లక్షలు రికవరీ చేశామని.. సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. 31 మందిపై చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. పనులు చేయకుండానే చేసినట్లు రాసుకున్నారన్నారు. జాతీయ ఉపాధి హామీలో సభ్యులు అడిగినట్టు వేజెస్ పెంచడం అనేది కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు.

# రాజ్‌నాథ్ సింగ్‌తో అమెరికా ఇంటెల్ చీఫ్ తులసీ గబ్బర్డ్ భేటీ

న్యూఢిల్లీ: కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ తో ఆమెరికా నేషనల్ ఇంటెలిజెన్స్ డైరెక్టర్ తులసి గబ్బర్డ్ సోమవారంనాడు సమావేశమయ్యిరు. ఈ సమావేశంలో ఇరుదేశాల మధ్య రక్షణ, భద్రతా సహకారం బలోపేతంపై చర్చించారు. ఒక రక్షణ ఒప్పందపైన కూడా చర్చలు జరిగినట్టు తెలుస్తోంది.తులసి గబ్బర్డ్‌తో సమావేశమైన విషయాన్ని సామాజిక మాధ్యం 'ఎక్స్'లో రాజ్‌నాథ్ సింగ్ షేర్ చేశారు. రక్షణ, సమాచార షేరింగ్‌తో పాటు, ఇండియా-యూఎస్ భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసేందుకు సమావే శంలో ఉభయు లూ చర్చించి నట్టు చెప్పా రు.ట్రంప్ రెండో విడత కార్యవర్గం లోని సీనియర్ స్థాయి అధికారి భారత్ పర్యటించడం ఇది మొదటిసారి. రెండున్నర రోజుల పర్యటనలో భాగంగా ఆదివారంనాడు న్యూఢిల్లీకి వచ్చిన ఆమె గ్లోబల్ ఇంటెలిజెన్స్ కాంక్లేవ్‌లూ కూడా పాల్గొన్నారు. జాతీయ భద్రతా సలహాదారు అజిత్ డోబల్‌తోనూ ఆదివారం సాయంత్రం గబ్బర్డ్ సమావేశమయ్యారు. భారత్, అమెరికా మధ్య భద్రతారంగంలో బంధాన్ని బలోపేతం చోసుకోవడంతో ఉభయులూ చర్చించారు. ఇండో-పసిఫిక్, ఖలిస్థానీ ఉగ్రవాదం వంటి అంశాలు కూడా చర్చించినట్టు సమాచారం.



# సంపాదకీయం

**మంగళవారం 18-03-2025**

## ముదురుతున్న భాషా విధానం

దేశంలో భాషా వివాదం రాజకీయ రంగు పులుముకుంది. తమిళనాడులో ఎలాగైనా హిందీ అమలు జరగాల్సిందేనని కేంద్రం భావిస్తోంది. అయితే అందుకు అవకాశం లేదని, హిందీ భాషను అమలు చేసేదేలేదంటూ తమిళనాడు డీఎంకే సర్కార్ కరాకండిగా చెబుతోంది. దీంతో ఎటూ తేల్చుకోలేని అన్నాడీఎంకే సైతం కేంద్రం పెత్తనం ఏమిటనే వాయిస్ వినిపిస్తోంది. అయితే త్రి భాషా వివాదం రగులుతున్న సమయంలో అనూహ్యంగా గుగూల్ సీఈఓ సుందర్ పిచాయ్‌ను ఇందులోకి లాగారు. భాషల రాజకీయ యుద్ధంలోకి పిచాయ్‌ను ఎందుకు తీసుకొచ్చారనేది ఇప్పుడు హాట్ టాఫిక్ గా మారింది.నియోజక వర్గాల పుర్విభజనతో పాటుగా త్రిభాషా విధానంపై తమిళనాడులో గత కొద్ది రోజులుగా వివాదం నడుస్తున్న విషయం తెలిసిందే. తాజాగా ఏపీ ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ త్రిభాషా విధానంపై చేసిన వ్యాఖ్యలు ఈ వివాదానికి మరింత ఆజ్యం పోసినట్లయింది. పిఠాపురంలో శుక్రవారం జరిగిన పార్టీ ఆవిర్భావసభలో పవన్ కల్యాణ్ మాట్లాడుతూ తమిళనాడు ప్రభుత్వం హిందీని కేంద్రం రాష్ట్రం పై బలవంతంగా రుద్దుతోందంటూ వ్యతిరేకించడాన్ని తప్పుబట్టారు. దక్షిణాదిపై కేంద్రం హిందీని బలవంతంగారుద్దుతున్నారని మాట్లాడుతున్న పృుడు తమిళ సినిమాలను హిందీలోకి డబ్బింగ్ ఎలా చేస్తున్నారని ప్రశ్నించారు. పవన్ కళ్యాణ్ వ్యాఖ్యలపై డీఎంకే కూడా ఘాటుగా స్పందించింది.భాషా విధానంపై తమిళనాడు వైఖరిని పవన్ తప్పుగా అర్థం చేసుకున్నారని పార్టీ అధికార ప్రతినిధి సయీద్ హాఫీజుల్లా అన్నారు. వ్యక్తిగతంగా హిందీ, ఇతర భాషలను నేర్చుకోవడాన్ని తాము ఎన్నడూ అడ్డుకోలేదన్నా రు. ఆసక్తి ఉన్న వాళ్లు నేర్చుకోవడం కోసం ఇప్పటికే తమ రాష్ట్రంలో హిందీ ప్రచార సభలను నిర్వహిస్తున్నామన్న ఆయన అయితే కేంద్రప్రభుత్వం మాత్రం ఎన్ఈపీ, పీఎం శ్రీస్కూల్స్ వంటి విధానాలతో రాష్ట్ర ప్రజలపై హిందీ భాషను రుద్దడాన్నే తాము వ్యతిరేకిస్తున్నామన్నారు.కాగా 1938 నుంచే తమిళనాడులో హిందీని బలవంతంగా రుద్దడాన్ని వ్యతిరేకిస్తున్నామని, ద్విభాషా విధానాన్నే అమలు చేస్తామని ఇప్పటికే రాష్ట్ర అసెంబ్లీలో చట్టాన్ని కూడా అమలు చేసుకున్నామని మరో సీనియర్ నేత ఎళంగోవన్ అన్నారు.1968లో బిల్లు ఆమోదం పొందినప్పుడు పవన్ కల్యాణ్ ఇంకా పుట్టి ఉండరని, తమిళ రాజకీయాలపై ఆయనకు అవగాహన లేకపోయి ఒడొచ్చంటూ కాస్త ఘాటుగా స్పందించారు. పవన్ కల్యాణ్ వ్యాఖ్యలను సమర్థించే వారు, వ్యతిరేకించేవారు చేసే ప్రకటనలతో ఈ వివాదం మరింత ముదిరే అవకాశాలు కనిపిస్తున్నాయి.అయితే స్టాలిన్ ప్రభుత్వం ఈ వివాదాన్ని మరింత రాజేసేలాగే కనిపిస్తోంది. బడ్జెట్ ప్రసంగం పాఠంపై రూపీ స్థానంలో తమిళ గుర్తును ఉంచడం తాజా మలుపు. ఈ చర్య ద్వారా స్టాలిన్ ప్రభుత్వం కేంద్రంలోని బీజేపీ నేతలను మరింత రెచ్చగొట్టినట్లయింది. మరోవైపు నియోజక వర్గాల పునర్విభజన విషయంలో దక్షిణాది రాష్ట్రాలకు జరగబోయే అన్యాయం పై ఈ నెల 22న ఏర్పాటు చేసిన సదస్సుకు దక్షిణాదిలోని దాదాపు అన్ని పార్టీలు మద్దతు పలుకుతున్నాయి. ఇప్పటికే తెంగాణ ముఖ్యంత్రి రేవంత్ రెడ్డి ఈ సమావేశానికి పూర్తి మద్దతు ప్రకటించగా, ప్రధాన ప్రతిపక్షమైన బీఆర్ఎస్ కూడా మద్దతు తెలిపింది.తాజాగా కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ కూడా ఈ సమావేశానికి మద్దతు తెలిపారు. మరోవైపు ప్రతిపక్ష ఇండియా కూటమి భాగస్వామి అయిన డీఎంకే ఏర్పాటు చేసిన ఈ సమావేశానికి తాము తప్పక హాజరవుతామని కర్నాటక ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్ కూడా ప్రకటించారు. అన్నిటికి మించి ఒడిశాలో దాదాపు పాతికేళ్ల పాటు అధికారంలో కొనసాగిన, ప్రస్తుతం ప్రతిపక్షంగా ఉన్న బిజూ జనతాదళ్ కూడా ఈ సమావేశానికి హాజరవుతుండడం విశేషం. ఈ సమావేశం ద్వారా స్టాలిన్ మరోసారి ప్రతిపక్షాలను ఒక్కతాటిపైకి తేవడంతో పాటు హిందీ వ్యతిరేక ఆందోళనలతో కలిపి వచ్చే ఏడాది జరగబోయే తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలకు ప్రధాన ప్రచారాస్త్రాలను సిద్ధం చేసుకొంటున్నారు.దక్షిణాది రాష్ట్రాల్లో ఒక్క ఏపీ సీఎం, తెలుగుదేశం అధినేత చంద్రబాబు నాయుడు మాత్రం దీనిపై తన వైఖరిని స్పష్ట చేయకపోవడం గమనార్హం. ఎన్డీఏ కూటమి భాగస్వామిగా ఉండడమే అందుకు కారణంగా భావించవచ్చు. ఇంత గొడవ జరుగుతున్నా కేంద్రంలోని బీజేపీ నేతలు సన్నాయి నొక్కులతో సరిపెడుతున్నారే తప్ప ఈ రెండు ప్రధాన అంశాలపై స్పష్టమైన ప్రకటన చేయకపోవడం వెనుక బీజేపీపెద్దలకు అన్ని ప్రతిపక్ష పాలిత రాష్ట్రాల మాదిరిగా తమిళనాడులో కూడా ఏదైనా రహస్య అజెండా ఉందేమోనన్న అనుమానాలు బలపడుతున్నాయి. కేంద్రంపై పోరాటానికి తమిళ పార్టీలు ఎల్లప్పుడు ముందే ఉంటాయి. ముఖ్యంగా భాష విషయంలో అసలే వెనకడుగు వేయకపోగా.. హిందీ భాషను 1968 తమిళనాడులో ప్రవేశ పెట్టాలనుకుంటే అప్పుడు ఓ యుద్ధమే జరిగింది. తాజాగా కేంద్రం త్రి భాషా విధానాన్ని వ్యతిరేస్తూ తమిళనాడు సీఎం స్టాలిన్ కూడా సమానికి సై అంటున్నారు. కానీ తమిళనాడు బీజేపీ చీఫ్ అన్నామలై మాత్రం.. చెందిన ఓ వీడియోను నెట్టింట పోస్ట్ చేశారు. పాఠశాలలో తాను హిందీని ఎలా నేర్చుకున్నానో అందులో ఆయన చెప్పుకొచ్చారు. తన ఎదుగుదలకు హిందీ కూడా ఓ కారణమని ఆ వీడియోలో చెప్పకనే చెప్పారు. టెక్ దిగ్గజం మూడు భాషలు నేర్చుకోగలిగితే, అదే అవకాశం రాష్ట్రంలోని అన్ని విద్యార్థులకు అందుబాటులో ఉండాలని అన్నామలై అన్నారు. మంత్రుల పిల్లలు, మనవరాళ్లు పాఠశాలల్లో మూడు భాషలు నేర్చుకోవడానికి అనుమతిస్తూ.. ప్రభుత్వ స్కూల్లో విద్యార్థులు మాత్రం రెండు భాషలు మాత్రమే నేర్చుకోవాలని బలవంతం చేయడం దారుణమని అన్నామలై ఆరోపించారు.పార్టీని స్థాపించి డీఎంకేను పదేపదే వ్యతిరేకిస్తున్న నటుడు విజయ్ పార్టీ సహా.. తమిళనాడులోని ప్రధాన ప్రతిపక్షం డిఎంకేఅంశంపై బీజేపీకి వ్యతిరేకంగా కౌంటర్ ఇస్తుంది.

## త్వరలో భూమి మీదకు విలియమ్స్, విల్మోర్

న్యూఢిల్లీ, మార్చి 17, ఇంటర్నేషనల్ స్పేస్ స్టేషన్ లో చిక్కుకుపోయిన సునీత విలియమ్స్, బుచ్ విల్మోర్ త్వరలోనే భూమి మీదకు తిరిగి రానున్నారు. 9 నెలలుగా అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో చిక్కుకుపోయిన వీరిని భూమి మీదకు తిరిగి తీసుకొచ్చేందుకు అవకాశం దొరికింది. అమెరికా అంతరిక్ష పరిశోధన సంస్థ నాసా, స్పేస్ ఎక్స్ ప్రయోగించిన క్రూటెన్ మిషన్ లో పురోగతి లభించింది. క్రూటెన్ మిషన్ ఆదివారం ఉదయం 9:37 గంటలకి ఐ ఎస్ ఎస్ తో విజయవంతంగా అనుసంధానమైంది. ఈ విషయాన్ని స్పేస్ ఎక్స్ వీడియో ద్వారా షేర్ చేసింది.తాజాగా అక్కడికి వెళ్లిన నలుగురు వ్యోమగాములు ఐఎస్ఎస్ లో ఉన్న సునీతా విలియమ్స్, విల్మోర్ స్థానంలో పనిచేయనున్నారు. అమెరికాలోని కెన్నడీ అంతరిక్ష కేంద్రం నుంచి ప్రయాణం మొదలుపెట్టింది. క్రూ-10 మిషన్‌లో భాగంగా స్పేస్ఎక్స్‌కు చెందిన ఫాల్కన్-9 రాకెట్ దీన్ని నింగిలోకి మోసుకెళ్లింది. ఇందులో అమెరికాకు చెందిన నికోల్ అయర్స్, ఆన్నె మెక్‌క్లెయిన్, జపాన్ ఆస్ట్రోనాట్ టకుయా ఒనిషి, రష్యాకు చెందిన కాస్మోనాట్ కిరిల్ పెస్కోవ్‌లు ఆదివారం ఉదయం అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి చేరుకోగా.. ఐఎస్ఎస్ లో ఉన్న సునీతా విలియమ్స్, బుచ్ విల్మోర్ వారికి స్వాగతం పలికారు. ఇందుకు సంబంధించిన వీడియో వైరల్ అవుతోంది. క్రూ 10 వ్యోమనౌకకి చెందిన కమాండర్ మెక్‌క్లైన్ మాట్లాడుతూ.. దాదాపు 28 గంటలు ప్రయాణించి అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి చేరుకున్నామని తెలిపారు. ఐఎస్ఎస్ చేరుకున్నాక విండో నుంచి చూసిన వ్యోమగాములు ఎంతగానో ఆనందించారు. సేఫ్ గా ల్యాండింగ్ చేయడానికి సహకరించిన గ్రౌండ్ కంట్రోల్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఎక్స్‌పెడిషన్ 72లో భాగం అయినందుకు చాలా ఉత్సాహంగా ఉన్నానని జపాన్‌కు చెందిన టకుయా ఒనిషి అన్నారు.విలియమ్స్, బుచ్ విల్మోర్ జూన్ 2024లో స్టార్‌లైనర్ అంతరిక్ష నౌకలో ఐఎస్ఎస్ కు చేరుకున్నారు. కేవలం 10 రోజుల పాటు అక్కడ ఉండి, అనంతరం తిరిగి రావాలని నాసా శాస్త్రవేత్తలు భావించారు. కానీ బోయింగ్ స్టార్‌లైనర్ అంతరిక్ష నౌకలో టెక్నికల్ ప్రాబ్లమ్ రావడంతో వారి తిరుగు ప్రయాణం పలుమార్లు వాయిదా పడింది. సాంకేతిక సమస్యలతో వ్యోమగాములు గత ఏడాది జూన్ నుంచి ఐఎస్ఎస్‌లో చిక్కుకుపోయారు. ప్రస్తుతం అమెరికా సానా, ఎలాన్ మస్క్ స్పేస్ ఎక్స్ ఆపరేషన్ క్రూ 10 మిషన్ ద్వారా ఐఎస్ఎస్ లో చిక్కుకున్న వ్యోమగాములు మార్చి 19 వరకు భూమి మీదకు వచ్చే అవకాశం ఉంది. సునీతా విలియమ్స్ అండ్ టీం ఐఎస్ఎస్ నుంచే పండుగల సమయంలో ఇంటరాక్ట్ అవుతున్నారు.

## తెలుగు యూనివర్సిటీ పేరు మార్పుపై రగడ..

హైదరాబాద్, మార్చి 17,ఎంతో చారిత్రక నేపథ్యం ఉన్న పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీ పేరు త్వరలో మారనుంది. బదులుగా ప్రముఖ తెలంగాణ కవి సురవరం ప్రతాప్‌రెడ్డి పేరును ఆ యూనివర్సిటీకి పెట్టనున్నారు. ఈ మేరకు తెలుగు విశ్వవిద్యాలయం చట్టానికి సవరణ చేస్తూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మార్చి 15న అసెంబ్లీలో బిల్లు కూడా ప్రవేశపెట్టగా.. మంత్రి మండలి ఏకగ్రీవంగా ఆమోదం తెలిపింది. గత సెప్టెంబరు 20న జరిగిన రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో సురవరం పేరు పెట్టాలని నిర్ణయించగా.. ఈ మేరకు అసెంబ్లీలో తీర్మానం చేశాఉ. పదో షెడ్యూల్‌లో ఈ వర్సిటీ ఉండటంతో ఇప్పటివరకు పేరు మార్చలేదు. రాష్ట్ర విభజన జరిగి పదేళ్లు పూర్తయిన నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. దీంతో ప్రస్తుత విద్యా సంవత్సరం నుంచి కేవలం తెలంగాణ విద్యార్థులకు మాత్రమే ఈ యూనివర్సిటీలో ప్రవేశాలను పరిమితం చేశారు. దీంతో 1985 డిసెంబరు 2న స్థాపించిన తెలుగు యూనివర్సిటీ పేరును రేవంత్ ప్రభుత్వం మార్చిందితెలుగు యూనివర్సిటీకి ఉన్న పొట్టి శ్రీరాములు పేరును తొలగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేయడంపై పలువురు ఆగ్రహం వ్యక్తం చేశారు. కరీంనగర్‌లోని శ్రీరాములు జయంతి సందర్భంగా కేంద్ర బండి సంజయ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పొట్టి శ్రీరాములు గొప్ప దేశభక్తుడు. అలాంటి మహనీయుని పేరును తొలగించాల్సిన అవసరం ఏముందని ప్రశ్నించారు. సురవరం ప్రతాప్‌రెడ్డి అంటే మాకు గౌరవం ఉంది. ఆయన తెలుగు భాష ఉన్నతికి కృషి చేశారు. తెలుగు భాషాభివృద్ధి కార్యక్రమాలకు ఆయన పేరును జరిపితే బాగుంటుంది. కానీ వర్సిటీకి పొట్టి శ్రీరాములు పేరును తొలగించడం ఆయనను అవమానించడం అవుతుంది. ఆంధ్రా మూలాలు ఉన్న పొట్టి శ్రీరాములు పేరును తొలగించిన కాంగ్రెస్ సర్కారు.. ఎన్టీఆర్ పార్కు, కాసు బ్రహ్మానందరెడ్డి, నీలం సంజీవరెడ్డి పార్కుల పేర్లను, కోట్ల విజయభాస్కర్‌రెడ్డి స్టేడియం పేరును మార్చగలదా? అంటూ ప్రశ్నించారు. రేవంత్ ప్రభుత్వం తమ తప్పిదాన్ని సరిదిద్దుకొని తెలుగు యూనివర్సిటీకి పొట్టి శ్రీరాములు పేరును కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా తెలుగు వర్సిటీకి పొట్టి శ్రీరాములు పేరును తొలగించడంపై ఆర్యవైశ్య సంఘాల ప్రతినిధులు అభ్యంతరం వ్యక్తం చేస్తూ బండి సంజయ్‌కు వినతిపత్రం అందజేశారు.రాష్ట్రంలోని జోగులాంబ గద్వాల జిల్లా ఉండవెల్లి మండలం ఇటిక్యాలపాడుకు చెందిన సురవరం ప్రతాపరెడ్డి 1896 మే 28న జన్మించారు. మద్రాస్ ప్రెసిడెన్సీ కాలేజీలో న్యాయవాద విద్య అభ్యసించిన బహుముఖ ప్రజ్ఞాశాలి ఆయన. 1952లో వనపర్తి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా హైదరాబాద్ స్టేట్ శాసనసభకు ఎన్నికయ్యారు. ఆ తర్వాత ఏడాదే 1953 ఆగస్టు 25న ఆయన మృతి చెందారు. ఆయన రచించిన ఆంధ్రుల సాంఘిక చరిత్రకు 1955లో కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు దక్కింది.

## బంగారం ధర పెరుగుతుందా... తగ్గుతుందా...



ముంబై, మార్చి 17, బంగారం ధరలు రోజురోజుకు పెరిగిపోతున్నాయి. రానున్న రెండు, మూడు నెలల్లో భారీ సంఖ్యలో పెళ్లిళ్లు జరగనున్నాయి. ఈ క్రమంలో బంగారం ధరలు సామాన్యులను భయపెడుతున్నాయి. ఇంత ధర ఉంటే పెళ్లిళ్ల సమయంలో ఎలా కొనాలంటూ తలలు పట్టుకుంటున్నారు. భారతీయ సంప్రదాయంలో బంగారు ఆభరణాలకు ఉన్న ప్రాముఖ్యత గురించి తెలిసిందే. ముఖ్యంగా పెళ్లిళ్లలో వధూవరులకు బంగారు ఆభరణాలను కచ్చితంగా అలంకరిస్తారు. పెళ్లి కూతురికి అయితే ఎక్కువ మొత్తంగా బంగారు ఆభరణాలు అవసరం. కానీ, ప్రస్తుతం ఉన్న ధరలు చూస్తుంటే.. పెళ్లి పెట్టుకున్న వారి గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి. మన దేశంలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.90,000కు మించిపోయింది.అంతర్జాతీయ మార్కెట్లో ఔన్సు బంగారం 3,000 డాలర్లను తాకింది. ఇంత భారీగా పెరిగినా.. త్వరలోనే ధరలు తగ్గుతాయనే ఆశ ఉండేది. కానీ, ప్రస్తుతం ఏమీ చెప్పలేని పరిస్థితి నెలకొంది. ధర ఇప్పట్లో తగ్గదేమో అనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. పైగా పెళ్లిళ్ల సీజన్ వచ్చేసింది. రోజురోజుకూ ధర పెరగడం చూసి పెళ్లి సంబంధాలు కుదుర్చుకున్న వధూవరుల తల్లితండ్రులు ఆందోళన చెందుతున్నారు. ధర పెరిగి కొనేవాళ్లు కరవయ్యారని, ఆభరణాల వర్తకులు ఆందోళన చెందుతున్నారు. రెండు నెలల క్రితం వరకూ ధర ఇంకా పెరగకపోవచ్చని నిపుణులు అంచనా వేశారు. కానీ డొనాల్డ్ ట్రంప్, అమెరిక అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత టారిఫ్‌లు పెంచడంతో అభివృద్ధి చెందుతున్న దేశాల కరెన్సీలు బలహీనపడ్డాయి.కొన్ని దేశాల్లో ద్రవ్యోల్బణం పెరిగింది. దీంతో ఎంతో భద్రమైన ఆస్తిగా భావించే బంగారానికి డిమాండ్ పెరగడంతో ధర పెరిగింది. 2008లో ప్రపంచ ఆర్థిక సంక్షోభం సందర్భంగా ఔన్సు బంగారం ధర 1,000 డాలర్లకు చేరింది. నాలుగేళ్ల క్రితం కొవిడ్ ముప్పు ముంచుకొచ్చినప్పుడు 2,000 డాలర్లు పలికింది. మళ్లీ ఇప్పుడు 3,000 డాలర్లకు చేరుకుంది. ఆర్థిక సంక్షోభం ముంచుకొచ్చినప్పుడు బంగారం ధర రికార్డు స్థాయికి చేరుతున్నట్లు స్పష్టమవుతోంది. దీనికి తోడు గత కొంతకాలంగా వివిధ దేశాల్లోని కేంద్ర బ్యాంకులు బంగారాన్ని కొని నిల్వ చేస్తున్నాయి. 2022 నుంచి ఏటా 1,000 టన్నులకు పైగా బంగారాన్ని కేంద్ర బ్యాంకులే కొనుగోలు చేశాయి. ఇందులో భారత రిజర్వు బ్యాంకు ముందుంటోంది. చైనాలో రియల్ ఎస్టేట్ రంగం దెబ్బతిని అక్కడి మదుపర్లు ఇటీవల పసిడిని ఎక్కువగా కొంటున్నారు. అంతర్జాతీయ మార్కెట్లో ఔన్సు బంగారం ధర 3,000 డాలర్ల దగ్గర ఎన్నాళ్లు ఉంటుంది, ఇంకా పెరుగుతుందా, లేక తగ్గుతుందా? అనేది మిలియన్ డాలర్ ప్రశ్నగా మారింది. వర్తకులు, పెట్టుబడి నిపుణులు ఎవరూ దీనికి సమాధానం చెప్పలేక పోతున్నారు. అమెరికా టారిఫ్‌లు, రష్యా-ఉక్రెయిన్ యుద్ధం, ఇతర ప్రతికూల పరిస్థితులు కొనసాగినంత కాలం ధర తగ్గదని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. బంగారం ధర భారీగా పెరగడంతో ఆభరణాల వ్యాపారం తగ్గింది. బంగారు ఆభరణాల అమ్మకాలు 70 శాతం తగ్గినట్లు సమాచారం. పాత బంగారం ఇచ్చి కొత్త ఆభరణాలు తీసుకోవడం పెరిగిందని, ఎంతో తప్పనిసరి అయితే తప్పించి కొత్త ఆభరణాలు కొనుగోలు చేయడం తెలుస్తోంది. ప్రస్తుతం అంతర్జాతీయంగా నెలకొన్న పరిస్థితుల బంగారం ధర తగ్గే సూచనలైతే కనిపించడం లేదని నిపుణులు అంటున్నారు.

## రంగారెడ్డి జిల్లా రైతుల త్యాగమే పరిశ్రమలు రాక

హైదరాబాద్,మహేశ్వరం వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలక వర్గ ప్రమాణస్వీకారంలో రంగారెడ్డి జిల్లా ఇన్చార్జి మంత్రి, ఐటీ శాఖా మంత్రి శ్రీధర్ బాబు పాల్గొన్నారు. మంత్రి మాట్లాడుతూ ఒకే దఫాలో రూ.2లక్షల రుణమాఫీపై బీఆర్ఎస్, బీజేపీ దుష్ప్రచారం చేస్తున్నాయి. మార్కెట్ కమిటీలో అన్ని కులాలకు ప్రాధాన్యం ఇచ్చాం. రైతులకు ఒకేదఫాలో రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఏక కాలంలో రూ.2లక్షల రుణమాఫీ చేస్తే కళ్లులేని కబోదిల్లా మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వ్యవసాయం ఆధారిత కొత్త పరిశ్రమలకు సీఎం రేవంత్ రెడ్డి ప్రాధాన్యం ఇస్తున్నారని మంత్రి చెప్పారు. కొత్త పరిశ్రమలకు రంగారెడ్డి జిల్లా అన్నదాతల భూముల త్యాగమే ఇక్కడి అభివృద్ధికి

### నూతన వ్యవసాయ పద్ధతులను కర్షకలోకానికి పరిచయం చేయాలి

నిదర్శనమన్నారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.... వ్యవసాయ మార్కెట్ కమిటీలో అన్ని వర్గాలకు, కులాలకు ప్రాధాన్యం ఇచ్చామన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీలకు అధిక ప్రాధాన్యం ఇచ్చామని కేఎల్ఆర్ చెప్పారు.రంగారెడ్డి జిల్లా రైతుల త్యాగమే నేటి యువతకు కొత్త ఉద్యోగ అవకాశాలు అన్నారు. కొత్తకమిటీ కర్షకలోకానికి మంచి చేయాలని, అవగాహన పెంచాలని రైతుబిడ్డ లక్ష్మారెడ్డి చెప్పారు.

## డ్రై పోర్టును సిద్ధం చేస్తున్న సర్కార్

హైదరాబాద్, మార్చి 17,తెలంగాణలో కొత్తగా గ్రీన్‌ఫీల్డ్ హైవే, డ్రైపోర్టు అందుబాటులోకి రానుంది. ఈ మేరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కసరత్తు చేస్తున్నాయి. వికసిత్ భారత్ ప్రణాళికల్లో భాగంగా వీటిని నిర్మించనున్నారు. మనోహరాబాద్ ప్రాంతంలో డ్రైపోర్టు, హైదరాబాద్-బందర్ పోర్టు వరకు గ్రీన్‌ఫీల్డ్ హైవే నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేస్తుంది. త్వరలోనే ఈ ప్రాజెక్టులు పట్టాలెక్కనుండగా.. ఆయా ప్రాంతాల్లో భూముల ధరలకు రెక్కలు రానున్నాయి.తెలంగాణలో రహదారుల అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పెషల్ ఫోకస్ పెట్టాయి. రాష్ట్ర అభివృద్ధిలో రహదారులదే కీలక పాత్ర కాబట్టి.. వాటి అభివృద్ధికి పెద్దపీట వేస్తున్నారు. ఇప్పటికే ఉన్న రోడ్లను విస్తరించటంతో పాటుగా.. కొత్త రహదారుల నిర్మాణానికి ప్రభుత్వాలు సిద్ధమయ్యాయి. ఇక భారత్‌ను సుసంపన్న దేశంగా నిలబెట్టడంలో డ్రైపోర్ట్‌లు, వాటి ట్రాన్స్‌పోర్టుకు రోడ్లు కీలక పాత్ర పోషిస్తాయని కేంద్రం భావిస్తోంది. అందులో భాగంగా.. వికసిత్ భారత్-47 ప్రణాళికలను రాష్ట్రంలో అమలు చేస్తోంది.ఈ మేరకు హైదరాబాద్ సమీపంలో మనోహరాబాద్ వద్ద ఒక డ్రైపోర్ట్ నిర్మించాలని రాష్ట్రం డిసైడ్ అయింది. కేంద్రానికి రేవంత్ సర్కార్ ఇటీవల ప్రతిపాదనలు కూడా పంపించింది. అదే సమయంలో హైదరాబాద్ నగరం నుంచి ఏపీలోని బందర్‌పోర్ట్ వరకు కొత్తగా గ్రీన్‌ఫీల్డ్ హైవే ఏర్పాటుకు సిద్ధమైంది. ఈ ప్రతిపాదనను సైతం కేంద్రం ముందుంచింది. కేంద్రం నుంచి గ్రీన్‌ఫీల్డ్ నేషనల్ హైవేకు అనుమతి లభిస్తే.. రాష్ట్ర ప్రభుత్వం కొంత మె?త్తం ఖర్చు చేయాల్సి ఉంటుంది. వివిధ అవసరాల నిమిత్తం రూ.17 వేల కోట్లను అందించాల్సి రావొచ్చని కేంద్రం సూచనప్రాయంగా వెల్లడించింది.

## బెట్టింగ్ యాప్స్ వ్యతిరేక ప్రచారంలో సజ్జనార్

హైదరాబాద్, మార్చి 17, బెట్టింగ్ యాప్స్ ప్రమోట్ చేస్తున్న యూట్యూబర్ హర్షసాయిపై సైబరాబాద్ పోలీసులు కేసు నమోదు చేశారు. బెట్టింగ్ యాప్స్ ప్రమోట్ చేస్తున్న హర్షసాయి వీడియోను పోస్టు చేస్తూ సజ్జనార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. బెట్టింగ్ యాప్స్ ప్రమోట్ చేస్తున్న కారణంగా యూట్యూబర్ హర్షసాయిపై కేసు నమోదు అయింది. సైబరాబాద్ పోలీసులు... హర్షసాయిపై కేసు నమోదు చేశారని టీజీఎస్ఆర్టీసీ ఎండీ సజ్జనార్ ఎక్స్ ద్వారా వెల్లడించారు. యూట్యూబర్ హర్ష సాయి బెట్టింగ్ యాప్స్ ను ప్రమోట్ చేస్తున్న విషయం తెలిసిందే. తాను ప్రమోట్ చేయకపోతే వేరేవాళ్లు చేస్తారని, ఎందుకు ఆ డబ్బు పోగొట్టుకోవడం...ఆ డబ్బును పేద ప్రజలకు పంచుతున్నానని హర్షసాయి ఇటీవల ఓ ఛానల్ ఇంటర్వ్యూలో మాట్లాడారు. ఈ వీడియోను పోస్టు చేసిన ఆర్టీసీ ఎండీ సజ్జనార్.. హర్షసాయిపై మండిపడ్డారు.బెట్టింగ్ యాప్స్ కు వ్యతిరేకంగా పోరాటం చేస్తున్న ఆర్టీసీ ఎండీ సజ్జనార్... యువత బెట్టింగ్‌ల బారిన పడకుండా ఉండాలని సూచిస్తున్నారు. బెట్టింగ్ యాప్స్ ప్రమాదకరమని, ఈ యాప్స్ ను ప్రమోట్ చేస్తు?న్న సోషల్ మీడియా ఇన్ ఫ్లూయెన్సర్లు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. బెట్టింగ్ యాప్స్ కు వ్యతిరేకంగా చసే నో టూ బెట్టింగ్ యాప్స్ క్యాంపెయిన్ స్టార్ చేశారు. ఎంతో మంది అమాయకులు బెట్టింగ్ భూతం వలలో చిక్కుకుని ప్రాణాలు పోగొట్టుకున్నారని సజ్జనార్ గుర్తుచేశారు. తాను ఎవరిపై వ్యక్తిగతంగా పోరాటం చేయడం లేదన్నారు.యాప్ లతో ఎంతో మంది యువత జీవితాలను నాశనం చేసి కోట్లలో సంపాదించి.. వేలల్లో పంచుతూ సంఘసేవ చేస్తున్నట్లు పోజులు కొడుతున్న ఇలాంటి వాళ్లనా మీరు ఫాలో అవుతుంది. వీరి స్వార్థం వల్లే బెట్టింగ్ సమాజంపై తీవ్ర ప్రభావాన్ని చూపుతోంది. భారత ఆర్థిక వ్యవస్థను కూడా దెబ్బతీస్తోంది. అసలు ఏం ఉద్ధరించారు వీళ్లు. ఏమైనా దేశ సేవ చేస్తున్నారా? సమజాహితం కోసం ఏమైనా మంచి పనులు చేస్తున్నారా? ఇప్పటికైనా ఇలాంటి సైబర్ టెర్రరిస్టులను అన్ ఫాలో కొట్టండి. వారి అకౌంట్ లను రిపోర్ట్ చేయండి. ఎవరైనా బెట్టింగ్ యాప్ ల వల్ల నష్టపోతే సమీపంలోని పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేయండి" అని సజ్జనార్ ట్వీట్ చేశారు."యూట్యూబర్ హర్ష సాయిపై కేసు సైబరాబాద్ పోలీసులు కేసు నమోదు చేశారు. నేను కొంత మంది వ్యక్తులను మాత్రమే వ్యతిరేకించడం లేదు. బెట్టింగ్ యాప్‌లను ప్రోత్సహిస్తున్న సోషల్ మీడియా ఇన్ ఫ్లుయెన్సర్ల వ్యవస్థతో పోరాడుతున్నాను. వారికి లక్షలాది మంది అనుచరులు ఉన్నా లేదా కొన్ని వేల మంది ఉన్నా, ఈ విధ్వంసక ప్లాట్‌ఫామ్‌లను ప్రమోట్ చేసే ఎవరైనా ప్రజలను తప్పుదారి పట్టించడమే కాకుండా వారి జీవితాలను నాశనం చేస్తున్నారు.వీటి వల్ల నిజమైన ప్రమాదం ఆర్థిక నష్టానికి మించి ఉంది. ఇది మన దేశ భవిష్యత్తును క్రమంగా క్షీణింపజేస్తోంది. భారతీయ ప్రతిభ ప్రపంచ సంస్థలకు నాయకత్వం వహిస్తుండగా, చాలా మంది యువ జీవితాలు వారి సొంత దేశస్థుల చేతుల్లో చిక్కుకుపోయి పట్టాలు తప్పుతున్నాయి. ఈ యాప్‌లు కేవలం వ్యక్తిగత ప్రమాదం కాదు, అవి సామాజిక, ఆర్థిక ముప్పు, కుటుంబాలను విచ్ఛిన్నం చేస్తాయి. ఇక ఆలస్యం కాకముందే, అవి కలిగించే నష్టాన్ని గుర్తించండి"- వీసీ సజ్జనార్



విజయ సారథి


# పెరిగిన హలీం ధరలు



హైదరాబాద్, మార్చి 17,రంజాన్ మాసం వచ్చిందంటే చాలు.. హైదరాబాద్ లో ఎక్కడ చూసినా హలీం ఘుమఘుమలు ఆహా అనిపిస్తాయి. గల్లీ నుంచి మొదలు కొని పేరు మోసిన రెస్టారెంట్ల వరకు హలీం అమ్మకాలు జోరుగా కొనసాగిస్తాయి. హలీం పేరుకు ముస్లీం సంప్రదాయ వంటకం అయినప్పటికీ, హిందువులు, ముస్లీంలు, క్రిస్టియన్లు అనే తారతమ్యం లేకుండా అందరూ లొట్టేలేసుకుంటూ తినేస్తారు. హైదరాబాద్ బిర్యానీ ప్రపంచ వ్యాప్తంగా ఎలా పాపులర్ అయ్యిందో, అలాగే హైదరాబాద్ హలీం టేస్ట్ ఖండాంతరాలకు విస్తరించింది. రంజాన్ సందర్భంగా ఇక్కడి నుంచి ఇతర దేశాలకు హలీం ఎగుమతి అవుతుంది. ప్రతి సంవత్సరం హలీంతో కోట్లాది రూపాయల వ్యాపారం జరుగుతుంది.గత ఏడాదితో పోల్చితే ఈ సారి హలీం ధరలు బాగా పెరిగాయి. చిన్న రెస్టారెంట్ల నుంచి పేరు మోసిన రెస్టారెంట్ల వరకు ధరలను పెంచాయి. కొన్ని రెస్టారెంట్లలో హలీం ధర రూ. 280గా ఉంటే.. మరికొన్ని రెస్టారెంట్లలో రూ. 340గా ఉంది. ఒక్కో రెస్టారెంట్ లో ధర ఒక్కోలా ఉంది. ముడిపదార్థాల ధరలు పెరగడం.. ముఖ్యంగా మటన్, మసాలా దినుసుల రేట్లు గతంతో పోల్చితే ఈసారి మరింత పెరిగినట్లు రెస్టారెంట్ల యజమానులు చెప్తున్నారు. ఈ నేపథ్యంలోనే హలీం రేట్లు పెంచినట్లు వెల్లడించారు. గత ఏడాదితో పోల్చితే ఈ ఏడాదికి మసాలా దినుసుల రేట్లు 25 శాతం వరకు పెరిగాయంటున్నారు. మటన్ రేట్లు కూడా గత ఏడాది కంటే ఈసారి ఎక్కువ కావడంతోనే హలీం రేట్లు పెంచక తప్పలేదంటున్నారు రెస్టారెంట్ యజమానులు.ఇక రంజాన్ మాసంలో హలీంకు ఓ రేంజ్ లో డిమాండ్ ఉంటుంది. అన్ని ఆన్ లైన్ ఫుడ్ డెలివరీ యాప్స్.. ముఖ్యంగా జొమాటో, స్విగ్గీ, ఉబర్ ఈట్స్ లో పెద్ద మొత్తంలో ఆర్డర్లు లభిస్తున్నాయి. అయినప్పటికీ హలీంకు ఆఫ్ లైన్ లోనే భారీగా డిమాండ్ ఉంటుంది. సాయంత్రం అయితే చాలు, రెస్టారెంట్ల ముందు హలీం ప్రియులు క్యూలు కడుతున్నారు. ఈ ఏడాది బర్డ్ ఫ్లూ భయం నేపథ్యంలో చాలా వరకు చికెన్ హరీస్ అమ్మకాలు తగ్గిపోయాయి. మటన్ హలీం తినేందుకే జనాలు ఎక్కువగా ఆసక్తి చూపిస్తున్నారు.రంజాన్ హలీం తయారీ, విక్రయాల్లో హైదరాబాద్ పాత బస్తీకి ప్రత్యేక గుర్తింపు ఉంది. సిటీలోని పలు ప్రాంతాల్లో ఉండే ప్రజలు రంజాన్ మాసంలో పాత బస్తీకి వచ్చి మరీ హలీం తిని వెళ్తారు. ముఖ్యంగా పిస్తా హౌజ్, షాదాబ్ హోటల్, నయాగ్రా హోటల్, శాలిబండలోని షాగౌస్, బార్కాస్ సహా పలు రెస్టారెంట్లలో హలీం విక్రయాలు పెద్దమొత్తంలో కొనసాగుతున్నాయి. గత ఏడాదితో పోల్చితే ఈ ఏడాది హలీం బిజినెస్ మరింత పెరిగే అవకాశం ఉన్నట్లు అంచనా.


# సంకష్టహర చతుర్థి పూజలందుకున్న మహాగణపతి

**-అధిక సంఖ్యలో దర్శించుకున్న భక్తులు**

మంథని,మార్చి 17, (న్యూస్ పల్స్) సంకష్టహర చతుర్థి పర్వదినాన్ని పురస్కరించుకుని శ్రీ మహాగణపతి దేవాలయం సోమవారం భక్తులతో కిటకిటలాడింది. మంథని పట్టణంలోని తమ్మిచెరువు కట్ట వీధిలో గల శ్రీ మహాగణపతి దేవాలయం ఎంతో విశిష్టత సంతరించుకుంది. ప్రతి నెలలో పౌర్ణమి తర్వాత సంకటహర చతుర్థి వస్తుంది. సంకష్ట చతుర్థి నాడు వ్రతం ఆచరించడం వల్ల జాతకంలో కుజ దోష సమస్యలు తొలగిపోతాయి. అంతేకాకుండా చేసే పనులలో సంకటాలు తొలగి విజయాలు చేకూరుతాయని శాస్త్రవచనం. ఈరోజు సంకష్టి ఉపవాసాలు ఉండేవారు మహా గణపతికి ప్రత్యేక పూజలు అభిషేకాలు చేస్తూ ఉంటారు. అలాగే ప్రతినిత్యం ఎందరో భక్తులు ఆలయంలో గణపతిని దర్శించుకొని వెళుతుంటారు. ప్రతి మంగళవారం భక్తులు విగ్నేశ్వరుని పూజిస్తుంటారు. ముఖ్యంగా సంకటహర చతుర్థి రోజున మంథని పట్టణ ప్రజలే కాకుండాచుట్టుపక్కల గ్రామాల నుండి సైతం అధిక సంఖ్యలో భక్తులు వచ్చి స్వామివారిని దర్శించుకుంటారు. సంకటహర చతుర్థి దీక్ష పట్టిన భక్తులు రాత్రి చంద్రోదయం అనంతరం మాత్రమే ఉపవాస దీక్షను విరమిస్తారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు పల్లి రాము ఆలయానికి వచ్చిన భక్తులకు సంకల్పాలు, అర్చనలు, అభిషేకాలు చేయించారు. ఆలయం లోని స్వామి వారిని అలంకరిస్తూ భక్తుల సౌకర్యార్థం అర్చకులు పల్లి సంజీవ్, పల్లి రాము సోదరులు అన్ని ఏర్పాట్లు చేశారు.

# ఉస్మానియా యూనివర్సిటీకి సురవరం పేరు పెట్టండి : బీజేపీ ఎమ్మెల్యేలు

హైదరాబాద్ : నాంపల్లిలోని పొట్టి శ్రీరాములు యూనివర్సిటీ పేరు మార్పును బీజేపీ సభ్యులు వ్యతిరేకించారు. కావాలంటే ఉస్మానియా యూనివర్సిటీకి సురవరం పేరు పెట్టుకోవాలి అని అధికార కాంగ్రెస్ పక్షానికి సూచించారు. పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీ పేరును ప్రముఖ కవి, ఉద్యమకారుడు సురవరం ప్రతాప్ రెడ్డిగా మారుస్తూ అసెంబ్లీలో మంత్రి



దామోదర రాజనర్సింహ బిల్లు ప్రవేశ పెట్టారు.ఈ సందర్భంగా బీజేపీ ఎమ్మెల్యేలు ఏలేటి మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. ఉస్మానియా యూనివర్సిటీకి పేరు మార్చి సురవరం ప్రతాప్ రెడ్డి పేరు పెట్టుకోండి.. కానీ పొట్టి శ్రీరాములు యూనివర్సిటీకి పేరు మార్చకండి అని సూచించారు.అనంతరం బీజేపీ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ మాట్లాడుతూ.. పొట్టి శ్రీరాములు వర్సిటీ పేరు మార్పు అవివేకమైన చర్య. పొట్టి శ్రీరాములు ఒక ప్రాంతానికి పరిమితమైన నేత కాదు. దళితుల కోసం పోరాటం చేసిన వ్యక్తి పొట్టి శ్రీరాములు. ఉస్మానియా యూనివర్సిటీకి సురవరం పేరు పెట్టాలి.

# లోకల్ బాడీ ఎన్నికల కోసం కమలం ప్లాన్

హైదరాబాద్, మార్చి 17,)భారతీయ జనతా పార్టీ స్థానిక సంస్థ ఎన్నికలపై ఫోకస్ పెట్టింది. త్వరలో జరిగే ఈ ఎన్నికలకు ఇప్పటి నుంచే సన్నద్ధం కానుంది. మొన్న జరిగిన రెండు ఎమ్మెల్సీ స్థానాల్లో బీజేపీ విజయం సాధించడంతో రెట్టింపు ఉత్సహాంతో ముందుకు సాగుతుంది. స్థానిక సంస్థల ఎన్నికల్లో పట్టు సాధిస్తే వచ్చే సాధారణ ఎన్నికల వరకు పార్టీ మరింత బలోపేతమవుతుందని అధిష్టానం భావిస్తుంది. పట్టు ఉన్న ప్రాంతాల్లో మరింత ఫోకస్ పెట్టి భారీ విజయాలు సాధించాలని ప్లాన్ చేస్తుంది. అందులో భాగంగానే ఇప్పటి నుంచే వివిధ సమావేశాలతో పార్టీ నేతలు బిజీ బిజీ అవుతున్నారు.ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఇప్పటికే బీజేపీ బలంగా ఉంది. ఇక్కడ ప్రతి ఎన్నికల్లో.. ఓటింగ్ శాతాన్ని గణనీయంగా పెంచుకుంటు వస్తుంది.. అసెంబ్లీ ఎన్నికల్లో ఈ ఉమ్మడి జిల్లాలో ఒక్క సీటు గెలవకున్నా.. ఓటింగ్ శాతం భారీగా పెరిగింది. అయితే ఎమ్మెల్సీ ఎన్నికల్లో.. ఇటు టీచర్స్ తో పాటు పట్టభద్రుల ఎన్నికల్లో భారీ విజయం సాధించింది. ఉత్తర తెలంగాణపై ప్రభావం ఉండే ఈ ఎన్నికల్లో




బీజేపీ గెలవడంతో.. పార్టీ శ్రేణుల్లో మరింత జోష్ నింపింది. ఇదే ఉత్సాహాంతో.. వచ్చే స్థానిక సంస్థ ఎన్నికల్లో విజయం సాధించాలని.. అధిష్టానం ప్లాన్ చేస్తుంది. రిజర్వేషన్ తో సంబంధం లేకుండా.. ప్రతిచోట పార్టీని బలోపేతం చేసి.. విజయం సాధించే విధంగా క్యాడర్ ను సమాయత్తం చేస్తుంది. అందులో భాగంగానే.. ప్రతి మండలాల వారీగా సమావేశాలు నిర్వహిస్తుంది.అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసిన నేతలకు.. బాధ్యతలు అప్పగిస్తున్నారు. అయితే.. అవసరం ఉన్న చోట? చేరికలను ప్రోత్సహించాలని నేతలు చెబుతున్నారు. ఇప్పటికే.. గ్రామ స్థాయిలో.. పార్టీ బలహీనంగా ఉంది. ఆలాంటి ప్రాంతాల్లో.. ఇతర పార్టీలకు చెందిన నేతలను చెర్పించుకునే విధంగా ప్లాన్ చేస్తున్నారు. అన్ని స్థానాల్లో పోటీ చేయాలని నిర్ణయం తీసుకున్నారు. పట్టు ఉన్న ప్రాంతాల్లో మరింత పట్టు సాధించాలని వ్యూహాన్ని రూపొందిస్తున్నారు. అదే విధంగా స్థానిక సమస్యలను ఫోకస్ పెట్టి.. ఉద్యమాలు నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నారు.. కేంద్ర మంత్రి బండి సంజయ్ తరుచూ సమావేశాలు నిర్వహిస్తున్నారు. మెజారిటీ స్థానాల్లో విజయం సాధించడమే లక్ష్యంతో ముందుకు సాగాలని పార్టీ శ్రేణులకు పిలుపునిస్తున్నారు.ఇప్పటి నుంచే బీజేపీ కీలక నేతలు బూత్ వారీగా సమావేశాలు నిర్వహిస్తున్నారు. ప్రతి బూతులో 51 శాతం ఓట్లు వచ్చే విధంగా ప్లాన్ చేస్తున్నారు. ఎన్నికల గురించి ఆలోచించకుండా.. రేపే ఎన్నికలు ఉన్నట్లు పని చేయాలని క్యాడర్ కి నేతలు పిలుపునిస్తున్నారు.. అదే విధంగా అంతర్గత సమావేశాలు నిర్వహిస్తున్నారు. ముఖ్యమైన నేత వారంలో ఒక్కసారి.. కార్యకర్తల సమావేశంలో పాల్గొనాలి. ముఖ్యంగా గ్రామ స్థాయిలో ఎక్కువ పర్యటనలు ఉండే విధంగా ప్లాన్ చేశారు. ముందుగా.. సర్పంచ్ ఎన్నికలు జరిగే అవకాశం ఉండటంతో.. గ్రామాల్లో బలమైన నేతలను గుర్తించే పనిలో ఉన్నారు. పార్టీ సింబల్ లేనప్పటికీ.. పార్టీ సానుభూతిపరులు అధికంగా గెలిచేందుకు పని చేయాలని కోరుతున్నారు. మొత్తానికి.. బీజేపీ స్థానిక సంస్థల ఎన్నికల కోసం అన్ని సిద్ధం చేసుకొని.. ప్రజా క్షేత్రంలోకి దిగేందుకు సై అంటుంది.

# పేదలకు వరం ముఖ్యమంత్రి సహాయ నిధి

**అర్హులైన పేద వారందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు**

**దళారులను నమ్మి లబ్ధిదారులు మోసపోవద్దు**

**ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

పెగడపల్లి (ధర్మపురి) :ధవాఖానాలలో చికిత్సలు చేయించుకున్న పేద వారికి ముఖ్యమంత్రి సహాయనిధి ఒక వరం లాంటిదని, ప్రభుత్వ పరంగా పేద ప్రజలను ఆదుకుని ఆర్థికంగా చేయూతను ఇచ్చేందుకే ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేస్తున్నామని, అర్హులైన పేదవారందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తున్నామని ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు. జగిత్యాల జిల్లా పెగడపల్లి మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొని 28 లక్షల 88 వేల 5 వందల రూపాయల విలువ గల 88 సిఎంఆర్ఎఫ్ చెక్కులను అర్హులైన 88 మంది లబ్ధిదారులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ..గత ప్రభుత్వ పాలకులు రాష్ట్ర ఖజానాను ఖాళీ చేసి అప్పుల రాష్ట్రంగా మాకు అప్పగించడం జరిగిందని, ఉన్న అప్పులను కాంగ్రెస్ ప్రభుత్వం తీరుస్తూ సంక్షేమ పథకాలను అమలు చేయడం జరుగుతుందని, వ్యవసాయ భూమిని సాగు చేసుకున్న రైతుకు భరోసా ఇచ్చే విధంగా రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం ద్వారా ఆర్థిక సహాయాన్ని అందించడం జరుగుతుందని, రైతులకు ఇప్పటికే 2 లక్షల రూపాయల వరకు రుణాలను మాఫీ చేయడం జరిగిందని, ఏదైనా సాంకేతిక సమస్య వల్ల రుణమాఫీ కాని వారి రుణాలను మాఫీ చేస్తామని, గ్రామాలలో గ్రామ సభలు నిర్వహించి అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తామని, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని కల్పించామని, మహిళలు ఆర్థికంగా ఎదగాలనే ఉద్దేశంతో మహిళా సంఘాల ద్వారా అద్దె బస్సులను ఆర్టీసీలోకి తీసుకుంటున్నామని, నిరుద్యోగులకు ఉద్యోగాలను కల్పిస్తున్నామని, గృహ వినియోగదారులకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తును, 500 రూపాయలకే సిలిండర్ ను అందిస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కే దక్కుతుందని ఈ సందర్భంగా తెలిపారు. ధర్మపురి ఎమ్మెల్యేగా నన్ను గెలిపించి, ఐదు సంవత్సరాల పాటు ప్రజలకు సేవ చేసే అవకాశం కల్పించిన ధర్మపురి నియోజకవర్గ ప్రజలకు రుణపడి ఉంటానని, ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధిదారుల ఎంపికలో దళారులను నమ్మి మోసపోవద్దని, ప్రజాసేవకై నిత్యం ధర్మపురి లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఉంటున్నానని, సమస్యలు ఉన్నవారు నేరుగా నన్ను కలవవచ్చని, ఫోన్ కాల్ ద్వారా, ఎస్ఎంఎస్ ద్వారా సమస్యలను తెలియజేస్తే వెంటనే సమస్యలను పరిష్కరిస్తానని ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే లక్ష్మణ్ కుమార్ తెలిపారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ రవీందర్, ఎంపీడీఓ శ్రీనివాస్ రెడ్డి, ఆర్ఐ శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు ఒరుగల శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బుర్ర రాములు గౌడ్, ఉపాధ్యక్షులు సంధి మల్లారెడ్డి, ప్రధాన కార్యదర్శి చాట్ల భాస్కర్, మండల నాయకులు కడారి తిరుపతి, అమిరిశెట్టి మల్లారెడ్డి, ఎడ్ల శ్యాంసుందర్ రెడ్డి, చెట్ల కిషన్, తడగొండ తిరుపతి, ధనాల సురేష్, లచ్చగౌడ్, సుధీర్, పవన్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, రాంరెడ్డి, సత్తిరెడ్డి, ప్రవీణ్, ప్రశాంత్, పెద్ద సత్యం, మల్లేశం, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# డంపింగ్ యార్డ్‌గా హిందూ స్మశాన వాటిక.. చెత్తలో కూర్చొని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి నిరసన

మల్కాజిగిరి, మార్చి 17 : హిందూ స్మశాన వాటికను చెత్త డంపింగ్ యార్డ్‌గా మార్చడంతో ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. జీహెచ్ఎంసీ ఇవాళ బొల్లారంలోని హిందూ స్మశాన వాటికను చెత్త డంపింగ్ యార్డ్‌గా మార్చడానికి నిరసనగా.. ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి రెండవ రోజు చెత్తలో కూర్చొని నిరసన కొనసాగించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ.. స్మశానవాటికలోని అక్రమ డంపింగ్ యార్డును తొలగించి, అక్రమ నిర్మాణాలను నిలిపివేయాలని అన్నారు. స్టాప్ ఇల్లీగల్ డంపింగ్ ఇన్ హిందూ గ్రేవ్ యార్డ్ అనే నినాదంతో దాదాపు నలభై కాలనీల ప్రజలతో కలిసి ధర్నా నిర్వహిస్తున్నామని అన్నారు. హిందూ సాంప్రదాయాలను మనోభావాలను లెక్క చేయకుండా అధికారులు ఇష్టానుసారం వ్యవహించడం సమంజసం కాదని అన్నారు.డంపింగ్ యార్డ్‌లో కుప్పలు కుప్పలుగా పేరుకుపోయిన భయంకరమైన చెత్త వల్ల ప్రజాజీవనం కాలుష్యభరితమై, చిన్న పిల్లలు, వృద్ధుల ఆరోగ్యాలు ప్రశ్నార్థకంగా



మారాయని.. భూగర్భ జలాలు, పర్యావరణం పూర్తిగా కాలుష్య భరితంగా మారిందన్నారు. అధికారులు కార్పొరేట్ సంస్థలకు తొత్తులుగా పనిచేయడం మానుకోవాలని అన్నారు.సమస్య పరిష్కారం అయ్యేంత వరకు ప్రతీ రోజూ ధర్నా నిర్వహిస్తామని, అవసరమైతే అల్వాల్ బల్దియా కార్యాలయాన్ని ముట్టడిస్తామని అన్నారు. ముఖ్యమంత్రి దృష్టికి సమస్యను తీసుకెళ్లి అవినీతి అధికారులపై చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి , రమేష్, పరమేష్, అనిల్ కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# ఇది గాంధీ భవన్ కాదు..అసెంబ్లీ

**కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తిన అక్బరుద్దీన్ ఓవైసీ**



హైదరాబాద్ మార్చి 17, ఇది గాంధీ భవన్ కాదు.. అసెంబ్లీ అనే విషయాన్ని గుర్తు పెట్టుకోవాలని ఎంఐఎం ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఓవైసీ కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. సభ నిర్వహణపై ఓవైసీ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతిపక్షాలకు మాట్లాడేందుకు అవకాశం ఇవ్వకుండా.. అధికార పక్షానికే ఎక్కువ సమయం కేటాయించడాన్ని ఓవైసీ తప్పుబట్టారు.అసెంబ్లీలో ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఓవైసీ మాట్లాడుతూ.. సభలో మాట్లాడుదామంటే మైక్ ఇవ్వరు. అధికార పక్షం ఇలా చేయడం మంచిది కాదు. శాసనసభను నడపడంలో ఈ ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది. సభ్యులు అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇవ్వడం లేదు. ప్రశ్నలు కూడా మార్చుతున్నారు. ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ తీరును నిరసిస్తూ ఈ సభ నుంచి వాకౌట్ చేస్తున్నాం. అసెంబ్లీని అసెంబ్లీలా నడపండి.. గాంధీ భవన్‌లా కాదు అని ఎమ్మెల్యే ఓవైసీ సూచించారు.

# గోడలు దూకడం బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ కు అలవాటు

**మంత్రి కొండా సురేఖ ధ్వజమ్**



హైదరాబాద్ మార్చి 17 గోడలు దూకడం బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ కు అలవాటని, ఆ అలవాట్లే అందరికీ ఉంటాయనుకుంటున్నారని మంత్రి కొండా సురేఖ విమర్శించారు. ఆమె మీడియాతో మాట్లాడుతూ.. కెటిఆర్ చేసిన వ్యాఖ్యలకు కౌంటర్ ఇచ్చారు. ట్యాపింగ్, స్టింగ్ ఆపరేషన్లు చేయడం మీకు అలవాటే కదా అని అన్నారు. సిఎం రేవంత్ రెడ్డి పై స్టింగ్ ఆపరేషన్ చేశారా? అని ప్రశ్నించారు. కెబినెట్ విస్తరణ ఇప్పట్లో ఉంటుందనుకోవడం లేదని చెప్పారు. తిరుపతిలో తెలంగాణ మంత్రుల లెటర్లు అనుమతించాలని?త్వరలో ఎపి సిఎం చంద్రబాబు నాయుడును కలిసి కోరతానని తెలిపారు.బిజెపి సభ్యులు వివాదాలు సృష్టించాలని చూస్తున్నారని వెల్లడించారు. తెలంగాణను వ్యతిరేకించిన వ్యక్తి పొట్టి శ్రీరాములు అని, కేంద్ర సంస్థలకు పొట్టి శ్రీరాములు పేరు పెట్టుకుంటే మాకు అభ్యంతరం లేదని తెలియజేశారు. దేవదాయ శాఖ పరిధిలోని భూములను రక్షిస్తామని, అన్యాక్రాంతం కాకుండా మహిళలకు లీజ్ కు ఇస్తామని పేర్కొన్నారు. అన్ని దేవాలయాలను ఒకే గొడుగు కిందకు తెస్తామని, ప్రతి ఆలయ ఖర్చులు థర్డ్ పార్టీతో ఆడిట్ చేపిస్తామని కొండా సురేఖ స్పష్టం చేశారు.

# 'కాంగ్రెస్ హామీలను అమలు చేయాలి.. ఆశావర్కర్ల డిమాండ్లను పరిష్కరించాలి'

ఝరాసంగం, మార్చి 17: కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ తెలగాణ ఆశావర్కర్ల యూనియన్ ఆధ్వర్యంలో ఇవాళ స్థానిక తహసీల్దార్ తిరుమల రావుకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వినతి పత్రంలో పేర్కొన్న అంశాలు ఇలా ఉన్నాయి. ఆరోగ్య శాఖ కమిషనర్ ఆఫీస్ ముందు జరిగిన ఆశా వర్కర్ల ధర్నా, చర్చల సందర్భంగా కమిషనర్ స్పందిస్తూ.. రూ.50 లక్షల ఇన్సూరెన్స్ ఇస్తామని, రిజిస్టర్స్, రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇస్తామని నిర్దిష్టమైన హామీలు ఇచ్చారు.ఇప్పటివరకు హామీలను అమలు చేయకపోవడం సరికాదంటూ ఆశావర్కర్లు ఆవేదన వ్యక్తం చేశారు. పని భారం తగ్గించే విధంగా జాబ్ చార్జ్ ఉత్తర్వులను ఇవ్వాలని కోరారు. జీతాలు చెల్లించడంలో ఆలస్యం చేయకుండా ప్రతి నెల రెండో తారీఖునే జీతాలు అందజేయాలని డిమాండ్ చేశారు. ఇవే కాకుండా ఆశా వర్కర్ల ఇతర న్యాయమైన డిమాండ్లను నెరవేర్చే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కోరారు.ప్రస్తుతం కొనసాగుతున్న అసెంబ్లీ సమావేశాల్లో తమ న్యాయమైన డిమాండ్లను నెరవేర్చేలా తీర్మానాలు చేయాలని డిమాండ్ చేస్తూ.. ఆశావర్కర్లకు నెలకు రూ.18 వేలు జీతం, ఉద్యోగ భద్రత, యాక్సిడెంట్, సహజ మరణానికి ఎక్స్‌గ్రేషియా, హెల్త్ కార్డు, కొత్త ఆశల నియామకం, అర్హత కలిగిన ఆశలకు ప్రమోషన్, ప్రభుత్వ పథకాల వర్తింపు, పెండింగ్ ఇన్సెంటివ్స్‌పై డిమాండ్లను, సమస్యలను పరిష్కరించాలన్నారు.



# వైసీపీ ద్వారాలు తెరిచే ఉన్నాయ్...

విజయవాడ, మార్చి 17,వైసీపీ అధినేత జగన్ పార్టీ కార్యాలయం గేట్లు ఓపెన్ చేస్తున్నారు. గతంలో పార్టీని వీడిన నేతలను ఒక్కొక్కరుగా చేరిపోయేందుకు సిద్ధమవుతున్నారు. పార్టీని వీడి వెళ్లిన వారిని తిరిగి చేర్చుకునేందుకు కూడా జగన్ సిద్ధమయినట్లు తెలిసింది. ఈ మేరకు సంకేతాలను పంపారు. గత ఎన్నికలకు ముందు, తర్వాత వివిధ కారణాలతో పార్టీని వీడి అనేక మంది సీనియర్ నేతలు పార్టీని వీడి వెళ్లారు. సామాజికవర్గంగానే మాత్రమే కాకుండా ఆర్థికంగా బలమైన నేతలు కూడా పార్టీని వీడివెళ్లారు. అయితే ఇతర పార్టీలకు వెళ్లిన నేతలు అక్కడ ఆనందంగా లేరు. అక్కడ వారికి ప్రాధాన్యత దక్కడం లేదు. మరొక వైపు వైసీపీకి అంతో ఇంతో మళ్లీ గ్రాఫ్ పెరుగుతుందని భావించి తిరిగి వచ్చేందుకు సిద్ధమవుతున్నారని ప్రచారం జరగుతుంది.. గత ఎన్నికల సందర్భంగా సీట్లు దక్కని వాళ్లు, జగన్ పోకడలను నచ్చని వాళ్లు పార్టీని వదిలి వెళ్లిపోయారు. కూటమి ఏర్పాటుతో తమ ఓటమి ఖాయమయిందని నమ్మిన నేతలు భవిష్యత్ లో కూడా ఇదే పరిస్థితి ఉంటుందని భావించి తమ దారి తాము వెతుక్కున్నారు. జగన్ కూడా వెళ్లిపోయిన నేతలను ఎవరినీ ఆపలేదు. అలాగని రమ్మని పిలవడం లేదు. వారంతట వారు వస్తే మాత్రం తిరిగి పార్టీలో చేర్చుకుంటామని మాత్రం జగన్ సన్నిహితుల వద్ద వ్యాఖ్యానించినట్లు తెలిసింది. నిన్న పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఎవరైనా వస్తానంటే తాను కాదంటానా? అని నవ్వుతూ ఆయన అనడంతో పార్టీని వీడిన నేతలను తిరిగి చేర్చుకుంటారన్న నమ్మకం నేతల్లో పెరిగింది.. ఆళ్ల రామకృష్ణారెడ్డి పార్టీని వీడి వెళ్లి వచ్చినా ఆయనను కూడా తిరిగి పార్టీలో చేర్చుకోవడాన్ని కొందరు గుర్తు చేస్తున్నారు. తాజాగా ఇప్పటికే రాయదుర్గం మాజీ ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డిని పార్టీలోకి చేర్చుకునేందుకు జగన్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు చెబుతున్నారు. గత ఎన్నికల్లో టిక్కెట్ దక్కకపోవడంతో కాపు రామచంద్రారెడ్డి వైసీపీని వీడి కాంగ్రెస్ లో చేరిపోయారు. తిరిగి ఆయన వస్తానని కబురు పంపడంతో జగన్ అందుకు అంగీకరించారంటున్నారు. ఒక ఫైన్ మార్నింగ్ కాపుకు వైసీపీ కండువా కప్పేందుకు సిద్ధమవుతున్నారు. కాపు రామచంద్రారెడ్డితో పాటు మరికొందరు నేతలు కూడా రాయలసీమ ప్రాంతం నుంచి వచ్చేందుకు సిద్ధమవుతున్నారని తెలిసింది తూ.గో నేత ఒకరిని... అంటే కూటమి పార్టీకి చెందిన నేతలు ఎవరూ రారు. ఒకవేళ వచ్చినా ఎన్నికలకు ముందు మాత్రమే వస్తారు. తూర్పుగోదావరి జిల్లాలో అసంతృప్తిగా ఉన్న ఒక నేతను పార్టీలో చేర్చుకోవడానికి కూడా జగన్ దూతలను పంపినట్లు తెలిసింది. గత ఎన్నికలలో ఆయనకు టిక్కెట్ రాకపోవడంతో పాటు అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా తగిన ప్రాధాన్యత దక్కకపోవడంతో అసంతృప్తిగా ఉన్నారని గ్రహించి దూతలను పంపారని సమాచారం. దీంతో పాటు ఇతర పార్టీల నేతలను కూడా పార్టీలోకి తీసుకుంటారని చెబుతున్నారు. కాంగ్రెస్ నుంచి కూడా అనేక మంది నేతలు వచ్చేందుకు సిద్ధమవుతున్నారని చెబుతున్నారు. మొత్తం మీద ఫ్యాన్ పార్టీకి త్వరలో చేరికలు ఉంటాయన్న ప్రచారం జోరుగా సాగుతుంది.

# జగన్ తీరుపై నాయకులు అసంతృప్తి

నెల్లూరు, మార్చి 17, జగన్‌ను ఒకప్పుడు వైసీపీ నేతలు ఎంతో అభిమానించేవారు. జగన్ మాటకు కనీసం ఎదురు చెప్పేవారు కారు. కానీ ప్రస్తుతం పరిస్థితి మారిపోయింది. అధినేత తీరుపై నాయకులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. రాజకీయ లబ్ధి చేకూరే విషయాల్లోనూ జగన్ నిర్లక్ష్యంగా ఉంటున్నారని.. ఇలాగైతే కష్టమే అని అంటున్నారువైసీపీ చీఫ్ జగన్ రాజకీయ వ్యూహాలు పక్కాగా ఉంటాయని.. ప్రత్యర్థులు పసిగట్టలేరని 2024 ఎన్నికలకు ముందు ఆ పార్టీ నేతలు ధీమాగా ఉండేవారు. కానీ.. 2024 అసెంబ్లీ ఎన్నికల్లో ఘోర పరాజయం తర్వాత.. ఆ నమ్మకం పోయింది. దీంతో చాలామంది నేతలు తమదారి చూసుకున్నారు. ఇతర పార్టీల్లోకి వలస వెళ్లారు. అయినా జగన్ తీరులో మార్పు లేదని.. సొంత పార్టీ నేతలే చెబుతున్నారుఎల్లప్పుడూ జగన్ వెన్నంటే ఉండే నాయకులు వెళ్లిపోయినా.. జగన్ పెద్దగా పట్టించుకోలేదు. కనీసం వద్దని చెప్పినట్టు కూడా వార్తలు రాలేదు. పైగా వారిపై సోషల్ మీడియాలో దాడి పెరిగింది. దీనిపైనా వైసీపీలో చర్చ జరుగుతోంది. ఎన్నికల్లో ఓడిపోవడం, లీడర్లు వెళ్లిపోవడం సంగతి ఎలా ఉన్నా.. రాజకీయంగా లబ్ధి చేకూరే విషయాల్లోనూ జగన్ తీరు మారడం లేదని ఆ పార్టీ సీనియర్ నేత ఒకరు చెప్పారు.ఇటీవల అసెంబ్లీ సమావేశాలు జరిగాయి. ప్రతిపక్ష నేత హోదా కోసం చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. దీంతో అసెంబ్లీకి వెళ్లకుండా మీడియా ద్వారా ప్రశ్నిస్తానని జగన్ స్పష్టం చేశారు. అయితే.. ఇది సరికాదని కొందరు నేతలు జగన్‌కు చెప్పే ప్రయత్నం చేసినట్టు తెలిసింది. ప్రజల తీర్పును గౌరవించి.. అసెంబ్లీకి వెళ్లి ప్రభుత్వాన్ని నిలదీయాలని, గత ప్రభుత్వంపై జరిగే దాడిని ఎదుర్కొవాలని నేతలు చెప్పినట్టు సమాచారం. అయినా జగన్ పెద్దగా పట్టించుకోలేదని తెలిసింది.గతంలో చంద్రబాబు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు వైసీపీ మంత్రులు, ఎమ్మెల్యేల దాడి తీవ్రంగా ఉండేది. అయినా చంద్రబాబు సభకు వచ్చి తన బాధ్యతను నిర్వర్తించారు. హద్దులు దాటి ప్రవర్తించిన కారణంగా శపథం చేసి బయటకొచ్చారు. మళ్లీ సీఎంగానే అసెంబ్లీలో అడుగుపెట్టారు. చంద్రబాబును ఆ స్థాయిలో కించపరిచారు కాబట్టే.. ప్రజల్లో ఆయనపై సానుభూతి పెరిగింది. కానీ.. జగన్ ఆ అవకాశాన్ని వదులుకున్నారు' అని కృష్ణా జిల్లాకు చెందిన వైసీపీ సీనియర్ నేత 'హిందుస్తాన్ టైమ్స్ తెలుగు'తో మాట్లాడుతూ చెప్పారు.ప్రస్తుతం జగన్ కేసీఆర్‌తో పోల్చుకుంటున్నారు. ఆయన కూడా అసెంబ్లీకి వెళ్లడం లేదు అని. కానీ.. తెలంగాణలో కేసీఆర్ పరిస్థితి వేరు. ఇక్కడ జగన్ పరిస్థితి వేరు. తెలంగాణలో కేసీఆర్‌పై ఈగ కూడా వాలకుండా.. హరీష్ రావు, కేటీఆర్ చూసుకుంటారు. ప్రభుత్వంపై అలుపెరుగని పోరాటం చేస్తున్నారు. ఇక్కడ జగన్‌కు ఆ పరిస్థితి లేదు. ప్రభుత్వం దాడిని ఒక్క జగన్ మాత్రమే ఎదుర్కొవాలి. కేసీఆర్ లాంటి సైన్యం జగన్‌కు లేదు' అని ఏలూరు జిల్లాకు చెందిన వైసీపీ మాజీ ఎమ్మెల్యే చెప్పారు.'ప్రభుత్వం నుంచి ఎదురయ్యే అవమానాలు భరించినప్పుడే ప్రజల్లో సానుభూతి పెరుగుతుంది. జగన్ కేవలం సంక్షేమ పథకాలనే నమ్ముకున్నారు. అవతలి నుంచి వచ్చే దాడిని సరైన పద్ధతిలో ఎదుర్కోలేదు. అవాస్తవాలు ప్రచారం చేసినా.. జగన్ సరిగా తిప్పికొట్టలేదు. ఫలితంగానే ఎన్నికల్లో 11 సీట్లకు పరిమితం అయ్యాం. ప్రస్తుతం ప్రభుత్వంపై అంత వ్యతిరేకత లేదు. భవిష్యత్తులో చెప్పలేం. కానీ.. కొన్ని లోపాలు ఉన్నాయి. అని ప్రకాశం జిల్లాకు చెందిన వైసీపీ సీనియర్ నేత చెప్పారు'ఇప్పుడు ప్రభుత్వ వైఫల్యాలపై పోరాటాలు చేసే అవకా శాలు తక్కువ. కానీ ఇటీవల ప్రవేశపెట్టిన బడ్జెట్ జగన్‌కు మంచి ఆయుధం. బడ్జెట్‌పై మీడియాలో మాట్లాడటం కంటే.. అసెంబ్లీలో మాట్లాడటమే మంచిది. సభ లోపల అవకాశం లేకపోతే.. మీడియా పాయింట్ దగ్గర అయినా మాట్లాడొచ్చు. కానీ ఆయన ఆ పని చేయలేదు. సంక్రాంతి నుంచే ప్రజల్లోకి వస్తానన్నారు. ఇప్పటికీ రాలేదు. అటు మున్సిపాలిటీల్లో టీడీపీ ఆధిపత్యం పెరుగుతోంది. మా పార్టీ కేడర్‌లో నమ్మకం సన్నగిల్లుతోంది. కేవలం జగన్‌పై అభిమానం ఉన్నవారే పార్టీలో ఉన్నారు. ఇకనైనా వారిని కాపాడుకోవాల్సిన బాధ్యత జగన్‌పై ఉంది' అని గుంటూరు జిల్లాకు చెందిన మాజీ ఎంపీ చెప్పారు.

# యనమల రామకృష్ణుడి శకం ముగిసినట్టేనా

కాకినాడ, మార్చి 17, తెలుగుదేశం పార్టీలో అత్యంత సీనియర్ నాయకుల్లో ఒకరు యనమల రామకృష్ణుడు.. తెలుగుదేశం ఆవిర్భావం నాటి నుంచి చట్టసభల్లో ఏదో ఒక పదవిలో కొనసాగుతూ వచ్చిన యనమలకు ప్రస్తుతం ఎమ్మెల్సీ పదవీకాలం ముగియడంతో ఏ పోస్టు లేకుండా పోయింది.. చంద్రబాబుకు అత్యంత సన్నిహితుడిగా పేరున్న ఆయనకు ఈ సారి ఎమ్మెల్సీ పదవి రెన్యువల్ చేయలేదు.. దాంతో రాజకీయాల్లో యనమల రామకృష్ణుడి శకం ముగిసిందా అన్న చర్చ మొదలైంది. నాలుగు దశాబ్దాలకు పైబడిన రాజకీయ జీవితంలో తొలిసారి చట్టసభల్లో ప్రాతినిధ్యం లేకుండాపోయిన యనమల పొలిటికల్ ఫ్యూచర్‌పై పెద్ద చర్చే జరుగుతోందిప్పుడు.టీడీపీలో అత్యంత సీనియర్ నేతలుగా కొనసాగుతున్న నేతల్లో యనమల రామకృష్ణుడు ఒకరు. అశోక్ గజపతి రాజు, యనమల రామకృష్ణుడు, షరీఫ్ వంటి సీనియర్లు టీడీపీ ఆవిర్భావం నుంచి పార్టీలో కొనసాగుతున్నారు. యనమల రామృకృష్ణుడు తొలిసారి 1983లో ఎమ్మెల్యేగా గెలిచినప్పటి నుంచి ఏదో ఒక చట్టసభకు ప్రాతినిధ్యం వహిస్తూనే ఉన్నారు. మంత్రిగా, స్పీకర్‌గా, ప్రధాన ప్రతిపక్ష నాయకుడి గా అనేక కీలకపదవులు నిర్వహించారు. 73 ఏళ్ల వయస్సులోనూ రాజకీయాల్లో యాక్టివ్ గానే ఉంటున్నారు.అయితే పార్టీలో యువతను ప్రోత్సహించాలనే కొత్త ఫార్ములాను టిడిపి ఈమధ్య ఆచరణ లో పెడుతోంది. దాని కారణంగా యనమల లాంటి సీనియర్లను పక్కన పెడుతున్నారు అనే ప్రచారం పార్టీలోనే సాగుతోంది. యనమల కుమార్తె దివ్య ప్రస్తుతం తూర్పుగోదావరి జిల్లా తుని శాసనసభ్యురాలి గా ఉన్నారు. 1983 నుండి 2004 వరకూ 6 సార్లు ఎమ్మెల్యే గా యనమల రామకృష్ణుడు గెలిచిన నియోజకవర్గం అది. 2009 లో తొలిసారి ఓటమి చెందినా ఆయనకు కీలక పదవులు ఇచ్చి టీడీపీ గౌరవించింది.2014లో టీడీపీ అధికారంలోకి వచ్చినప్పుడు కూడా ఎమ్మెల్సీగా ఉన్న యనమలకు చంద్రబాబు మంత్రిపదవి కట్టబెట్టారు. పార్టీ అధికారంలో లేనప్పుడు సైతం పీఏసీ చైర్మన్ వంటి పదవులు ఇచ్చారు. ప్రస్తుతం ఎమ్మెల్సీగా ఉన్న యనమల రామకృష్ణుడి పదవీ కాలం ఈ నెలాఖరుతో ముగియనుంది. అయితే ఈసారి ఆయనకు ఎమ్మెల్సీగా ఛాన్స్ ఇవ్వకపోవడంతో పొలిటికల్ గా యనమల కెరీర్ కు చెక్ పడినట్టే అని ప్రచారం మొదలైంది. ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల్లో యనమలకు మరోసారి అవకాశం దక్కుతుందని భావించారు.టీడీపీకి దక్కిన మూడు ఎమ్మెల్సీ స్థానాల్లో రెండు బీసీలకు



కేటాయించినా యనమలకు మాత్రం ఛాన్స్ దక్కలేదు. బీటీ నాయుడు, బీద రవిచంద్రలను బీసీ కోటాలో రెండు ఎమ్మెల్సీ స్థానాలకు ఎంపిక చేశారు. యనమల తుని నుంచి 2009 ఎన్నికల్లో తొలి సారి పరాజయం పాలయ్యారు. అప్పుడు కూడా చంద్రబాబు 2013లో ఆయన్ని ఎమ్మెల్సీని చేశారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు యనమల శాసనమండలి సభ్యుడిగా కొనసాగుతూ వచ్చారు. అదీకాక యనమల బంధుగణానికి కూడా చంద్రబాబు పార్టీలో మంచి ప్రాధాన్యతే ఇచ్చారు. యనమల సన్నిహిత బంధువు , టీటీడీ మాజీ చైర్మన్ పుట్టా సుధాకర్‌యాదవ్ ప్రస్తుతం మైదుకూరు టీడీపీ ఎమ్మెల్యేగా ఉన్నారు. పుట్టా మహేష్‌కుమార్ ఏలూరు ఎంపీగా గెలిచారు. యనమల కూతురు తుని ఎమ్మెల్యేగా విజయం సాధించారుఅయినా తనకు టికెట్ దక్కకపోవడంపై యనమల ఎలా రియాక్ట్ అవుతారా అన్న అంశంపైనే పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది. వాస్తవానికి చంద్రబాబు తన కేబినెట్ లో యనమలకు అవకాశం ఇవ్వకపోవడంతో.. ఇప్పటికే యనమల ఒకింత అసంతృప్తితో ఉన్నట్లు కనిపిస్తున్నారు. అందుకు తగ్గట్టుగానే రాష్ట్రంలో తెలుగుదేశం కూటమి కొలువుదీరిన తరువాత కాకినాడ పోర్టు విషయంలో తెలుగుదేశం తీసుకున్న నిర్ణయాన్ని, అనుసరించిన విధానాన్ని వ్యతిరేకిస్తూ యనమల కొన్ని వ్యాఖ్యలు చేయడంతో ఆయన పార్టీకి దూరం జరుగుతున్నారా అన్న అనుమానాలు కూడా అప్పట్లో వ్యక్తం అయ్యాయిపొలిటికల్ గా ఎప్పుడు గుంభనంగా ఉండే యనమల రామకృష్ణుడు కూటమి ప్రభుత్వం ఏర్పాడ్డాక రాజ్యసభ అభ్యర్థుల ఎంపిక సమయంలో ఆయన తన అసహనాన్ని వ్యక్తం చేశారు. బీసీ కోటాలో ఆయన ఆ పదవి ఆశించారు. దక్కకపోయేసరికి కొంత అసంతృప్తికి లోనై అధ్యక్షుడికి లేఖ రాశారు. ఇక ఇప్పుడు తాజాగా ఆయనకు ఎమ్మెల్సీగా మరో అవకాశం ఇవ్వకపోవడంతో యనమల ఎలా రియాక్ట్ అవుతారన్న ఆసక్తి నెలకొంది. మరోవైపు యనమల పార్టీకి చేసిన సేవలను దృష్టిలో పెట్టుకుని హై కమాండ్ ఏదో ఒక కీలకపదవి ఇస్తుందని, లేదా 2027 లో ఖాళీ అయ్యే ఎమ్మెల్సి స్థానాల్లో అయినా ఆయనకు చోటు కల్పిస్తారని యనమల సన్నిహితులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. మరి చూడాలి యనమల పొలిటికల్ ఫ్యూచర్ ఎలా ఉండబోతుందో?

# అమరావతికి రీ లాంఛ్ ....



విజయవాడ, మార్చి 17, ఏపీ కలల రాజధాని అమరావతి స్వయం సమృద్ధి ప్రాజెక్టుగా ఘనంగా రీలాంఛ్ కాబోతోంది. ఒక్కసారి పనులు మొదలు పెట్టి మూడేళ్లలో పూర్తి చేసేందుకు కూటమి ప్రభుత్వం పట్టుదలగా ఉంది.ప్రధాని చేతుల మీదుగా రీలాంఛ్ కు రెడీ అవుతోంది. అవును ఆంధ్రుల కలల రాజధానికి కొత్త రెక్కలు వచ్చేశాయ్. ఇప్పుడు ఎలాంటి ఆటంకాలు లేవ్. అడ్డంకులు అసలే లేవు. గ్రహణాలన్నీ వీడిపోయాయ్. రోడ్ మ్యాప్ క్లియర్ గా ఉంది. టార్గెట్ కనిపిస్తూనే ఉంది. అందాల్సిన నిధులు వస్తూనే ఉన్నాయి. చేయాల్సిన పనులు ఖరారయ్యాయ్. కలల్ని సాకారం చేస్తూ అద్భుతమైన, అందమైన రాజధాని అమరావతి సాక్షాత్కారం చేసుకునేందుకు రీస్టార్ట్ అవుతోందిఅమరావతికి ఇప్పుడు అన్నీ మంచి శకునాలే కనిపిస్తున్నాయి. 2028 నాటికి రాజధాని నిర్మాణాన్ని పూర్తి చేయడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందడుగు వేస్తోంది. అన్ని పనులను మరికొద్ది రోజుల్లోనే ఒకేసారి మొదలు పెట్టి రాజధాని నిర్మాణ పనుల్ని రీలాంఛ్ చేయబోతోంది. ప్రధాని మోడీ చేతుల మీదుగా పనుల్ని అట్టహాసంగా మొదలు పెట్టబోతోంది చంద్రబాబు ప్రభుత్వం. ఆంధ్రుల ఆశల్ని సజీవంగా ఉంచుతూ సరికొత్త రాజధానిని ఆవిష్కరించేందుకు పెద్ద ముందడుగు పడబోతోంది. ఇక ఒక్కసారి పని మొదలైందంటే ఆగేదే లేదు. ఎక్కడా తగ్గేదే లేదు. 2028 దాకా నాన్ స్టాప్, అన్ స్టాపబుల్ అంతే.నిజానికి అమరావతి కాల పరీక్షకు తట్టుకుని నిలబడింది. గతంలో చేపట్టిన నిర్మాణాలు స్ట్రాంగ్ గానే ఉన్నాయని టెక్నికల్ కమిటీలు తేల్చాయి. అందుకే వాటి పనుల్ని మరింత వేగంగా ముందుకు తీసుకెళ్లడమే ఇప్పుడు కూటమి ప్రభుత్వం ముందుంది. అటు చంద్రబాబు సర్కార్ కూడా ఈసారి గట్టి సంకల్పమే తీసుకుంది. అటు చూస్తే కేంద్ర ప్రభుత్వ సహకారం కూడా పూర్తిగా ఉండడంతో కచ్చితంగా రాజధానిని నిర్మించి నిలబెట్టి జనం ముందు ఉంచేలా మాస్టర్ ప్లాన్ రెడీ చేసింది. అమరావతి అంటే తిరుగులేనిది. ఈ పేరుకు ఓ బ్రాండ్ ఉంది. స్టామినా ఉంది. అంతకు మించి హిస్టరీ ఉంది. ఎవరు వచ్చినా.. ఇంకెవరు పాలించినా.. రాజధానిగా అమరావతి చెరిగిపోని ముద్ర వేయబోతోంది. చరిత్ర సృష్టించబోతోంది. ఎన్ని కాలాలైనా సగర్వంగా చెప్పుకునేలా ఉండబోతోంది.రాజధాని ఈ ప్రాంతంలోనే ఏర్పాటవుతుందని చెప్పడమే తరువాయి. 58 రోజుల్లోనే 34 వేల ఎకరాలు ఇచ్చిన రైతుల త్యాగం వృధాగా పోలేదు. వారి పోరాటాలు వృధా అవలేదు. రాజధాని నిర్మాణం కోసం 64 వేల కోట్లు అవసరమవుతున్నాయ్. ఈ నిధులతో ఒక అడగు ముందుకు పడితే మిగితా పనులన్నీ వెంట వెంటనే జరగడం ఖాయమే. ఇది సస్టైనబుల్ ప్రాజెక్ట్. రాజధాని అన్నది అవకాశాలను సృష్టిస్తుంది. ఉపాధిని పెంచుతుంది. సౌకర్యాలు తీసుకొస్తుంది. సంపదను సృష్టిస్తుంది. అంటే పెట్టిన ఖర్చు తీరడమే కాదు.. అంతకు మించి ఎవరూ ఊహించని ప్రయోజనాలను రాజధాని అందించబోతోంది.పీపుల్స్ క్యాపిటల్ అని రాజధాని అమరావతికి క్యాప్షన్ ఇచ్చారు. అంటే అందరినీ అక్కున చేర్చుకునేలా ఉపాధి అవకాశాలు పెంచేలా, ప్రపంచంలోనే టాప్-5 నగరాల్లో ఒకటిగా ఉండేలా డిజైన్ చేశారు. మోస్ట్ అడ్వాన్స్ డ్ టెక్నాలజీతో పాటు మెరుగైన మౌలిక వసతులు రాబోతున్నాయి. నెక్ట్ జెనరేషన్ క్యాపిటల్ సిటీ ఎలా ఉంటుందో అమరావతి పూర్తయ్యాక చూస్తే తెలుస్తుంది. నిజానికి రాజధాని నిర్మాణం ఎవరికీ రాని, చాలా అరుదైన అవకాశం. దీన్ని సీఎం చంద్రబాబు సంపూర్ణంగా పూర్తి చేసేలా బాధ్యత భుజానికెత్తుకున్నారు. కలల రాజధానిని సాకారం చేసి చూపిస్తామన్నారు.అమరావతిలో 40 వేల కోట్ల రూపాయల విలువైన నిర్మాణ పనులకు సీఆర్‌డీఏ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. సీఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగిన సీఆర్డీయే సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. రాజధానిలో నిర్మాణ పనులు దక్కించుకున్న కాంట్రాక్టు ఏజెన్సీలకు లెటర్ ఆఫ్ అగ్రిమెంట్ ఇచ్చేందుకు ఆమోదం తెలిపారు. లెటర్ ఆఫ్ అగ్రిమెంట్ పూర్తికాగానే రాజధానిలో పనులు ప్రారంభం అయ్యే ఛాన్స్ ఉంది. 73 పనులకు సీఆర్‌డీఏ నుంచి అనుమతి వచ్చింది. 63 పనులకు టెండర్లు పూర్తి చేశారు. వాటి విలువ 39,678 కోట్లుగా ఉంది. అమరావతిలో గవర్నమెంట్ కాంప్లెక్స్ లో ఇళ్లు, భవన నిర్మాణాలు, ట్రంక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అభివృద్ధి కోసం మొత్తంగా 64 వేల 721 కోట్లు అవసరం కానున్నాయి. వివిధ రకాల ఆదాయ మార్గాల ద్వారా అమరావతి పనులు చేసేలా ప్రభుత్వం ప్రణాళికలు రెడీ చేసి పెట్టుకుంది.అమరావతికి వరల్డ్ బ్యాంకు, ఏడీబీ బ్యాంకు కలిపి 13 వేల 400 కోట్ల రూపాయల రుణం ఇస్తుండగా, ఐఈచి బ్యాంక్ 5 వేల కోట్ల రూపాయల రుణం ఇస్తోంది. అటు హడ్కో 11 వేల కోట్లు అప్పుగా ఇవ్వబోతోంది. అయితే ఈ అప్పులను ఎఫ్ఆర్బీఎం పరిధిలోకి తీసుకురాబోమని కేంద్రం తాజాగా పార్లమెంట్ సాక్షిగా ప్రకటించింది. ఈ రుణాలను ఆంధ్రప్రదేశ్ అప్పుల పరిమితిలో లెక్కించకూడదని నిర్ణయించినట్లు పార్లమెంట్‌కు కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి చెప్పారు.2014-19లో 131 కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు చెందిన ప్రతిష్ఠాత్మక సంస్థలకు 1,277 ఎకరాలు ఇచ్చారు. అయితే గత ఐదేళ్లు రాజధాని నిర్మాణం జరగకపోవడంతో ఆ సంస్థల్లో కొన్ని వెనక్కు వెళ్లాయి. భవనాలు నిర్మించుకునేందుకు ఇంట్రెస్ట్ చూపలేకపోయాయి. ఇందులో ఆర్బీఐ, బిట్స్ పిలానీ సహా కీలక సంస్థలెన్నో ఉన్నాయి. ఇప్పుడు మళ్లీ కదలిక వస్తోంది. తాజాగా 31 సంస్థలకు 629 ఎకరాలు భూమి ఇచ్చారు. గత ప్రభుత్వం ఆర్-5 జోన్‌లో 50 వేల మందికి ఒక సెంటు భూమి అమరావతిలో ఇచ్చింది. అయితే వారికి వేరేచోట భూమి కేటాయిస్తామని కూటమి ప్రభుత్వం అంటోంది.కూటమి ప్రభుత్వం వచ్చాక 8 నెలల్లో సమస్యలు పరిష్కరించి టెండర్లు ఆహ్వానించిన పరిస్థితి ఉంది. దీన్ని ప్రయారిటీగా తీసుకోవడంతోనే ఇదంతా జరుగుతోంది. ఈనెల 17న జరిగే కేబినెట్‌లో వీటన్నింటికీ ఆమోదం పొంది వెంటనే పనులు ప్రారంభించబోతున్నారు. ఏప్రిల్ నెల నుంచి అమరావతి అభివృద్ధి పనుల్లో 20 వేల మంది పాల్గొనబోతున్నారు. ఎన్టీఆర్ విగ్రహం, ఐకానిక్ బిడ్జ్ సహా ఇంకెన్నో రాబోతున్నాయి. ఈ పనులన్నిటికీ ప్రధాని మోడీ రీలాంఛ్ చేయడం ద్వారా నాన్ స్టాప్ గా జరగబోతున్నాయి. అటు రాజధాని ప్రాంతంలో అభివృద్ధి చేసిన ప్లాట్లను మూడేళ్లలో రైతులకు అప్పగిస్తారు.

# పది సూత్రాలతోనే పోస్టులు...

తిరుపతి, మార్చి 17, తెలుగుదేశం పార్టీ నామినేటెడ్ పోస్టు భర్తీ విషయంలో కసరత్తు ప్రారంభించింది. ఇప్పటికే కూటమి అధికారంలోకి వచ్చి దాదాపు ఏడాది కావస్తుండటంతో దిగువ స్థాయి నేతలు నామినేటెడ్ పదవుల కోసం ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. తాము పడిన కష్టానికి ఈసారైనా ప్రయోజనం ఉంటుందని భావిస్తున్నారు. ఇటు కూటమిలోని అన్ని పార్టీలూ నామినేటెడ్ పదవుల భర్తీ విషయంలో ఉత్కంఠగా ఎదురు చూస్తున్నాయి. ఇప్పటికే ఎమ్మెల్యేల నుంచి ముఖ్య నేతలు, కార్యకర్తల పేర్లను పంపాలని చంద్రబాబు నాయుడు సూచించడంతో వారు ఇప్పటికే అన్ని నియోజకవర్గాల నుంచి పేర్లు అయితే వచ్చాయి. పోటీ మాత్రం తీవ్రంగా ఉంది. ఎవరిని ఎంపిక చేయాలన్న దానిపై ఇంకా కసరత్తు కొనసాగుతుంది. నామినేటెడ్ పదవుల భర్తీ విషయంలో చంద్రబాబు అనేక సూత్రాలను పాటిస్తున్నారు. ప్రాంతాలు, కులాలు, పార్టీల వారీగా పేర్లను పరిశీలిస్తున్నట్లు సమాచారం. ముఖ్యమైన, ప్రాధాన్యత కలిగిన పోస్టులకు గత ఎన్నికల్లో సీట్లు దక్కని వారి పేర్లను కూడా పరిశీలిస్తున్నారు. వారిని కొంత కాలం నామినేటెడ్ పదవుల్లో ఉంచితే కొంతలో కొంత ఎమ్మెల్సీ, రాజ్యసభ ఎన్నికల్లో పోటీ తగ్గుతుందని భావిస్తున్నారు. అందుకే మాజీ ఎమ్మెల్యేలను, గత ఎన్నికల్లో టిక్కెట్ రాని వారికి ముఖ్యమైన పోస్టుల్లో నియమించాలన్న ప్రతిపాదన ఒకటి ఆయన సీరియస్ గానే పరిశీలిస్తున్నట్లు తెలిసింది. ఇందుకోసం కొన్ని ముఖ్యమైన నేతలకు ఇప్పటికే ఫోన్లు చేసి సమాచారం అందించి వారి అభిప్రాయాలను కూడా తీసుకున్నట్లు చెబుతున్నారు. రెండు హామీల విధివిధానాలపై చర్చ ప్రధాన దేవాలయాల్లో... ముఖ్యంగా ప్రధాన దేవాలయాల్లో బాగా కష్టపడి పనిచేసిన నేతలకు, కార్యకర్తలకు ఇవ్వాలని చంద్రబాబు నిర్ణయించారు. రాష్ట్రంలోని అన్ని దేవాలయాల్లో పాలకమండలిని భర్తీ చేసే ఉద్దేశ్యంతో ఉన్న ఆయన ఛైర్మన్, వైస్ ఛైర్మన్ పదవులకు ముఖ్యమైన నేతలకు ఇవ్వాలని భావిస్తున్నారు. పోస్టులు తక్కువ, పేర్లు ఎక్కువగా ఉండటంతో మొదటి రెండు జాబితాల్లో రాని వారికి మలి జాబితాలో చోటు కల్పించాలని చూస్తున్నారు.

# కుంగిన రైల్వే బ్రిడ్జి

కాకినాడ, మార్చి 17, అనకాపల్లి జిల్లాలోని విజయరామరాజుపేటలో రైల్వే బ్రిడ్జి కుంగింది. ఆదివారం రాత్రి భారీ టిప్పర్ వాహనం బ్రిడ్జి కింద నుంచి వెళ్లే క్రమంలో సేఫ్టీ గడ్డర్‌ను ఢీకొట్టింది. దాంతో విజయరామరాజుపేట అండర్ బ్రిడ్జి రైల్వే ట్రాక్ కొంతమేర దెబ్బతింది. అనకాపల్లి నుంచి విశాఖ వెళ్తున్న గూడ్స్ రైలు హెవీ లోడ్ వల్ల నిలిచిపోయింది. ఈ రైలు వల్ల రైల్వే లైన్ బ్లాక్ అయింది.అనకాపల్లి నుంచి విశాఖ వైపు వెళ్లే పలు రైళ్లకు అంతరాయం ఏర్పడింది.

మరోవైపు విశాఖ - విజయవాడ మార్గంలోనూ రైళ్ల రాకపోకలకు అంతరాయం కలిగింది. ఎలమంచిలిలో మహబూబ్ నగర్ ఎక్స్‌ప్రెస్ రైలును అధికారులు నిలిపివేశారు. కశింకోట వద్ద విశాఖ ఎక్స్‌ప్రెస్, గోదావరి ఎక్స్‌ప్రెస్‌లను నిలిపివేశారు. హెవీ లోడ్ టిప్పర్ సేఫ్టీ గడ్డర్‌ను ఢీకొనడంతో ట్రాక్ డ్యామేజ్ అయి గూడ్స్ రైలు నిలిచిపోయినట్లు రైల్వే అధికారులు తెలిపారు. రైల్వే ట్రాక్ మరమ్మతులు కొనసాగుతున్నాయి.

# యాపిల్‌తో పాటు ఈ ఆహారాలు తినొద్దు! లేదంటే ఇబ్బందే!



రోజుకో యాపిల్ తింటే డాక్టర్‌కు దూరంగా ఉండొచ్చని పెద్దలు ఊరికే చెప్పలేదు. యాపిల్‌లో పోషకాలు పుష్కలంగా ఉంటాయి. విటమిన్లు, ఖనిజాలు, ఫైబర్ యాపిల్‌లో మెండుగా లభిస్తాయి. ఆరోగ్యానికి ఎంతో మేలు చేసే యాపిల్‌ను చాలామంది ఇష్టంగా తింటారు. అయితే, యాపిల్‌ను తినే విషయంలో కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. ముఖ్యంగా, కొన్ని రకాల ఆహారాలతో కలిపి యాపిల్‌ను తినడం వల్ల ఆరోగ్యానికి హాని కలుగుతుంది. అవేంటో తెలుసుకుందాం రండి. పాల ఉత్పత్తులు యాపిల్‌తో పాటు పాలు, పెరుగు, చీజ్ వంటి పాల ఉత్పత్తులను తినడం అంత మంచిది కాదు. యాపిల్స్‌లో ఉండే ఆమ్లాలు, పాల ఉత్పత్తుల్లో ఉండే ప్రోటీన్లు కలిసి జీర్ణక్రియకు ఆటంకం కలిగిస్తాయి. దీనివల్ల కడుపు ఉబ్బరం, గ్యాస్, అజీర్ణం వంటి సమస్యలు వచ్చే అవకాశం ఉంది. ముఖ్యంగా, యాపిల్స్‌తో పాటు పాలు తాగడం వల్ల వికారం, వాంతులు కూడా కలుగుతాయని కొన్ని అధ్యయనాలు చెబుతున్నాయి. కాబట్టి, యాపిల్ తిన్న వెంటనే పాల ఉత్పత్తులు తీసుకోకపోవడం ఉత్తమం. కొన్ని రకాల కూరగాయలు: యాపిల్‌తో పాటు కొన్ని రకాల కూరగాయలు కూడా తినకూడదు. ముఖ్యంగా, క్యాబేజీ, బ్రోకలీ, కాలీఫ్లవర్ వంటి క్రూసిఫెరస్ కూరగాయలను యాపిల్‌తో కలిపి తినడం వల్ల గ్యాస్ సమస్యలు వస్తాయి. ఈ కూరగాయలు జీర్ణం కావడానికి ఎక్కువ సమయం పడుతుంది. యాపిల్స్‌తో కలిపి తిన్నప్పుడు జీర్ణక్రియ మరింత నెమ్మదిస్తుంది. ఫలితంగా కడుపులో అసౌకర్యం కలుగుతుంది. అధిక ప్రోటీన్ ఆహారాలు: మాంసం, చేపలు, గుడ్లు వంటి అధిక ప్రోటీన్ ఆహారాలను యాపిల్‌తో కలిపి తినడం కూడా మంచిది కాదు. ప్రోటీన్లు జీర్ణం కావడానికి ఎక్కువ సమయం తీసుకుంటాయి. యాపిల్స్ త్వరగా జీర్ణమయ్యే పండు. ఈ రెండింటినీ ఒకేసారి తినడం వల్ల జీర్ణక్రియలో గందరగోళం ఏర్పడుతుంది. దీనివల్ల పోషకాలు సరిగ్గా శోషించబడవు. అంతేకాకుండా, కడుపులో బరువుగా అనిపించడం, మలబద్ధకం వంటి సమస్యలు కూడా వస్తాయి. ఖనీలివతీవట ఃఎ పుల్లని పండ్లు: యాపిల్‌తో పాటు పుల్లని పండ్లను కలిపి తినడం కూడా అంత మంచిది కాదు. నారింజ, నిమ్మ, ద్రాక్ష వంటి పుల్లని పండ్లను యాపిల్‌తో కలిపి తినడం వల్ల ఎసిడిటీ సమస్యలు వస్తాయి. ఈ పండ్లలో ఉండే ఆమ్లాలు ఒకదానితో ఒకటి కలిసి కడుపులో మంటను కలిగిస్తాయి. ముఖ్యంగా, ఎసిడిటీ సమస్య ఉన్నవారు ఈ కాంబినేషన్‌కు దూరంగా ఉండటం మంచిది.' ప్రాసెస్ చేసిన ఆహారాలు, చక్కెర పానీయాలు: ఇక ప్రాసెస్ చేసిన ఆహారాలు, చక్కెర పానీయాల గురించి చెప్పనక్కర్లేదు. వీటిని యాపిల్‌తో కలిపి తినడం ఆరోగ్యానికి ఏ మాత్రం మంచిది కాదు. ప్రాసెస్ చేసిన ఆహారాల్లో పోషకాలు తక్కువగా, అనారోగ్యకరమైన కొవ్వులు, ఉప్పు, చక్కెర ఎక్కువగా ఉంటాయి. చక్కెర పానీయాలలో కేలరీలు ఎక్కువ కానీ పోషకాలు శూన్యం. వీటిని యాపిల్‌తో కలిపి తినడం వల్ల యాపిల్‌లోని పోషకాలు కూడా శరీరానికి సరిగ్గా అందవు. అంతేకాకుండా, బరువు పెరగడం, ఇతర ఆరోగ్య సమస్యలు వచ్చే ప్రమాదం కూడా ఉంది. ఆహారాల కలయిక వెనుక శాస్త్రం: ఆయుర్వేదం వంటి సంప్రదాయ వైద్య విధానాలలో ఆహారాల కలయికకు చాలా ప్రాముఖ్యత ఉంది. కొన్ని రకాల ఆహారాలను కలిపి తినడం వల్ల జీర్ణక్రియ సక్రమంగా జరగదని, పోషకాలు సరిగ్గా అందవని వారు నమ్ముతారు. అయితే, ఆధునిక శాస్త్రం ఈ ఆహారాల కలయిక సిద్ధాంతాన్ని పూర్తిగా సమర్థించదు. కానీ, కొన్ని ఆహారాల కలయిక వల్ల జీర్ణ సంబంధిత సమస్యలు వస్తాయని మాత్రం అంగీకరిస్తుంది. అయితే ఇవి సాధారణ సూచనలు మాత్రమే. ఒక్కొక్కరి శరీరం ఒక్కోలా స్పందిస్తుంది. కొన్ని ఆహారాలు కొందరికి పడకపోవచ్చు, మరికొందరికి ఎలాంటి సమస్యలు ఉండకపోవచ్చు. మీకు ఏ ఆహారాలు పడవు, ఏవిపడతాయిఅనేది మీ శరీరాన్ని గమనించి తెలుసుకోవడం ముఖ్యం. ఒకవేళ మీకు ఏదైనా ఆహారం తిన్న తర్వాత సమస్యలు వస్తున్నాయనిపిస్తే, వెంటనే వైద్య నిపుణుడిని సంప్రదించడం ఉత్తమం.

# ఖాళీ కడుపుతో బ్లాక్ కాఫీ తాగుతున్నారా.. అయితే ఈ ఆరోగ్య సమస్యలు రావడం పక్కా!

ఉదయం లేవగానే వేడి వేడిగా ఒక కప్పు బ్లాక్ కాఫీ తాగడం చాలా మందికి ఒక అలవాటు. ఇది రోజును ఉత్తేజంగా ప్రారంభించడానికి, నిద్రమత్తును వదిలించుకోవడానికి సహాయపడుతుంది. అయితే, ఖాళీ కడుపుతో బ్లాక్ కాఫీ తాగడం ఆరోగ్యానికి మంచిదేనా అనే ప్రశ్న చాలా మందిలో ఉంటుంది. దీనిపై భిన్నాభిప్రాయాలు ఉన్నాయి. కొందరు ఇది ఆరోగ్యకరమని భావిస్తే, మరికొందరు దీని వల్ల కొన్ని దుష్ప్రభావాలు కలుగుతాయని హెచ్చరిస్తున్నారు. బ్లాక్ కాఫీ ప్రయోజనాలు: బ్లాక్ కాఫీ అనేక ఆరోగ్య ప్రయోజనాలను కలిగి ఉంది. ఇది యాంటీఆక్సిడెంట్లకు గొప్ప మూలం, ఇవి శరీరంలోని కణాలను ఫ్రీ రాడికల్స్ నుండి రక్షించడంలో సహాయపడతాయి. బ్లాక్ కాఫీలో కెఫీన్ ఉంటుంది, ఇది శక్తిని పెంచడానికి, ఏకాగ్రతను మెరుగుపరచడానికి, మానసిక స్థితిని ఉద్ధరించడానికి సహాయపడుతుంది. అంతేకాకుండా, బ్లాక్ కాఫీ జీవక్రియను వేగవంతం చేస్తుంది . బరువు తగ్గడానికి కూడా తోడ్పడుతుంది. కొన్ని అధ్యయనాల ప్రకారం, బ్లాక్ కాఫీ టైప్ 2 డయాబెటిస్, పార్కిన్సన్స్ వ్యాధి , కొన్ని రకాల క్యాన్సర్‌ల ప్రమాదాన్ని తగ్గించడంలో కూడా సహాయపడుతుంది. ఖాళీ కడుపుతో బ్లాక్ కాఫీ తాగడం వల్ల కలిగే నష్టాలు: కడుపులో ఆమ్లత్వం పెరుగుతుంది: బ్లాక్ కాఫీతో అనేక ప్రయోజనాలు ఉన్నప్పటికీ, ఖాళీ కడుపుతో తాగడం వల్ల కొన్ని ప్రతికూలతలు కూడా ఉన్నాయి. బ్లాక్ కాఫీ ఆమ్ల స్వభావాన్ని కలిగి ఉంటుంది. ఖాళీ కడుపుతో తాగినప్పుడు, ఇది కడుపులో ఆమ్లాల ఉత్పత్తిని పెంచుతుంది. ఇది గుండెల్లో మంట, అజీర్ణం, గ్యాస్ట్రిక్ సమస్యలు, ఇతర కడుపు సంబంధిత సమస్యలకు దారితీయవచ్చు. ముఖ్యంగా గ్యాస్ట్రిక్ అల్సర్ లేదా యాసిడ్ రిఫ్లక్స్ వంటి సమస్యలు ఉన్నవారు ఖాళీ కడుపుతో బ్లాక్ కాఫీ తాగడం పూర్తిగా మానుకోవాలి. ఆందోళన – వణుకు: బ్లాక్ కాఫీలో కెఫీన్ ఉంటుంది. ఖాళీ కడుపుతో కెఫీన్ తీసుకోవడం వల్ల కొంతమందిలో ఆందోళన, వణుకు, గుండె దడ వంటి దుష్ప్రభావాలు కలగవచ్చు. కెఫీన్ శరీరంలో కార్టిసోల్ అనే ఒత్తిడి హార్మోన్ స్థాయిలను పెంచుతుంది. ఇది ఆందోళనను మరింత పెంచుతుంది.' పోషకాల శోషణకు ఆటంకం: బ్లాక్ కాఫీలో టానిన్లు అనే సమ్మేళనాలు ఉంటాయి. ఖాళీ కడుపుతో బ్లాక్ కాఫీ తాగినప్పుడు, టానిన్లు శరీరంలో ఐరన్ , ఇతర ముఖ్యమైన ఖనిజాల శోషణకు ఆటంకం కలిగించవచ్చు. ఇది పోషకాహార లోపాలకు దారితీయవచ్చు, ముఖ్యంగా ఇప్పటికే పోషకాహార లోపం ఉన్నవారిలో ఈ సమస్య మరింత పెంచే అవకాశం ఉంది. డీహైడ్రేషన్: కెఫీన్ మూత్రవిసర్జనను పెంచుతుంది. ఖాళీ కడుపుతో బ్లాక్ కాఫీ తాగినప్పుడు, ఇది శరీరంలో డీహైడ్రేషన్‌కు కారణమవుతుంది. శరీరం డీహైడ్రేషన్‌కు గురైనప్పుడు, తలనొప్పి, అలసట మరియు ఏకాగ్రత తగ్గడం వంటి సమస్యలు తలెత్తవచ్చు. ఏమి చేయాలి? ఖాళీ కడుపుతో బ్లాక్ కాఫీ తాగడం అందరికీ ఒకేలా ఉండకపోవచ్చు. ఇది వ్యక్తిగత శరీరం యొక్క సున్నితత్వం, ఆరోగ్య పరిస్థితిపై ఆధారపడి ఉంటుంది. కొందరు ఎలాంటి సమస్యలు లేకుండా ఖాళీ కడుపుతో బ్లాక్ కాఫీని ఆస్వాదించవచ్చు. కానీ, చాలా మందికి ఇది ప్రతికూల ప్రభావాలను కలిగిస్తుంది. మీరు ఖాళీ కడుపుతో బ్లాక్ కాఫీ తాగిన తర్వాత కడుపులో అసౌకర్యంగా అనిపిస్తే, గుండెల్లో మంట లేదా ఇతర సమస్యలు వస్తే, వెంటనే ఖాళీ కడుపుతో తాగడం మానేయడం ఉత్తమం. ఆరోగ్యకరమైన మార్గం: బ్లాక్ కాఫీని పూర్తిగా మానేయాల్సిన అవసరం లేదు. మీరు ఆరోగ్యకరమైన మార్గంలో బ్లాక్ కాఫీని ఆస్వాదించవచ్చు. ఉదయం అల్పాహారం తిన్న తర్వాత లేదా భోజనం తర్వాత బ్లాక్ కాఫీ తాగడం ఉత్తమం. ఆహారం కడుపులో ఆమ్లత్వం యొక్క ప్రభావాన్ని తగ్గించడంలో సహాయపడుతుంది . దుష్ప్రభావాలను నివారిస్తుంది. బ్లాక్ కాఫీ యొక్క ఆమ్ల స్వభావాన్ని తగ్గించడానికి పాలు లేదా క్రీమ్ కలపవచ్చు. ఇది కడుపుపై సున్నితంగా ఉంటుంది . దుష్ప్రభావాల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. మీరు బ్లాక్ కాఫీకి కొత్తవారైతే, తక్కువ మోతాదుతో ప్రారంభించండి . మీ శరీరం ఎలా స్పందిస్తుందో చూడండి. నెమ్మదిగా మోతాదును పెంచుకోండి. మీ శరీరం ఏమి చెబుతుందో వినడం చాలా ముఖ్యం. ఖాళీ కడుపుతో బ్లాక్ కాఫీ తాగిన తర్వాత మీకు ఏదైనా అసౌకర్యంగా అనిపిస్తే, వెంటనే దాన్ని మానేయండి. బ్లాక్ కాఫీ అనేక ఆరోగ్య ప్రయోజనాలను కలిగి ఉన్నప్పటికీ, ఖాళీ కడుపుతో తాగడం వల్ల కొన్ని నష్టాలు కూడా ఉన్నాయి. కడుపులో ఆమ్లత్వం పెరగడం, ఆందోళన, పోషకాల శోషణకు ఆటంకం, డీహైడ్రేషన్ వంటి సమస్యలు తలెత్తవచ్చు. మీ శరీరం ఎలా స్పందిస్తుందో గమనించి, తిన్న తర్వాత బ్లాక్ కాఫీ తాగడం లేదా పాలు కలపడం వంటి ఆరోగ్యకరమైన మార్గాలను ఎంచుకోవడం ఉత్తమం. ఆరోగ్యకరమైన జీవనశైలిలో భాగంగా బ్లాక్ కాఫీని ఆస్వాదించండి, కానీ మీ శరీరాన్ని జాగ్రత్తగా చూసుకోండి!



# ఈ ఒక్క ఆకు తీసుకోండి.. జీవితంలో డాక్టర్ అవసరమే రాదు



ఆకుపచ్చగా ఉండే ప్రతి ఆకుకూర, మొక్క ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. తోటకూర, పాలకూర, బచ్చలికూర, చుక్కకూర, మెంతికూర... ఇలా అన్ని ఆకుకూరలు ఆరోగ్యాన్ని సంరక్షిస్తాయి. అలాంటికోవకే చెందిన గంటగరాకు చాలా సాధారణమైన మొక్క. కానీ ఏ ఆకు ఇవ్వని ప్రయోజనాలను ఇది కల్పిస్తుంది. దీనిలో విటమిన్లు, ఖనిజాలు, యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా లభిస్తాయి. ఇందులో ఉండే పోషక విలువలు అనంతనం అని చెప్పొచ్చు. విటమిన్ ఎ, విటమిన్ సి మరియు బి-కాంప్లెక్స్ విటమిన్లు, మెగ్నీషియం, కాల్షియం, పొటాషియం మరియు ఐరన్ వంటి ఖనిజాలు పుష్కలంగా ఉన్నాయి. మొక్కల ఆధారిత ఒమేగా-3 కొవ్వు ఆమ్లాలకు మంచి మూలం. గంటగరాకులో బీటా-కెరోటిన్, గ్లూటాతియోన్, బీటాలైన్స్ వంటి శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్లు ఉన్నాయి. గంటగరాకు ఆరోగ్య ప్రయోజనాలు ఒమేగా-3 కొవ్వు ఆమ్లాలు, యాంటీ ఆక్సిడెంట్లు గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడతాయి. రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది. విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్లు రోగనిరోధక శక్తిని పెంచడంలో సహాయపడతాయి. యాంటీ ఆక్సిడెంట్లు శరీరంలో వాపును తగ్గించడంలో సహాయపడతాయి. విటమిన్ ఎ కంటి ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడుతుంది. విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్లు చర్మ ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడతాయి. ఫైబర్ జీర్ణక్రియను మెరుగుపరచడంలో సహాయపడుతుంది. తక్కువ కేలరీలు, అధిక ఫైబర్ కారణంగా బరువు తగ్గడానికి సహాయపడుతుంది. గంటగరాకు ఉపయోగించే విధానాలు గంటగరాకును ఆకుకూరగా వండుకుని తినవచ్చు. పచ్చి గంటగరాకు ఆకులను సలాడ్లలో ఉపయోగించవచ్చు. గంటగరాకు ఆకులను జ్యూస్‌గా కూడా తీసుకోవచ్చు.గంటగరాకును సూప్‌లలో కూడా ఉపయోగించవచ్చు. అయితే కొంతమందికి గంటగరాకు వల్ల అలెర్జీ ప్రతిచర్యలు కలిగే అవకాశం ఉంది. కిడ్నీలో రాళ్లు ఉన్నవారు గంటగరాకును ఎక్కువగా తీసుకోకపోవడం మంచిది.

# వేసవిలో చర్మం మెరిసిపోవాలంటే.. ఈ “గ్లో జ్యూస్” ట్రై చేయండి!



ప్రతి ఒక్కరూ మెరిసే, ఆరోగ్యకరమైన చర్మాన్ని కోరుకుంటారు. ఇది అందాన్ని పెంచడమే కాకుండా, మన ఆరోగ్యాన్ని కూడా ప్రతిబింబిస్తుంది. మార్కెట్లో లభించే సౌందర్య ఉత్పత్తులు ఎన్నో ఉన్నప్పటికీ, సహజమైన పద్ధతిలో చర్మాన్ని మెరుగుపరుచుకోవడం ఎప్పుడూ ఉత్తమమైన ఎంపిక. అలాంటి ఒక అద్భుతమైన సహజ పరిష్కారమే ‘ గ్లో జ్యూస్’ . ఈ సింపుల్ రెసిపీ మీ చర్మానికి సహజమైన మెరుపును అందిస్తుంది, లోపలి నుండి ఆరోగ్యాన్ని పెంపొందిస్తుంది. మెరిసే చర్మం కోసం సహజ మార్గం: మెరిసే చర్మం కోసం వెతుకుతున్నారా? రసాయనాలతో నిండిన ఉత్పత్తులకు బదులుగా, ప్రకృతి అందించే అద్భుతమైన పదార్థాలతో మీ చర్మానికి కావలసిన పోషణను అందించవచ్చు. ‘ గ్లో జ్యూస్’ అలాంటి ఒక దివ్యమైన పానీయం. దీనిలో ఉపయోగించే ప్రతి పదార్థం చర్మ సౌందర్యాన్ని పెంపొందించడానికి ప్రత్యేకంగా సహాయపడుతుంది. ఈ జ్యూస్‌ను క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల మీ చర్మం లోపలి నుండి మెరుస్తుంది, మచ్చలు తగ్గుతాయి, చర్మం యవ్వనంగా కనిపిస్తుంది. క్యారెట్ విటమిన్ ఎ మరియు బీటా కెరోటిన్‌కు గొప్ప మూలం. విటమిన్ ఎ చర్మ కణాలను ఆరోగ్యంగా ఉంచడానికి, చర్మం పొడిబారకుండా ఉండటానికి సహాయపడుతుంది. బీటా కెరోటిన్ శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్, ఇది చర్మాన్ని ఫ్రీ రాడికల్స్ నుండి రక్షిస్తుంది మరియు చర్మానికి సహజమైన మెరుపును ఇస్తుంది. బీట్‌రూట్: బీట్‌రూట్ యాంటీఆక్సిడెంట్స్ మరియు విటమిన్ సి సమృద్ధిగా కలిగి ఉంటుంది. ఇది రక్తాన్ని శుద్ధి చేయడానికి, చర్మ కణాలను పునరుత్పత్తి చేయడానికి సహాయపడుతుంది. బీట్‌రూట్ చర్మానికి సహజమైన గులాబీ రంగును అందిస్తుంది మరియు చర్మం కాంతివంతంగా కనిపించేలా చేస్తుంది. అల్లం: అల్లం యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలను కలిగి ఉంటుంది. ఇది చర్మంపై వాపులు, మొటిమలు మరియు ఇతర చర్మ సమస్యలను తగ్గించడానికి సహాయపడుతుంది. అల్లం రక్త ప్రసరణను మెరుగుపరుస్తుంది, ఇది చర్మానికి పోషకాలు సరిగా అందేలా చేస్తుంది. ’ నిమ్మకాయ: నిమ్మకాయ విటమిన్ సి యొక్క గొప్ప మూలం. విటమిన్ సి చర్మంలో కొల్లాజెన్ ఉత్పత్తిని పెంచుతుంది, ఇది చర్మాన్ని దృఢంగా మరియు యవ్వనంగా ఉంచడానికి సహాయపడుతుంది. నిమ్మకాయ చర్మాన్ని కాంతివంతం చేయడానికి, మచ్చలను తగ్గించడానికి కూడా ఉపయోగపడుతుంది. యాపిల్: యాపిల్ ఫైబర్ మరియు విటమిన్లు సమృద్ధిగా కలిగి ఉంటుంది. ఫైబర్ శరీరం నుండి విష పదార్థాలను తొలగించడానికి సహాయపడుతుంది, ఇది చర్మ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. యాపిల్ చర్మాన్ని హైడ్రేటెడ్‌గా ఉంచడానికి కూడా సహాయపడుతుంది. పసుపు: పసుపులో కర్కుమిన్ అనే శక్తివంతమైన యాంటీ ఇన్ఫ్లమేటరీ మరియు యాంటీఆక్సిడెంట్ ఉంటుంది. ఇది చర్మాన్ని కాంతివంతం చేయడానికి, మచ్చలను తగ్గించడానికి మరియు చర్మ సమస్యలను నివారించడానికి సహాయపడుతుంది. గ్లో జ్యూస్ రెసిపీ తయారు చేసే విధానం: ఈ జ్యూస్ తయారు చేయడం చాలా సులభం, మరియు దీనికి కావలసిన పదార్థాలు మీ ఇంటి వంటగదిలోనే సులభంగా లభిస్తాయి.



# సినిమా



## శోభితను కూడా రేసులోకి దింపిన చైతూ



నాగచైతన్యకు రేసింగ్ అంటే ఎంత ఇష్టమో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. అతడు బైకులు, కార్లు, స్పోర్ట్స్ వెహికల్స్ లవర్ అని అందరికీ తెలిసిందే. గతంలో ఎన్నోసార్లు అతడు రేస్ ట్రాక్స్‌పై కనిపించాడు. ఇప్పుడు ఇదే ఆసక్తిని తన భార్య, గ్లామరస్ బ్యూటీ శోభిత ధూళిపాళతో కూడా షేర్ చేసుకోవడం విశేషం. తాజాగా చెన్నైలోని మద్రాస్ ఇంటర్నేషనల్ సర్క్యూట్‌లో రేసింగ్ ఎంజాయ్ చేసిన ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. శోభిత తన ఇన్‌స్టాగ్రామ్‌లో ఈ ప్రత్యేకమైన మూమెంట్స్‌ను షేర్ చేయగా, అభిమానులు పెద్ద ఎత్తున స్పందిస్తున్నారు. బ్లాక్ టాప్, ఖాకీ ట్రౌజర్స్‌లో స్టైలిష్ లుక్‌లో ఉన్న శోభిత, కూల్ అండ్ క్యాజువల్ అవతార్‌లో ఉన్న చైతు ఫోటోలు నెట్టింట వైరల్ అయ్యాయి. ఇక శోభిత నేరుగా రేసింగ్ కార్ డ్రైవ్ చేస్తున్న స్టిల్స్ మోస్ట్ ఇంట్రెస్టింగ్‌గా మారాయి. హెల్మెట్ ధరించి రేస్ ట్రాక్‌పై స్ట్రాంగ్ ఫోకస్ పెట్టిన ఆమె లుక్ అభిమానులను ఆకట్టుకుంది. ఈ ఫోటోలు వీరి మధ్య ఉన్న కెమిస్ట్రీని మరింత హైలైట్ చేస్తున్నాయి. నాగచైతన్య, శోభితల మధ్య బంధం ఎంత బాగుంటుందో మరోసారి క్లారిటీగా అర్థమవుతుంది. ఫోటోల విషయానికొస్తే, శోభిత తన ఇన్‌స్టాగ్రామ్ పోస్ట్‌కు రేస్ ఫ్లాగ్ ఎమోజీని మాత్రమే క్యాప్షన్‌గా పెట్టడం గమనార్హం. అయితే, చైతు కెరీర్ పరంగా ప్రస్తుతం పలు ప్రాజెక్ట్‌లతో బిజీగా ఉన్నా, తన వ్యక్తిగత జీవితాన్ని కూడా అదే ట్రాక్ లో హ్యాపీగా వెళ్లేలా చేస్తున్నారు. అలాగే శోభిత కూడా బాలీవుడ్‌లో మంచి అవకాశాలతో ముందుకెళ్తోంది. రీసెంట్ గా నాగచైతన్య తండేల్ సినిమాతో బిగ్గెస్ట్ బాక్సాఫీస్ హిట్ అందుకున్న విషయం తెలిసిందే. చందు మొండేటి దర్శకత్వంలో వచ్చిన ఈ సినిమాలో సాయి పల్లవి హీరోయిన్ గా నటించగా సినిమా బాక్సాఫీస్ వద్ద 100కోట్ల కు పైగా కలెక్షన్స్ రాబట్టింది. ఇక మరోవైపు కార్తిక్ దండు దర్శకత్వంలో మరో థ్రిల్లర్ సినిమాను స్టార్ట్ చేసిన చైతూ మరో రెండు కథలపై కూడా చర్చలు జరుపుతున్నారు.



## కన్నప్పలో స్టార్స్ రన్ టైమ్.. అసలు క్లారిటీ ఇచ్చిన మంచు విష్ణు!

ప్రతీ నటుడికి కూడా లైఫ్ లో ఒక్కసారి మాత్రమే కొన్ని అరుదైన కథలు వస్తాయి. ఇక మంచు విష్ణు కెరీర్ లో కన్నప్ప కథ అలాంటిదే. నేటితరం స్టార్స్ లో ఎంతోమంది ఈ సినిమా చేయాలని అనుకున్నప్పటికి ధైర్యం చేయలే కపోయారు. కానీ మంచు విష్ణు గ్రాండ్ గా పాన్ ఇండియా లెవెల్లో ఈ సినిమాను నిర్మిస్తున్నారు. విష్ణు మంచు ప్రధాన పాత్రలో తెరకెక్కుతున్న భారీ భక్తి యాక్షన్ డ్రామా కన్నప్ప గురించి ఇండస్ట్రీలో భారీ అంచనాలు నెలకొన్నాయి. దేశంలోని అగ్రశ్రేణి నటులు ప్రభాస్, మోహన్‌లాల్, అక్షయ్ కుమార్‌లు ఈ సినిమాలో కీలక పాత్రల్లో నటిస్తుండటంతో సినిమా మీద ఆసక్తి మరింత పెరిగింది. ఏప్రిల్ 25 విడుదలకు సిద్ధంగా ఉన్న ఈ చిత్రం కేవలం ఒక భక్తి కథగా కాకుండా, భారీ తారాగణంతో సరికొత్త విజువల్ ఎక్స్‌పీరియన్స్ ఇవ్వబోతోందని టాక్. ఇటీవల ఇచ్చిన ఇంటర్వ్యూలో విష్ణు మంచు ఈ సినిమాలో స్టార్ నటుల పాత్రలపై క్లారిటీ ఇచ్చాడు. సినిమాలో స్టార్స్ కేవలం తక్కువ రన్ టైమ్ లో కనిపిస్తారని రకరకాల వార్తలు వైరల్ కాగా ఆ విషయాలపై విష్ణు ఈ విధంగా వివరణ ఇచ్చారు.



వాళ్లు కేవలం గెస్ట్ అప్పియరెన్స్ లాగా ఉండరని, స్క్రీన్ టైమ్ పరంగా చూస్తే వాళ్ల సొంత సినిమాల కంటే ఎక్కువ స్కోప్ ఉంటుంది అని ఆయన స్పష్టం చేశాడు. ముఖ్యంగా, ప్రభాస్, మోహన్‌లాల్, అక్షయ్ కుమార్ పాత్రలు కేవలం రెండు, మూడు నిమిషాలకు పరిమితం కాదని, కథలో చాలా కీలకమైన రోల్ పోషించబోతున్నారని వెల్లడించాడు. ఇప్పటికే ఈ సినిమా కాన్సెప్ట్, విజువల్ ట్రీట్ గురించి చాలా వార్తలు వచ్చాయి. కానీ స్టార్ హీరోలు ఇందులో నిజమైన ఇంపాక్ట్ క్రియేట్ చేయబోతున్నారని విష్ణు చెప్పిన మాటలు మరింత హైప్‌ను పెంచేశాయి. మోహన్ బాబుతో పోల్చితేనూ ప్రభాస్, మోహన్‌లాల్, అక్షయ్ పాత్రలకు ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చారని చెప్పడం విశేషం. అంటే, వీరి పాత్రలు కథలో ఎంత బలంగా డిజైన్ చేశారో అర్థం చేసుకోవచ్చు. కన్నప్ప కథ పరంగా ఒక శివభక్తుని జీవితంలో జరిగిన సంఘటనలు, ఆధ్యాత్మికత, యుద్ధ సన్నివేశాలతో కూడిన భారీ కథాంశాన్ని చూపించబోతోంది. ఈ చిత్రాన్ని ముకేశ్ కుమార్ సింగ్ దర్శకత్వం వహించగా, ప్రీతి ముకుందన్ కథానాయికగా నటిస్తోంది. ప్రాముఖ్యత ఉన్న పాత్రలకు భారీ స్థాయిలో స్టార్ కాస్టింగ్‌ను ఎంపిక చేయడం వల్ల సినిమా స్థాయి పెరిగింది. ఈ స్థాయి సినిమాల్లో సాధారణంగా స్టార్ నటులు చిన్న పాత్రలే పోషిస్తారు అనే అభిప్రాయం ఉంది. కానీ విష్ణు చేసిన కామెంట్స్ చూస్తుంటే, ఈసారి వారి పాత్రలకు మరింత స్కోప్ ఉండబోతుందని తెలుస్తోంది. దేశవ్యాప్తంగా భారీ స్థాయిలో విడుదల కానున్న కన్నప్ప సినిమా, అన్ని భాషల్లోనూ అందరికీ కనెక్ట్ అయ్యేలా రూపొందించబడినట్లు చిత్రబృందం వెల్లడిస్తోంది.

## సూపర్ హిట్ సీక్వెల్‌కి ఇంకాస్త సమయం..!

లోకేష్ కనగరాజ్ పేరు ప్రస్తుతం ప్రముఖంగా వినిపిస్తోంది. తమిళ్‌లోనే ఈయన సినిమాలు తీసినా దేశం మొత్తం ఈయన గురించి చర్చ జరుగుతోంది. విభిన్నమైన సినిమాలు తీయడంతో పాటు, ప్రతి సినిమాతో వందల కోట్ల వసూళ్లు రాబడుతూ బాక్సాఫీస్‌ను దున్నేస్తున్న లోకేష్ కనగరాజ్‌తో ఆ భాష, ఈ భాష అని కాకుండా అన్ని భాషల స్టార్స్ సినిమాలు చేయాలని తీవ్రంగా ప్రయత్నాలు చేస్తున్నారు. ఆయన దర్శకత్వంలో నటించేందుకు ఎప్పుడు అడిగితే అప్పుడు రెడీ అంటూ పలువురు స్టార్స్ ఓపెన్ ఆఫర్ ఇస్తున్న విషయం తెల్సిందే. ప్రస్తుతం సూపర్ స్టార్ రజనీకాంత్‌తో 'కూలీ' సినిమాను తీస్తున్న లోకేష్ కనగరాజ్ తదుపరి సినిమా విషయమై ఆసక్తికర ప్రచారం జరుగుతోంది. 'కూలీ' సినిమాలో రజనీకాంత్, నాగార్జునతో పాటు పలువురు స్టార్స్ నటిస్తున్నారు. ముందుగా అనుకున్న ప్రకారం సమ్మర్ వరకు కూలీని ముగించాల్సి ఉంది. కానీ భారీ స్టార్ కాస్ట్ మూవీ కావడంతో షూటింగ్ ఆలస్యం అవుతోంది. కోలీవుడ్ వర్గాల నుంచి అందుతున్న సమాచారం ప్రకారం కూలీ సినిమాను ఈ ఏడాది చివర్లో ప్రేక్షకుల ముందుకు వచ్చే అవకాశాలు ఉన్నాయి. దసరాకు విడుదల చేయాలని లోకేష్ తీవ్రంగా ప్రయత్నాలు చేస్తున్నారు. ఒకవేళ అది సాధ్యం కాకుంటే నవంబర్‌లో సినిమాను విడుదల చేసే అవకాశాలు ఉన్నాయి. అతి త్వరలోనే సినిమా నుంచి కీలక అప్డేట్ రాబోతుంది అంటూ కోలీవుడ్ మీడియాలో ఇటీవల ప్రముఖంగా చర్చ జరిగింది.సినిమా కూలీ విషయం పక్కన పెడితే ఆయన దర్శకత్వంలో ఫ్యాన్స్ ఎదురు చూస్తున్న ఖైదీ 2 ఆలస్యం అవుతూ వస్తోంది. మొదట అనుకున్న ప్రకారం కూలీ కంటే ముందు ఖైదీ 2 సినిమా పట్టాలెక్కాల్సి ఉంది. కానీ రజనీకాంత్ నుంచి ఆఫర్ రావడంతో లోకేష్ కనగరాజ్ ఖైదీ 2 సినిమాను తాత్కాలికంగా వాయిదా వేశారని తెలుస్తోంది. ఖైదీ 2 సినిమా కోసం ఇప్పటికే కథను రెడీ చేసిన లోకేష్ కనగరాజ్ ఈ ఏడాదిలో సీక్వెల్‌ను పట్టాలెక్కించాలని అనుకున్నాడు. కానీ అది సాధ్యం అయ్యే పరిస్థితి కనిపించడం లేదు. వచ్చే ఏడాదిలోనే సినిమాను ప్రారంభించి వచ్చే ఏడాది ద్వితీయార్థంలో సినిమాను విడుదల చేయాలని లోకేష్ భావిస్తున్నాడని తెలుస్తోంది. సింపుల్ కథను తనదైన శైలిలో లోకేష్ కనగరాజ్ చూపించిన తీరుకు పాన్ ఇండియా ప్రేక్షకులు ఫిదా అయ్యారు. అందుకే ఖైదీ సినిమా తర్వాత లోకేష్ కనగరాజ్ స్థాయి అమాంతం పెరిగింది. లోకేష్ కనగరాజ్ సినిమా అంటే మినిమం గ్యారెంటీ అనే అభిప్రాయం పడిపోయింది. అందుకే ఖైదీ 2 సినిమా కోసం అంతా ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. కార్తీ హీరోగా నటించిన ఆ సినిమా తెలుగులోనూ మంచి విజయాన్ని సొంతం చేసుకున్న విషయం తెల్సిందే. కార్తీ పలు సందర్భాల్లో మాట్లాడుతూ ఖైదీ 2 కోసం తాను ఆసక్తిగా ఎదురు చూస్తున్నట్లు చెప్పుకొచ్చాడు. ఖైదీ 2 మాత్రమే కాకుండా రోలెక్స్, విక్రమ్ 2 సినిమాలు సైతం లోకేష్ చేయాల్సి ఉంది.



## నయనతార పనికి రాదన్నాడట!

నయనతార ప్రస్తుతం సౌత్ ఇండియాలో స్టార్ హీరోయిన్. బాలీవుడ్ హీరోయిన్స్ స్థాయిలో పారితోషికం తీసుకుంటూ తనకంటూ ప్రత్యేక గుర్తింపు సొంతం చేసుకున్న ముద్దుగుమ్మ నయనతార లేడీ సూపర్ స్టార్ ట్యాగ్‌ను సొంతం చేసుకుంది. తనను లేడీ సూపర్ స్టార్ అంటూ పిలవద్దని స్వయంగా ఆమె విజ్ఞప్తి చేసినా కూడా ఫ్యాన్స్ మాత్రం ఆమెను అలాగే పిలుస్తూ ఉంటారు. ఒక్కో సినిమాకు రూ.4 కోట్ల నుంచి రూ.6 కోట్ల పారితోషికం తీసుకుంటూ సౌత్‌లోనే స్టార్ హీరోయిన్‌గా నిలిచిన నయనతార కెరీర్ ఆరంభంలో తీవ్ర ఇబ్బందులు, అవమానాలు ఎదుర్కొందట. ముఖ్యంగా ఒక సినిమా దర్శకుడు సెట్‌కి వెళ్తే అవమానించి వెనక్కి పంపించాడట. కోలీవుడ్ సినిమాలతో ఇండస్ట్రీకి పరిచయం అయిన నయనతార మొదటి సినిమా పార్థిబన్ దర్శకత్వంలో చేయాల్సి ఉంది. సినిమాలో ముఖ్య పాత్రకు ఎంపిక అయిన నయనతార కొన్ని కారణాల వల్ల షూటింగ్‌కి ఆలస్యం అయింది. నయనతార చెప్పిన టైంకి వెళ్లక పోవడంతో పార్థిబన్‌కి కోపం వచ్చింది. ఇంకా సినిమాల్లో నటించకుండానే ఇంత పొగరు ఏంటి, షూటింగ్‌కి ఇంత ఆలస్యం అయితే ఎలా అంటూ ఆమె మొహం మీదే మీరు ఈ సినిమాకు అక్కర్లేదు వెళ్లిపోండి అని వెనక్కి పంపించేశాడట. దాంతో ఆమె ఆ సినిమాలో ఎంపిక అయి నటించకుండానే వెనక్కి వెళ్లి పోవాల్సి వచ్చింది. ఆ సమయంలో నయనతార చాలా బాధను అనుభవించిందట. పార్థిబన్ తన సినిమా నుంచి తప్పించిన కొన్నాళ్లకే నయనతారకు అదృష్టం కొద్ది హరి దర్శకత్వంలో నటించే అవకాశం దక్కించుకుంది. సీనియర్ నటుడు శరత్ కుమార్ హీరోగా నటించిన 'అయ్యా' సినిమాతో నయనతార ఇండస్ట్రీలో అడుగు పెట్టింది. ఆ సినిమా మొదటి రోజు షూటింగ్ అనుభవాన్ని నటుడు శరత్ కుమార్ ఇటీవల ఒక కార్యక్రమంలో షేర్ చేశారు. దర్శకుడు హరి మొదటి రోజు నయనతారను మోడ్రన్ డ్రెస్‌లో చూసి ఈమె మన సినిమాకు సెట్ కాదు, వెంటనే బయటకు పంపించేయండి అంటూ తన టీం మెంబర్స్‌తో అన్నాడు. కానీ సాయంత్రం వరకు ఆమెను అక్కడే ఉంచి మరో డ్రెస్‌లో, కాస్త విభిన్నమైన మేకోవర్‌తో హరి ముందు ఉంచితే అప్పుడు ఆయన ఓకే అన్నాడు. మొదటి సినిమా చేయడం కోసం చాలా కష్టపడ్డ నయనతార ఆ వెంటనే సూపర్ స్టార్ రజనీకాంత్ చంద్రముఖి సినిమాలో నటించే అవకాశం దక్కించుకుంది. చంద్రముఖి సినిమా తర్వాత నయనతార వెనక్కి తిరిగి చూసుకోవాల్సిన అవసరం రాలేదు. తక్కువ సమయంలోనే స్టార్ హీరోయిన్‌గా ఎదిగింది. కేవలం తమిళ్‌లో మాత్రమే కాకుండా తెలుగు, హిందీ భాషల సినిమాల్లోనూ నటించడం ద్వారా స్టార్ హీరోయిన్‌గా, పాన్ ఇండియా స్టార్‌గా పేరు సొంతం చేసుకుంది. పెళ్లి చేసుకుని, ఇద్దర పిల్లలకు తల్లి అయిన తర్వాత కూడా నయనతార కెరీర్‌లో చాలా బిజీగా ఉంది. లేడీ ఓరియంటెడ్ సినిమాలతో పాటు హీరో ఓరియంటెడ్ సినిమాల్లో కమర్షియల్ పాత్రలు పోషిస్తూ బిజీగా ఉంది. ఏడాదికి రెండు మూడు సినిమాలను ప్రేక్షకుల ముందుకు తీసుకు వచ్చే విధంగా నయన్ బిజీగా ఉంది. కెరీర్ ఆరంభంలో పడ్డ కష్టంకు ప్రతిఫలంగా ఇప్పుడు ఆమె లేడీ సూపర్ స్టార్ ఇమేజ్‌ను ఎంజాయ్ చేస్తుంది.



## వరంగల్ సభ నుంచి ఇక టీఆర్ఎస్సే

వరంగల్, మార్చి 17, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కీలక నిర్ణయం తీసుకున్నారు. బీఆర్ఎస్ పేరును మార్చేందుకు పార్టీ అధినేత కేసీఆర్ సిద్ధమయినట్లు తెలిసింది. బీఆర్ఎస్ రజతోత్సవ వేడుకల సందర్భంగా ఈ ప్రకటన చేయనున్నారని సమాచారం. వరంగల్ లో తిరిగి తెలంగాణ రాష్ట్ర సమితిగా ప్రకటించనున్నారని పార్టీ వర్గాలు తెలిపాయి. ఏప్రిల్ 27వ తేదీన రజతోత్సవ వేడుకలు వరంగల్ వేదికగా జరగనున్నాయి. ఈ సభకు దాదాపు ఐదు నుంచి ఆరు లక్షల మంది కార్యకర్తలను సమీకరించాలని నిర్ణయించారు. ఈ సభలోనే బీఆర్ఎస్ నుంచి తిరిగి టీఆర్ఎస్ గా మారుతుందని ముఖ్య నేతలు చెబుతున్నారు. ఈ మేరకు కేసీఆర్ ముఖ్యనేతలతో జరిగిన సమావేశంలో తన అభిప్రాయాన్ని కూడా వెల్లడించినట్లు తెలిసింది. నేతల డిమాండ్ కూడా అదే కావడంతో దీనికి ఇక తిరుగుండదని భావిస్తున్నారు. ఇరవై ఐదో ఏట అడుగు... 2001 ఏప్రిల్ 27వ తేదీన తెలంగాణ రాష్ట్ర సమితి ఏర్పడింది. అంటే ఈ ఏడాది ఏప్రిల్ 27వ తేదీ నాటికి ఇరవై ఐదో ఏట అడుగుపెడుతుంది. ఈ ఇరవై ఐదేళ్ల కాలంలో ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొంది. 2001 నుంచి 2014 వరకూ అనేక ఎన్నికల్లో వివిధ పార్టీలతో పొత్తు పెట్టుకుని చట్ట సభల్లో చోటు దక్కించుకున్న నాటి టీఆర్ఎస్ పార్టీ ఉద్యమ పార్టీగా ఆవిర్భవించినప్పటికీ రాజకీయ పోరాటంతోనే సాధ్యమని కేసీఆర్ బలంగా నమ్మారు. రాజకీయ పోరాటాలతో పాటు లాబీయింగ్ అవసరమని భావించి ఎప్పటికప్పుడు రాజీనామాలు చేస్తూ ఉప ఎన్నికల్లో తిరిగి విజయం సాధిస్తూ తెలంగాణ సెంటిమెంట్ ను ప్రజల్లో బలంగా నింపగలిగారు. అలా దాదాపు పదమూడేళ్ల పోరాటంలో కేసీఆర్ రక్తం చిందించకుండా రాష్ట్రాన్నిసాధించగలిగారు. ఇదే సమయంలో తెలంగాణ జేఏసీని ఏర్పాటు చేసి ఉద్యమ కార్యాచరణను రూపొందించడమే కాకుండా అన్ని రాజకీయ పార్టీలను ఏకం చేయడంలో కూడా కేసీఆర్ సక్సెస్ అయ్యారు. తెలంగాణలో అందరి నోట ఏకైక నినాదం ప్రత్యేక రాష్ట్రం. ఈ నినాదాన్ని అందుకుని కేసీఆర్ ఆమరణదీక్ష చేయడంతో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం దిగి వచ్చింది. ఇలా టీఆర్ఎస్ ఉద్యమ పార్టీగా వచ్చినా తర్వాత జనం గుండెల్లో గూడుకట్టుకున్న సెంటిమెంట్ తో 2014, 2018 ఎన్నికల్లో వరసగా రెండుసార్లు అధికారంలోకి రాగలిగింది. అయితే రెండు సార్లు అధికారంలోకి రావడంతో కేసీఆర్ ఫోకస్ జాతీయ రాజకీయాలపై పడింది. ఆయన ఢిల్లీని శాసించాలనుకున్నారు 2023 ఎన్నికలకు ముందు... అదే రాష్ట్రంలో పార్టీ పాలిట శాపంగా మారిందంటారు. 2023 ఎన్నికలకు ముందు అంటే 2022 డిసెంబరు 9న తెలంగాణ రాష్ట్ర సమితిని భారత రాష్ట్ర సమితిగా మారుస్తూ కేసీఆర్ నిర్ణయం తీసుకున్నారు. పార్లమెంటు ఎన్నికల్లో గెలవాలని, మహారాష్ట్ర,ఒడిశా, ఏపీలలో సీట్లు సాధించాలనుకున్న గులాబీ బాస్ కు 2023 ఎన్నికల్లో ప్రజలు ఝలక్ ఇచ్చారు. దీంతో నేతలు కూడా ఎక్కువ మంది టీఆర్ఎస్ ను ఇంటి పార్టీగా భావించారని, ఈ నేపథ్యంలోనే ఈ ఏడాది ఏప్రిల్ 27వ తేదీన వరంగల్ లో జరిగే బహిరంగ సభలో తిరిగి బీఆర్ఎస్ ను టీఆర్ఎస్ గా మార్చడానికి ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలిసింది.

## అధ్వాన్నంగా మారుతున్న ఓఆర్ఆర్ నిర్వహణ

హైదరాబాద్ , మార్చి 17, (న్యూస్ పల్స్)ఔటర్ రింగ్ రోడ్డు.. హైదరాబాద్ నగరానికి మణిహారం. నగరంలో ట్రాఫిక్ తగ్గించి, సాఫీగా వెళ్లేందుకు దీన్ని నిర్మించారు. గతంలో హెచ్ఎండీఏ పర్యవేక్షణలో ఉన్నప్పుడు బాగుండేది. కానీ ప్రస్తుతం పరిస్థితి మారిపోయింది. ఫలితంగా నిత్యం వేలాదిమంది వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.హైదరాబాద్ ఔటర్ రింగ్ రోడ్డుపై ప్రయాణం.. రోజురోజుకూ ప్రమాదకరంగా మారుతోంది. స్పీడ్ కంట్రోల్, ఇతర సమాచారం తెలిపే డిజిటల్ సైన్ బోర్డులు పని చేయడం లేదు. ఫలితంగా వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఏ లైన్లలో ఏ వాహనాలు వెళ్లాలో తెలియక.. ప్రమాదాలకు గురవుతున్నారు. అయినా సంబంధింత అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదు.హైదరాబాద్ మహానగరం చుట్టూ.. 158 కిలో మీటర్ల మేర ఔటర్ రింగ్ రోడ్డు ఉంది. దీని పర్యవేక్షణ బాధ్యత గతంలో హెచ్ఎండీఏ ఆధ్వర్యంలో ఉండేది. ఆ తర్వాత ప్రైవేటు సంస్థకు 30 ఏళ్లపాటు బీఆర్ఎస్ ప్రభుత్వం లీజుకిచ్చింది. దీనిపై ప్రస్తుతం నిత్యం ఒకటిన్నర లక్షల వాహనాలు ప్రయాణిస్తున్నాయి. నెలకు దాదాపు రూ.70 కోట్ల వరకు టోల్ వసూలవుతోంది. అయినా నిర్వహణ సక్రమంగా లేదనే విమర్శలు ఉన్నాయి.8 వరుసలతో ఈ రోడ్డు ఉండగా.. మధ్య నుంచి తొలి 2 వరుసల్లో 120 కిలోమీటర్ల వేగంతో వాహనాలు వెళ్లాలి. తర్వాత రెండు లైన్లలో 80 కిలోమీటర్ల వరకే వేగ పరిమితి ఉంది. ఈ సమాచారాన్ని వాహనదారులకు తెలిసేలా గతంలో రోడ్డు మధ్యలో సైన్ బోర్డులు ఏర్పాటు చేశారు. అలాగే.. వచ్చే ఇంటర్‌ఛేంజ్ పేరు, ఎక్కడ దిగితే ఎటువైపు వెళ్లొచ్చు వంటి సమాచారం ఇందులో పొందుపర్చారు.రాత్రి సమయంలో కనిపించేలా ఫ్లడ్‌లైట్లు అందుబాటులోకి తెచ్చారు. స్పీడ్ కంట్రోల్ కోసం పోలీసుల ఆధ్వర్యంలో పహారా ఉంది. కానీ.. చాలా ప్రాంతాల్లో సైన్ బోర్డులు పనిచేయడం లేదు. భారీ వాహనాలు తొలి రెండు లైన్లలోకి వచ్చేస్తున్నాయి. ఫలితంగా తరుచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. స్పీడ్ గన్ల వ్యవస్థ నామ మాత్రంగానే ఉంది. ఎక్కడపడితే అక్కడ రోడ్డుపక్కన భారీ వాహనాలు నిలిపేస్తున్నారు. ఈ కారణంగా వెనుక నుంచి వేగంగా వస్తున్న వాహనాలు.. దగ్గరకు వచ్చే వరకు అవి కనిపించక ప్రమాదాలు జరుగుతున్నాయి.లైన్లతో ఈ రింగ్ రోడ్డు నిర్మించినా.. వాహనదారులకు తిప్పలు తప్పడం లేదు. అప్పుడప్పుడు ఫాస్టాగ్ పనిచేయక టోల్‌బూత్‌ల వద్ద వాహనాలు నిలిచిపోతున్నాయి. 3 సెకన్లలోపే స్కానింగ్ ప్రక్రియ పూర్తి కావడం లేదు. దీంతో వెనక వచ్చే వాహనాలకు ఇబ్బందులు తప్పడం లేదు. ఇప్పటికైనా దీని నిర్వహణపై ఉన్నతాధికారులు దృష్టి సారించాలని వాహనదారులు కోరుతున్నారు. హెచ్ఎండీఏ ఆధ్వర్యంలో ఉన్నప్పుడే నిర్వహణ బాగుండేదని చెబుతున్నారు.

## జూబ్లీహిల్స్ లో కారు బీభత్సం

హైదరాబాద్,జూబ్లీహిల్స్ లో కారు బీభత్సం సృష్టించింది. కృష్ణానగర్ వైపు నుంచిజూబ్లీహిల్స్ చెక్ పోస్ట్ వైపు నకు వెళ్తూ రోడ్డు మధ్యలోని మెట్రో ఫిల్లర్ డివైడర్ ను క్యాబ్ కారు ఢీకొట్టింది.

కారు డ్రైవర్ అతివేగంతో.. అజాగ్రత్తతో డ్రైవింగ్ చేసాడు. ఘటనలో కారు వెనుక చక్రం ఊడింది. కారు డ్రైవర్ కు తీవ్ర గాయాలు కావడంతో ఆసుపత్రికి తరలించారు. మద్యం మత్తులో కారు డ్రైవ్ చేసి ఉంటాడనే అనుమానం. మెట్రో ఫిల్లర్ డివైడర్ ను ఢీకొట్టి కారు రోడ్డుకు అడ్డంగా వుండిపోయింది.

# సిఎం కార్యాలయం నుండి వచ్చిన అర్జీల పరిష్కారంలో జాప్యం చేయకూడదు

### రెవెన్యూ సదస్సుల అర్జీల పరిష్కారం పూర్తి కావాలి

### జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

కర్నూలు(విజయ సారథి):సిఎం కార్యాలయం నుండి వచ్చిన అర్జీల పరిష్కారంలో జాప్యం చేయకూడదని, పెండింగ్ లో ఉన్న అర్జీలను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు.. సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్ - పిజిఆర్ఎస్) కార్యక్రమం ద్వారా కలెక్టర్ ప్రజల నుండి వినతులను స్వీకరించారు.. ఫిర్యాదుల స్వీకరణ అనంతరం కలెక్టర్ ఫిర్యాదుల పరిష్కారంపై అధికారులతో సమీక్షించారు.. పత్తికొండ ఆర్డీఓకు సంబంధించి 10, సబ్ కలెక్టర్ ఆదోని కి సంబంధించి 16, కర్నూలు ఆర్డీఓకు సంబంధించి 15, డిఎస్ఓకు సంబంధించి 3, ఎడి సర్వే కు సంబంధించి 2, డీఆర్డిఎ పిడి కు సంబంధించి 2, జిల్లా పరిషత్ సీఈఓ, డిఎంహెచ్ఓ, డి పి ఓ, గిరిజన సంక్షేమ శాఖ, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్,, జిల్లా రిజిస్ట్రార్, హౌసింగ్ పిడి లకు సంబంధించి ఒక్కొక్క దరఖాస్తు పెండింగ్ లో ఉన్నాయని, వెంటనే వీటిని పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు..రెవెన్యూ శాఖ లో ఎక్కువగా పెండింగ్ ఉన్నాయని, పరిష్కారంపై శ్రద్ధ చూపాలని, జాప్యం చేయకూడదని కలెక్టర్ ఆదోని సబ్ కలెక్టర్, ఆర్డీవో లను ఆదేశించారు..ఈ అంశంపై సంబంధిత అధికారులతో మాట్లాడి, వేగంగా పరిష్కరించే విధంగా దృష్టి సారించాలని కలెక్టర్ డిఆర్ఓ ను ఆదేశించారు.... రెవెన్యూ సదస్సుల అర్జీల పరిష్కారం పూర్తి కావాలని కలెక్టర్ తహసీల్దార్ లను ఆదేశించారు..రెవెన్యూ సదస్సులలో వచ్చిన అర్జీలకు సంబంధించి కృష్ణగిరి తహసిల్దార్ వద్ద 43, కర్నూలు ఆర్డీఓ వద్ద 37, పత్తికొండ ఆర్డిఓ వద్ద 12, మద్దికెర తహసిల్దార్ వద్ద 11, ఓర్వకల్లు తహసిల్దార్ వద్ద 9 అర్జీలు పెండింగ్ లో ఉన్నాయని, అలాగే మిగిలిన మండలాల్లో కూడా సింగిల్ డిజిట్ లో పెండింగ్ ఉన్నాయని, వాటిని త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తహశీల్దార్లను ఆదేశించారు... సచివాలయాల ద్వారా నిర్వహించే పనులను వేగవంతంగా పూర్తి చేయాలి సచివాలయాల ద్వారా నిర్వహించే పనులను పెండింగ్ లేకుండా వేగవంతంగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని మండల స్పెషల్ ఆఫీసర్ లను ఆదేశించారు..మండల స్పెషల్ ఆఫీసర్లు మండలాలకు వెళ్లి, ఆధార్ వెరిఫికేషన్ తదితర కార్యక్రమాలకు సంబంధించి ఆయా మండలాల్లో, సెక్రటేరియట్ వారీగా పెండింగ్ లో ఉన్న వివరాలపై సమీక్షించి సాయంత్రం లోపు నివేదిక అందచేయాలని ఇవ్వాలని కలెక్టర్ మండల స్పెషల్ ఆఫీసర్ లను ఆదేశించారు... ఆధార్ వెరిఫికేషన్ కు సంబంధించి 3 వేల 700 పెండింగ్ లో ఉన్నాయని, ఏ సెక్రటేరియట్ నుండి పెండింగ్ ఉన్నాయో చూసి, వారిపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.. పెద్దకడబూరు, కోసిగి, కౌతాళం, తుగ్గలి, సి. బెళగల్, హోళగుంద మండలాలు చాలా వెనుకబడి ఉన్నాయన్నారు.. ఈ అంశాలపై 90 రోజుల



నుండి సమీక్ష నిర్వహిస్తున్నామని, అయినప్పటికీ కొన్ని మండలాలు వెనుకబడి ఉండడం పట్ల కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు..సచివాలయం వారీగా సమీక్షించి, మూడు నెలల్లో పురోగతి చూపకపోతే, వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ మండల స్పెషల్ ఆఫీసర్లను ఆదేశించారు... మండల స్పెషల్ ఆఫీసర్ లు తరచు మండలాలకు వెళ్లి, సమీక్షలు నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. జడ్పీ సీఈవో, డీపీఓ కూడా ఈ అంశంపై సమీక్షించాలని కలెక్టర్ ఆదేశించారు..సమావేశంలో జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య, అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి, డిఆర్ఓ సి.వెంకట నారాయణమ్మ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ బికె.వెంకటేశ్వర్లు, జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక నడిగడ్డ లోని రాయల్ ఇంగ్లీషు మీడియం స్కూల్ ఆధ్వర్యంలో 500ల ఈద్ కీట్ల పంపిణీ కార్యక్రమం




నంద్యాల(విజయ సారథి):తాహెరా హెల్త్ అండ్ ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో రాయల్ స్కూల్ యాజమాన్యం వారు డాక్టర్ వి. యాఖుబ్ మరియు వారి సోదరులు వి. ఇసాక్ వలి రమదాన్ నెల సందర్భంగా నిరుపేద ప్రజలకు వారు జకాత్ రూపంలో 500 ఈద్ కిట్ల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. డాక్టర్ వి యాకుబ్, అతవుల్లా ఖాన్ గారు మాట్లాడుతూ ఇస్లాం ధర్మానుసారం సంపాదించినా మొత్తం నుండి జకాత్ తీయవలసివుంటుంది కావున ఈ జకాత్ రూపంలో తీసిన డబ్బుతో గత 15 సంవత్సరాలుగా నిరుపేద కుటుంబాలకు ఈద్ కిట్లను పంపిణి చేయటం ఆనాయితీగా జరుగుతుందని దీని ఫలితంగా పేద కుటుంబాలు కూడా అందరిలాగే పండుగను తాహెరా హెల్త్ అండ్ ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో రాయల్ స్కూల్ యాజమాన్యం వారు డాక్టర్ వి. యాఖుబ్ మరియు వారి సోదరులు వి. ఇసాక్ వలి రమదాన్ నెల సందర్భంగా నిరుపేద ప్రజలకు వారు జకాత్ రూపంలో 500 ఈద్ కిట్లను పంపిణీ చేశారుకార్యక్రమంలో ముఖ్య అతిథిగా ముస్లిం మాతాపెద్దలు శ్రీ అబ్దుల్ హాది మరియు ఎస్డిపి ఐపార్లమెంట్ నాయకులు అతవుల్లా ఎస్డిపి నంద్యాల పట్టణ అధ్యక్షులు ఏజాజ్ షరీఫ్ గారు పాల్గోన్నారు వారి చేతులమీదుగా పేద ప్రజలకు అందజేశారు... ప్రముఖ ముస్లిమ్ మత పెద్దలు, మౌలానా అబ్దుల్ హాది, గారు మాట్లాడుతూ గత పన్నెండు సంవత్సరాలుగా వీరు ఈ చేస్తున్న సేవలు అభినందించ దగినవని అల్లా కృప ఆశీస్సులు వీరిపై ఎల్లవేళలా ఉండాలని తెలిపాం. ఈ కార్యక్రమంలో రాయల్ ఉనారాయణ స్కూల్ అధినేత వి.ఇషాక్ వలి,ఖ జాహుస్సేన్ యూసుబ్ నావభారత్ హుస్సేన్ ,శ్రీ సాయి వాణి స్కూల్ కరస్పాండెంట్ హుస్సేన్ భాష , ఉపాధ్యాయని ఉపాధ్యాయులు మరియు బంధు మిత్రులు పాల్గోన్నారు.

# ప్రజలకు పులుల టెన్షన్

వరంగల్ , మార్చి 17, జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రజలకు పులుల టెన్షన్ పట్టుకుంది. అటవీ ప్రాంతంలోని గ్రామాల శివార్లలో పులి సంచరిస్తున్న ఆనవాళ్లు కనిపించడం, అడపాదడపా మూగ జీవాలపై అటాక్ చేస్తుండటంతో అక్కడి ప్రజలు బయటకు వెళ్లాలంటేనే జంకుతున్నారు. రెండు పులుల సంచారం జనాలను కలవరానికి గురిచేస్తోంది.జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ ఏజెన్సీ ప్రాంతంలో ఆడ పులి సంచరిస్తున్నట్లు తెలుస్తోంది. మండలంలోని అన్నారం క్రాస్ బీరసాగర్ పోచమ్మ ఆలయం వద్ద రెండు రోజుల కిందట కొంతమంది వాహనదారులు పులిని చూసినట్టు చెబుతున్నారు. అటుగా వచ్చిన పులిని గమనించి, గ్రామస్థులకు సమాచారం చేరవేయగా.. ఆ విషయం కాస్త వైరల్ అయ్యిందిగ్రామస్థులు సంబంధిత అటవీ శాఖ అధికారులకు సమాచారం ఇచ్చారు. అధికారులు వెంటనే రంగంలోకి దిగారు. స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు అటవీ శాఖ అధికారులు అక్కడకు చేరుకుని, గ్రామస్థుల నుంచి వివరాలు సేకరించారు. పులి జాడను కనుగొనే ప్రయత్నాలు మొదలు పెట్టారు. ముఖ్యంగా పులి పాద ముద్రలను గుర్తించారు. మహదేవపూర్ అటవీ ప్రాంతంలో సంచరిస్తుంది ఆడ పులిగా భావిస్తున్నారు. పులిని గుర్తించేందుకు అటవీ ప్రాంతంలో నాలుగు సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. తరచూ పులి కదలికలతో మహదేవపూర్ మండల ప్రజలు ఆందోళన చెందుతున్నారు.ఓ వైపు మహదేవపూర్ ఏజెన్సీ ఏరియాలో ఆడపులి సంచరిస్తుండగా.. భూపాలపల్లి, కాటారం మండలాల్లో మగపులి తిరుగుతుండటంతో జనాలు భయాందోళన చెందుతున్నారు. శుక్రవారం పులి కదలికలను గుర్తించిన కొందరు స్థానికులు.. అటవీ శాఖ అధికారులకు సమాచారం చేరవేయడంతో వెంటనే జిల్లా ఫారెస్ట్ ఆఫీసర్లు కాటారం, భూపాలపల్లి మండలాల్లో పర్యటించారు. అక్కడున్న పులి అడుగులను గుర్తించి, దానిని మగపులి గా భావిస్తున్నారు.మహదేవపూర్, కాటారం మండలాల్లో సంచరించేది ఒకటే పులి అని భావించారు. కానీ అక్కడున్న అడుగులు, ఇక్కడున్న అడుగులకు సరిపోలకపోవడంతో రెండు పులులు సంచరిస్తున్నట్టుగా నిర్ధారణకు వచ్చారు. కాటారం మండలంలో పులి అడుగులు గుర్తించి, అది మగపులిగా తేల్చారు. ఆ పులి కాటారం మండలం మేడిపల్లి, కొత్తపల్లి మీదుగా భూపాలపల్లి మండలం రాంపూర్, కమలాపూర్ గ్రామ శివార్లలో సంచరిస్తుండటంతో.. అటు గ్రామస్థులతో పాటు ఆఫీసర్లు కూడా అలర్ట్ అయ్యారు.జిల్లాలో రెండు వైపులా రెండు పులులు సంచరిస్తుండటంతో కాటారం, మహదేవపూర్ మండలాల్లో టెన్షన్ వాతావరణం కనిపిస్తోంది. జనాలు బయటకు వెళ్లాలంటే జంకుతున్నారు. కనీసం పశువులను మేతకు తీసుకెళ్లాలన్నా భయాందోళన చెందుతున్నారు. పులుల సంచారం నేపథ్యంలో అటవీ శాఖ అధికారులు అప్రమత్తమయ్యారు. సమీప గ్రామాల ప్రజలను అలర్ట్ చేసే పనిలో పడ్డారు. అటవీ ప్రాంతాల్లోకి పశువుల కాపరులు ఎవరూ వెళ్లొద్దని సూచిస్తున్నారు.పంట పొలాల వద్ద కరెంట్ తీగలు, ఉచ్చులు పెట్టొద్దని, ఒకవేళ ఎవరైనా పులులను హాని కలిగిస్తే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరికలు జారీ చేశారు. ఒకవేళ ఎవరికైనా పులి ఎదురైతే దాని కళ్లలోకి నేరుగా చూడొద్దని, వెనక్కి తిరగకుండా వెనక్కి నడవాలని సూచించారు. ఎట్టి పరిస్థితుల్లో పరుగెత్తకూడదని, పెద్ద శబ్ధం చేస్తూ ఉండాలని సూచించారు. ఎవరికైనా పులి కనిపిస్తే వెంటనే అటవీశాఖ అధికారులకు సమాచారం అందించాలని సూచిస్తున్నారు

## కబ్జాదారులపై చర్యలు తీసుకొని న్యాయం చేయండి



కర్నూలు(విజయ సారథి):జోహారాపురం గ్రామ శివారులో 70/ఆర్1 సర్వే నెంబర్ గల భూమిలో కంభగిరి అనే వ్యక్తి మరియు చెన్నయ్య అనే వ్యక్తులపై పట్టా పాసుబుక్, రెవిన్యూ రికార్డు హైకోర్టు అర్డర్లు అన్ని కల్గి వున్నప్పటికి వైసీపీ పార్టీ కి చెందిన చిన్నబాబు. శ్రీదేవి. అక్బర్ అలీ అక్రమంగ మా భూమిలో కొట్టాలు వేసుకొని. రెవిన్యూ అధికారుల అండతో భూమి కబ్జా చేశారని అన్నారు మా స్థలం లో కి మమ్మలిరానివ్వకుండా చంపుతామంటూ బెదిరింపులకు పాలుపడుతున్నారాని ప్రభుత్వ ఆధికారులు చొరవ తీసుకొని మాస్థలం మాకు కేటాయించాలని స్థలం యజమాని తెలిపారు. అప్పటి జోహారాపురం వీఆర్వో మహేశ్వరరెడ్డి. కర్నూలు అర్బన్ మండలం సర్వేర్ విజయ్ కుమార్. ఆర్ఐ శ్రీనివాసులు రెడ్డి. డివిజన్ సర్వేర్ సుబ్బారెడ్డి. జోహారాపురం వీఆర్ఏ మహేశ్వరీ భూమినీ కాజేసేందుకు 2013 లో పొజిషన్ సర్టిపికెట్లు ఇచ్చినట్టు పాత తేదీలు వేసి నకిలీ సర్టిఫికెట్లు సృష్టించారని ఆవేదన వెక్తపరచిందివిరిపై గతంలో కూడా హోసింగ్ బోర్డు కాలానివాసులు జిల్లా కలెక్టర్ జాయింట్ కలెక్టర్ కు మరియు డిస్ట్రిక్ట్ రెవిన్యూ ఆఫీసర్ గారికి మరియు ప్రజా ప్రతినిధులకు కూడా పిర్యాదు చేశామన్నారు.

## ఇక తెలంగాణలో కూటమి ఎంట్రీ...

హైదరాబాద్, మార్చి 17, జయకేతనం పేరిట పిఠాపురంలో జరిగిన జనసేన ఆవిర్భావ సమావేశంలో పవన్ కల్యాణ్ చాలా విషయాలపై స్పందించారు. ప్రత్యర్థుల విమర్శలకు కౌంటర్ ఇస్తూనే పార్టీ భవిష్యత్ కార్యచరణపై స్పష్టమైన సంకేతాలు పంపారు. రేపటి భవిష్యత్‌లో తెలంగాణ, తమిళనాడులో పోటీ ఖాయమనేలా పవన్ ప్రసంగం సాగింది. తెలంగాణలోకి ఎంట్రీ అవ్వడానికి బీజేపీ చాలా ప్రయత్నాలు చేస్తోంది. ఆ ప్రయత్నాలు ఫలించేలా గతేడాది ఎంపీ ఎన్నికల్లో మంచి ఫలితాలు సాధించింది. ఈ మధ్య ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూడా అనూహ్యంగా పుంజుకుంది. ఇప్పుడు తన ఫోకస్ లోకల్‌బాడీ ఎన్నికలపై పెట్టింది. ఈ టైంలో పవన్ కల్యాణ? చేసిన ప్రసంగం ఆసక్తి? రేపిస్తోంది. జనసేనాని తన ప్రసంగాన్ని తెలంగాణ ప్రజాకవి దాశరథి కృష్ణమాచార్య చెప్పిన పంక్తులతో ప్రారంభించారు. "రుద్రవీణ వాయిస్తా....అగ్నిధార కురిపిస్తా... తిరుగుబాటు జెండా ఎగురేస్తా... దుష్టపాలన నుంచి విముక్తి కలిగిస్తా" అనేదే జనసేనకు బలమని చెప్పుకొచ్చారు. జనసేన పుట్టింది తెలంగాణలోనేని గుర్తు చేశారు. గద్దర్ గురించి ప్రస్తావించారు. గతంలో ఎంఐఎం చేసిన కామెంట్స్‌ను తప్పుపట్టారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్శిటీ ప్రొఫెసర్ శ్రీపతి రాముడి సభపైకి పిలిచి సన్మానం చేశారు. తెలంగాణ తనకు పునర్జన్మ ఇచ్చిందని జనసేనాని చెప్పుకొచ్చారు. ప్రజారాజ్యం టైంలో విద్యుత్ షాక్ తగిలితే కొండగట్టు ఆంజనేయస్వామి దయతో బతికానంటూ గుర్తు చేశారు. చాలా అంశాల్లో తెలంగాణతో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేస్తున్నారు. దీంతో తెలంగాణలో పార్టీ విస్తరణ ఖాయమేనంటూ సంకేతాలు ఇచ్చారు.ఆంధ్రప్రదేశ్‌లో అనుసరించిన ఫార్ములా తెలంగాణలో కూడా కూటమి అనుసరించనుందని ఎప్పటి నుంచో పుకార్లు వస్తున్నాయి. టీడీపీ సైలెంట్‌గా నాయకులను సిద్ధం చేస్తోంది. వివిధ పార్టీల్లో ఉన్న నాయకులతో సంప్రదింపులు జరుగుతున్నట్టు విశ్లేషణలు కూడా వినిపిస్తున్నాయి. బీజేపీ ఎలాగో ఇక్కడ స్ట్రాంగ్ అయ్యేందుకు రెడీ అవుతుంది. ఇప్పుడు జనసేన కూడా సిగ్నల్ ఇచ్చేశారు. దీంతో మరికొన్ని రోజుల్లో ఏపీలో విజయం సాధించిన కూటమిని తెలంగాణలో చూడబోతున్నామనే వాదన బలపడుతోంది.స్థానిక సంస్థల ఎన్నికల నాటికే తెలంగాణలోకి ఎంట్రీ ఇవ్వాలని చూస్తున్నారు. ఇవి చిన్న ఎన్నికలే అయినా పార్టీ బలోపేతానికి చాలా ఉపయోగపడతాయి. అందుకే ఆ ఎన్నికల్లో పోటీ చేయాలని బీజేపీ, టీడీపీ, జనసేన భావిస్తున్నట్టు సమాచారం.

# ప్రజా సమస్యల పరిష్కార వేదిక అర్జీలను నాణ్యతగా పరిష్కరించాలి

**వేసవికాలంలో తాగునీటికి ప్రజలకు, పశువులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా గట్టి చర్యలు తీసుకోవాలి**

**ధర్తీ ఆబా జన్ జాతీయ గ్రామ ఉత్కర్ష్ అభియాన్ పథకం పూర్తిస్థాయిలో అమలు చేయండి**

**జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్.**

అనంతపురం(విజయ సారథి):అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో సోమవారం నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుంచి జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ ఆర్జీలను స్వీకరించారు.జిల్లా కలెక్టర్ తో పాటు ప్రజల నుంచి అర్జీలను స్వీకరించే కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, అసిస్టెంట్ కలెక్టర్ వినూత్న, డిఆర్ఓ ఏ.మాలోల, ఫారెస్ట్ సెటిల్మెంట్ ఆఫీసర్ జి.రామకృష్ణారెడ్డి, డిప్యూటీ కలెక్టర్ లు తిప్పేనాయక్, ఆనంద్, రామ్మోహన్, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి 380 ఆర్జీలను జిల్లా కలెక్టర్ స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రజా సమస్యల పరిష్కార వేదిక అర్జీలను నాణ్యతగా పరిష్కరించాలని ఆదేశించారు. ఈ వేసవికాలంలో ఎక్కడ తాగునీటి సమస్య లేకుండా చూడాలని ఎక్కడైనా తాగునీటి పైప్లైన్లు పగిలితే వెంటనే అవసరమైన చోట మరమ్మతులు చేసే విధంగా చూడాలని, ఎక్కడ తాగునీటి కలుషితం కాకుండా తగు చర్యలు తీసుకోవాలన్నారు. అవసరమైన చోట్ల నీటి పరీక్షలు నిర్వహించాలని, పంచాయతీ, మున్సిపాలిటీ, ఆర్డబ్ల్యూఎస్, అగ్నిమాపక, తదితర శాఖల అధికారులు వైద్యాధికారులతో సమన్వయం చేసుకొని ముందుకు సాగాలని తెలియజేశారు. వైద్య ఆరోగ్య శాఖ వారు ఆశా వర్కర్లు, ఏఎన్ఎంల వద్ద ఓఆర్ఎస్ పాకెట్లు, అత్యవసర మందులు తగినన్ని ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని, అలాగే వైద్య సిబ్బంది అందుబాటులో ఉండి ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అన్ని చర్యలు తీసుకోవాలని వైద్యాధికారులకు సూచించారు. అలాగే బస్టాండ్లు ఆసుపత్రులు, రైతు బజార్, దేవాలయాలు, మీసేవ, ముఖ్యమైన కూడళ్లలో తాగునీటి సౌకర్యం కల్పించే విధంగా చూడాలని, పంచాయతీ, మున్సిపల్ అధికారులకు సూచించారు. పశువులకు నీటి సౌకర్యాలను కల్పించేందుకు గ్రామపంచాయతీ లేదా మండల, ఎన్ఆర్ఈజీఎస్ నిధుల నుండి చేసే అవకాశం ఉందా లేక నిధుల కొరత ఉంటే వెంటనే అధికారులు తన దృష్టికి తీసుకురావాలని, ఎలాంటి ఇబ్బంది లేకుండా నిధులు మంజూరుకు తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. వాతావరణ పరిస్థితులని, ఉష్ణోగ్రత వివరాలను ఎప్పటికప్పుడు ప్రసార మాధ్యమాలలో తెలియజేయాలని డిఐపిఆర్ఓకి ఆదేశించారు. కేంద్ర ప్రభుత్వం ధర్తీ ఆబా జన్ జాతీయ గ్రామ ఉత్కర్ష్ అభియాన్ పథకం కింద గిరిజనుల గ్రామాలను బాగు చేయాలని ప్రతి జిల్లాకు 3 నుంచి 5 గ్రామాలను ఎంపిక చేసి అన్ని రకాల ఆరోగ్యం, విద్య, అంగన్వాడి సౌకర్యం ఇలా అనేక మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేసి గిరిజనులకు ప్రయోజనం చేకూర్చి, జీవనోపాధి అవకాశం కల్పించడం లక్ష్యంగా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో గుండాల తాండా, వెంకటంపల్లి చిన్న తాండా, వెంకటం పల్లి పెద్దతండా మరియు చిన్నవరం, నాగులగుడ్డం, నాగుల గుడ్డం తాండా గ్రామాలు ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు.గ్రామంలో ప్రధానమంత్రి ఆవాస్ యోజన ధర్తీ ఆబ కింద, పిఎంఏవై 2.0 పథకం కింద పనులను ఇళ్లు నిర్మాణాలు త్వరితగతిన చేపట్టాలని, తండాలలో ఇంటర్నల్ రోడ్లను ఏర్పాటు చేయాలని, ఇంటికి, పొలానికి విద్యుత్ కనెక్షన్స్, జల్ జీవన్ మిషన్ కింద ప్రతి ఇంటికి కొళాయిలు, సోలార్ ప్యానల్స్ ని రూఫ్ టాప్ లు ఏర్పాటు చేసుకోవడం, సంపూర్ణంగా హెల్త్ చెకప్ పూర్తిచేయాలని, ఆయుష్మాన్ భారత్ కార్డులను త్వరితగతినిచ్చే విధంగా చూడాలని, అలాగే సికిల్ సెల్ వ్యాధి సంబంధించి టెస్ట్ లను ఎందుకు పూర్తి చేయలేదని అడిగారు. సికిల్ సెల్ కిట్స్ అందుబాటులో లేవని తెలుపగా సంబంధిత అధికారుల నుండి కిట్స్ త్వరితగతిన తెప్పించుకుని పూర్తిచేయాలని క్రమశిక్షణ, నిబద్ధతతో పనులు చేయాలని సంబంధిత అధికారులకు తెలిపారు. గిరిజనులకు ప్రతి ఇంటికి గ్యాస్ సిలిండర్ పంపిణీ చేసేందుకు తగు చర్యలు తీసుకోవాలని, వెంకటంపల్లి చిన్నతండా మరియు పెద్దతండా మరియు నాగులంగుడ్డం తాండాలకు రెండు అంగన్వాడీ బిల్డింగులకు నిధులు మంజూరు కొరకు నివేదికలు పంపడం జరిగిందని, వాటిని త్వరితగతిన మంజూరు కొరకు చర్యలుతీసుకోవాలని ఐసిడిఎస్ అధికారులను సూచించారు. గిరిజన పిల్లలకు (రూం)హాస్టల్, పాఠశాలల మరమ్మత్తుల కొరకు నిధుల మంజూరు కొరకు నివేదికలు తయారు చేసి పంపాలన్నారు. ఆయుష్ డిపార్ట్మెంట్ వారు పోషణ వాటిక న్యూట్రిషన్ గార్డెన్ ఏర్పాటు, నైపుణ్య శిక్షణ, వ్యవసాయం, ఉద్యాన వ్యవసాయం, వాటి కింద కింద డ్రిప్ ఇరిగేషన్ పంపిణీ, పశుసంవర్ధక శాఖ ప్రధానమంత్రి ఉపాధి కల్పన పథకం అమలు, పంచాయతీరాజ్ శాఖ ద్వారా స్థానిక ప్రజా ప్రతినిధులకు శిక్షణ పూర్తి చేయడం జరిగిందని, జిల్లా పర్యాటక శాఖ వారికి మూడు గ్రామాలు పర్యాటక మౌలిక సదుపాయాల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. కేంద్ర ప్రభుత్వం ధర్తీ ఆబ పథకం పకడ్బందీగా అమలు చేసి గిరిజన తండాలు అభివృద్ధి చెందే విధంగా చూడాలని అధికారులకు ఆదేశించారు.అనంతరం అనంత సుస్థిర వ్యవసాయ వేదిక వారి ఆధ్వర్యంలో మారుతున్న వాతావరణ నేపథ్యంలో 'మన వ్యవసాయం, పంటలు, వంటలు, ఆరోగ్యం' పోస్టర్ మరియు పాంప్లెట్ ను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలోని కొన్ని స్వచ్ఛంద సంస్థల సముదాయంతో వ్యవసాయ పరిశోధన సంస్థలు అగ్రికల్చర్ రిసెర్చ్ స్టేషన్, కృషి విజ్ఞాన కేంద్రం, వ్యవసాయ విశ్వవిద్యాలయము, వ్యవసాయ పరిశోధనా కేంద్రం, నాబార్డు కలిసి సంయుక్తంగా ఒక వేదికగా ఏర్పడి 2024 జనవరి నెలలో "మన పంటలు మన వంటలు" అనే కార్యక్రమాన్ని మూడు -రోజులపాటు విజయవంతంగా



నిర్వహించినాయి. దీని కొనసాగింపుగా ఈ సంవత్సరం కూడా ఇవే ప్రభుత్వ, ప్రభుత్వేతర సంస్థలతో కలిసి 2025 మార్చి 22 నుండి 24 తేదీలలో మారుతున్న వాతావరణ నేపథ్యంలో మన వ్యవసాయం, పంటలు, వంటలు, ఆరోగ్యం అనే నివాదంతో అనంత సుస్థిర వ్యవసాయ వేదికగా కలిసి ఈ కార్యక్రమాన్ని నిర్వహించతలపెట్టినాయి. 22న ప్రకృతి వ్యవసాయంపై సదస్సు, 23న పంటలు, వంటలు ఆరోగ్యంపై సదస్సు 24న మారుతున్న వాతావరణం పరిస్థితులు - వ్యవసాయంపై అని ముఖ్యమైన కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని, ప్రతిరోజు 1,000 మంది రైతులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, శాస్త్రవేత్తలు పాల్గొననున్నారని, వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు కళాకారుల బృందం చే పల్లె పాటలు, కోలాటం మరియు చెక్కభజన ప్రదర్శనలు నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమానికి అందరూ పాల్గొని విజయవంతం చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ రామచంద్రారెడ్డి, సిపిఓ అశోక్ కుమార్, డిఆర్డిఏ పిడి ఈశ్వరయ్య, జిల్లా వ్యవసాయ అధికారి ఉమామహేశ్వరమ్మ, హౌసింగ్ పిడి సైలజ, ఐసిడిఎస్ పిడి నాగమణి, డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, డా.ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్ట్ జిల్లా కోఆర్డినేటర్ డా.కిరణ్ కుమార్ రెడ్డి,ఎల్డిఎం నర్సింగరావు, మార్కెటింగ్ ఎడి సత్యనారాయణ చౌదరి, డిపిఓ నాగరాజు నాయుడు, డిటిడబ్ల్యుఓ రామాంజనేయులు, బిసి వెల్ఫేర్ డిడి కుష్బూ కొఠారి, జిల్లా మైనార్టీ వెల్ఫేర్ ఆఫీసర్ రామసుబ్బారెడ్డి, వికలాంగుల సంక్షేమ శాఖ ఏడి వినోద్, సోషల్ వెల్ఫేర్ జెడి రాధిక, జిల్లా సైనిక సంక్షేమ శాఖ అధికారి తిమ్మప్ప, డ్వామా పీడీ సలీమ్ భాష, పిఆర్ ఎస్ఈ జహీర్ అస్లాం, జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ శ్రీధర్, ఆర్టీసీ ఆర్ఎం సుమంత్, ఏపీ ఎస్పీడీసీఎల్ ఎస్సీ శేషాద్రి శేఖర్, జిల్లా సర్వజన ఆస్పత్రి సూపరింటెండెంట్ డా.వెంకటేశ్వరరావు, సర్వే ఏడి రూప్ల నాయక్, డిఈఓ ప్రసాద్ బాబు, పశు సంవర్ధక శాఖ జెడి వెంకటస్వామి, డీసీఓ అరుణకుమారి, హార్టికల్చర్ డీడీ నరసింహారావు, ఫిష్ రీస్ డిడి శ్రీనివాస్ నాయక్, కలెక్టరేట్ ఏఓ అలెగ్జాండర్, పిజిఆర్ఎస్ తహసీల్దార్ వాణిశ్రీ, కలెక్టరేట్ సూపరింటెండెంట్ లు, ఆయా శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## అర్జీదారులకు నాణ్యమైన పరిష్కారం చూపాలి

**అధికారులు అర్జీదారుల సమస్యలపై నిర్లక్ష్యం వహించరాదు**

**జిల్లా జాయింట్ కలెక్టర్ అదితి సింగ్.**

కడప(విజయ సారథి):ప్రజాసమస్యల పరిష్కార వేదిక ద్వారా అందిన అర్జీలకు త్వరితగతిన నాణ్యమైన పరిష్కారాన్ని అందించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ అన్ని శాఖల అధికారులను ఆదేశించారు.సోమవారం సభ భవన్ లో ఏర్పాటు చేసిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పిజిఆర్ఎస్) లో జిల్లా జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు .. క్షేత్ర స్థాయికి స్వయంగావెళ్లి క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి, అర్జీదారుడు సంతృప్తి చెందేలా నిర్ణీత గడువులోపు తప్పనిసరిగా పరిష్కరించాలన్నారు. క్రింది స్థాయి అధికారులను పంపకుండా స్వయంగా అధికారి నే వెళ్లాలని అర్జీదారుడు సంతృప్తి చెందేలా అర్జీలను పరిష్కరించాలన్నారు. అనంతరం




అర్జీదారుల నుండి వారు అర్జీలను స్వీకరించారు. తొలుత జిల్లా జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ పిజిఆర్ఎస్ దరకాస్తు లపై ఆయా జిల్లా అధికారులతో సమీక్షించారు.×ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా.. ప్రజల నుండి అందిన విజ్ఞప్తులలో కొన్ని..× ×మైదుకూరు మండలం చెంచు కాలనీ మి చెందిన ఎస్. పుల్లమ్మ తన కుమార్తె మహాలక్ష్మి మాటలు రాని మానసిక వికలాంగులని వికలాంగుల పెన్షన్ మంజూరు చేయాలని అభ్యర్తించారు. ×రాజుపాలెం మండలం వెంగలాయ పల్లె కు చెందిన కె. వెంకట్రామి రెడ్డి అరకటవేముల గ్రామ పొలం సర్వే నెం. 13-2 ఎక్సటెంట్ 267 సెంట్ల గల భూమిపై పేరును ఆన్లైన్ లో నమోదు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఇంచార్జి జిల్లా రెవెన్యూ అధికారి శ్రీనివాసులు,ఆ మెప్మా పిడిల కిరణ్ కుమార్, ఎస్డీసి వెంకటపతి, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి సంస్థల కోసం ప్రభుత్వ స్థలాలను అన్వేషించండి.

**జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా**

నంద్యాల(విజయ సారథి):జిల్లాలోని అభివృద్ధి సంస్థల ఏర్పాటుకు ప్రభుత్వ స్థలాలను గుర్తించాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో జిల్లా నలుమూలాల నుంచి వచ్చిన ప్రజల నుండి ఫిర్యాదుల స్వీకరణకు ముందు వివిధ అంశాలపై అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, డిఆర్ రామునాయక్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు జిల్లా అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ ఎంఎస్ఎంఈ పార్కులు, కుసుమ్ కార్యక్రమం క్రింద విద్యుత్ సబ్ స్టేషన్లు, రిలయన్స్ సంస్థ వారిచే కంప్రెస్డ్ బయో గ్లాస్ ప్లాంట్లు, స్టార్ హోటళ్లు, ఐటిఐ సంస్థల ఏర్పాటుకు డివిజన్ల పరిధిలో ప్రభుత్వ స్థలాలను అన్వేషించాలని సూచించారు. విద్యుత్ సబ్ స్టేషన్ లకు 5 నుండి 10 ఎకరాలు, ఎంఎస్ఎంఈ పార్కుల ఏర్పాటుకు 50 నుండి 100 ఎకరాలను స్థలాలను గుర్తించాలన్నారు. నంద్యాల జిల్లాలో రెండు స్టార్ హోటల్స్ రానున్నాయని...రెవెన్యూ, ఇరిగేషన్, ఆర్ అండ్ బీ శాఖలకు చెందిన భూములను గుర్తించాలన్నారు. స్టార్ హోటల్ నిర్మాణానికి 2 నుండి 3 ఎకరాల భూమిని గుర్తించాలన్నారు. జాతీయ రహదారి శివారు ప్రాంతాలు, లేక్ వ్యూ, హిల్ వ్యూలతో కూడిన భూములను పరిశీలించాలని జాయింట్ కలెక్టర్ ను సూచించారు. నంద్యాల పట్టణంలో స్టార్ హోటల్ ఏర్పాటు చేసే అంశాన్ని కూడా పరిశీలించాలని నంద్యాల ఆర్డీఓను కలెక్టర్ ఆదేశించారు. రిలయన్స్ సంస్థ ఏర్పాటుచేసే కంప్రెస్డ్ బయో గ్యాస్ ఏర్పాటుకు స్థలాలను పరిశీలించాలన్నారు. ఇందుకోసం రిలయన్స్ కంపెనీ బృందాలు జిల్లాకు వచ్చి స్థల పరిశీలన అంశంపై నంద్యాల ఆర్డీఓను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అలాగే ఐటిఐ కళాశాల ఏర్పాటు కోసం రెండు ఎకరాల భూమిని కేటాయించేలా స్థలాలను అన్వేషించాలన్నారు.




## సాంస్కృతిక కార్యక్రమాలు


శ్రీశైలం(విజయ సారథి)దేవస్థానము నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా నిత్యకళారాధన కార్యక్రమంలో భాగంగా సోమవారం శ్రీమతి ఆర్ మధుమతి మరియు వారి బృందం, హైదరాబాద్ వారిచే భక్తి రంజని కార్యక్రమం ఏర్పాటు చేయబడింది.ఆలయ దక్షిణ మాడవీధిలోని నిత్యకళారాధన వేదిక వద్ద ఈ రోజు సాయంకాలం నుండి ఈ భక్తి రంజని కార్యక్రమం ఏర్పాటు చేయబడింది.ఈ కార్యక్రమములో గం గం గణపతి వదనం, శివపద భజనా, సర్వమంగళాధవ శివ, అంబా శాంభవి అఖిలాండేశ్వరి, కైలాసగిరిలో ప్రమథగణములతో, శంభో.. శివశంభో, హరహర శంకరా జయ జయ శంకరా తదితర గీతాలను ఆర్. మధుమతి, జి. విశాలాక్షి గాయనీమణులు ఆలాపించనున్నారు.అలాగే ఈ కార్యక్రమానికి మృదంగ సహకారాన్ని శ్రీ ప్రసాద్, వయోలిన్ సహకారాన్ని శ్రీ శంకర్ అందించనున్నారు.కాగా ఈ నిత్య కళారాధనలో ప్రతిరోజూ హరికథ, బుర్రకథ, సంప్రదాయ నృత్యం, వాయిద్య సంగీతం, భక్తిరంజని లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయబడుతున్నాయి.శ్రీ స్వామిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్నీ పరిపూర్ణంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా నిర్వహించబడుతున్నాయి



శ్రీశైలం(విజయ సారథి): సోమవారం అన్నప్రసాద వితరణకు విరాళం రూ. 1,01,116/-లను జి. వెంకట సత్యనాధ చక్రవర్తి, గుడివాడ, విజయవాడ జిల్లా విరాళాన్ని అందజేశారు. ఈ మొత్తాన్ని పర్యవేక్షకులు టి. హిమబిందుకు అందజేయడం జరిగింది. దాతకు తగు రశీదు, ప్రసాదాలు, శేషవస్త్రం అందజేయబడ్డాయి

## బిజెపి మండల కమిటీ పదాధికారుల సమావేశంవిజయవంతం చేయండి

**కాకినాడ జిల్లా బిజెపిఅధ్యక్షులు బిక్కిన విశ్వేశ్వరరావు.**



కాకినాడ(విజయ సారథి): కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలం మంగళవారం మధ్యాహ్నం 3 గంటలకు ప్రత్తిపాడు రాచపల్లి అడ్డురోడ్ వద్ద గల గెస్ట్ హౌస్ నందు బిజెపి ఏలేశ్వరం టౌన్ కమిటీ, ఏలేశ్వరం రూరల్ మండల కమిటీ, ప్రత్తిపాడు మండల కమిటీ పదాధికారుల సమావేశం నిర్వహించడం జరుగుతుందని కాకినాడ జిల్లా అధ్యక్షులుబిక్కిన విశ్వేశ్వరరావు తెలియజేసినారు. ఈ సమావేశానికి ముఖ్య అతిధులుగా జిల్లా అధ్యక్షులు బిక్కిన విశ్వేశ్వరావు, నియోజకవర్గం ఇంచార్జ్ మట్టా మంగరాజు పాల్గొని పోలింగ్ బూత్ కమిటీలు గురించి, శక్తీ కేంద్ర ఇంచార్జ్ లు నియామకం గురించి మార్గదర్శనం చేయుదురు. కావున ఈ సమావేశంలో పైన పేర్కొన్న మండల పరిధిలోని అన్ని గ్రామాల బిజెపి శ్రేణులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని విజయవంతం చేయాలని తెలిపారు.

## లక్ష మెట్రిక్ టన్నుల చెత్త తొలగింపుకు చర్యలు తీసుకోండి

**జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా**

నంద్యాల(విజయ సారథి):100 సంవత్సరాలు చరిత్ర కలిగిన నంద్యాల మున్సిపాలిటీలో పేరుకుపోయిన లక్ష మెట్రిక్ టన్నుల చెత్త తొలగింపుకు పటిష్ట ప్రణాళిక రూపొందించుకొని పరిశుభ్రం చేసేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి రాజకుమారి మున్సిపల్ కమిషనర్లు, జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో జిల్లా నలుమూలాల నుంచి వచ్చిన ప్రజల నుండి ఫిర్యాదుల స్వీకరణకు ముందు వివిధ అంశాలపై అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, డిఆర్ రామునాయక్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు జిల్లా అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ నంద్యాల మున్సిపాలిటీ డంప్ యార్డులో పేరుకుపోయిన లక్ష మెట్రిక్ టన్నుల చెత్త తొలగింపుకు మున్సిపల్ అధికారులతో పాటు జిల్లా అధికారులందరూ భాగస్వాములై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. నంద్యాల మున్సిపాలిటీ పరిధిలో ఉన్న 17 ఎకరాల్లో డంపింగ్ యార్డులో సుమారుగా 90 వేల మెట్రిక్ టన్నుల చెత్త ఉందని అందులో 6 ఎకరాల్లో ఉన్న చెత్తను రిక్లేమేషన్ (బయో మైనింగ్) చేసి ఖాళీ భూమిగా ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకోవడం జరిగిందని, అయితే ప్రాసెస్ చేసి వాటిని అక్కడి నుంచి తొలగించలేదన్నారు. ఇంకా 10 ఎకరాల్లో ఉన్న చెత్తను రిక్లేమేషన్ ద్వారా మొత్తం తొలగించి పచ్చదనంతో ఖాళీ ప్రదేశంగా తీర్చిదిద్దాలన్నారు. 1889లో నంద్యాల మున్సిపాలిటీగా ఆవిర్భవించినప్పటి నుండి పేరుకుపోయిన లక్ష మెట్రిక్ టన్నుల చెత్త తొలగింపు కార్యక్రమాన్ని అతిపెద్ద సవాల్ గా తీసుకొని విజయవంతం చేసేందుకు అధికారులందరూ సమాయత్తం కావాలన్నారు. ఈ అంశంపై పిజిఆర్ఎస్ లో ఆర్టీసీ డ్రైవర్లు, ప్రజల నుండి ఎన్నో మార్లు ఫిర్యాదులు రావడం జరిగిందని ఈ సమస్యను పరిష్కరిస్తే నంద్యాల జిల్లా ప్రజల మదిలో జిల్లా యంత్రాంగం ఎప్పటికీ గుర్తు పెట్టుకునే అవకాశం ఉంటుందని కలెక్టర్ అధికారులకు సూచించారు.ఆదివారం కర్నూలులో జరిగిన జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశంలో ప్రజా ప్రతినిధులు లేవనెత్తిన అంశాలను త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్ సంబధిత అధికారులను ఆదేశించారు. గోస్పాడు మండలంలోని కునూరు, తేళ్లపూరి గ్రామాల్లో త్రాగు నీటి అంశాన్ని ఫీల్డ్ విజిట్ చేసి పరిష్కరించాలని ఆర్వబ్ల్యూఎస్ అధికారులు, ఎంపిడిఓలను కలెక్టర్ ఆదేశించారు. సంగమేశ్వరం వద్ద కృష్ణానదిలో అనుమతులు లేకుండా నదిలోకి బోట్లు ప్రవేశించకుండా చర్యలు తీసుకోవాలని ఆత్మకూరు ఆర్డీఓను ఆదేశించారు. కొత్తపల్లి మండల పరిధిలో హెవీ లోడ్ వాహనలు తిరుగుతున్న నేపథ్యంలో సంబంధిత నివేదికలు ఇవ్వాలని కలెక్టర్ ఆర్టీఓను ఆదేశించారు. మైనర్ ఇరిగేషన్ ట్యాంకుల కింద ఉన్న భూముల ఆయకట్టు వివరాలను బోర్డులు ఏర్పాటు చేసి ప్రదర్శించాలన్నారు.

PRINTED, EDITED, PUBLISHED AND OWNED BY P.VENKATESWARLU, PRINTED AT PRAVEEN OFFSET PRINTERS, OLD BUSTAND, KURNOOL-518001 AP, PUBLISHED FROM HO.NO.45/403- 10, BHAGATSING NAGAR, KURNOOL AP, Cell : 9700370499, Email : vijayasarathi2010@gmail.com